హాస్యనవల

# ప్రేమా [illegible]?

యర్రంశెట్టి శాయి

బెజవాడలో నిప్పులు ఎండరూపంలో ఊరంతా అల్లుకొన్న సందర్భంలో-

"సింగినాథం అండ్ సన్స్" కంపెనీలో ఫాన్ కింద సీట్లో కూచుని "పగలే వెన్నెలా జగమే ఊయలా" అని రెండు సార్లు పాడుకున్నాడు చిరంజీవి.

మూడోసారి కూడా పాడదాం అనుకొంటూండగా ప్యూన్ వచ్చి మంచువి "అయ్యగారు పిలుస్తున్నారు" అన్నాడు. ప్యూన్ మొఖంలోకి పరీక్షగా చూశాడు చిరంజీవి.

మేనేజరు కోపంగా పిలచిందీ - మామూలుగా పిలచిందీ ప్యూన్ ముఖంలోకి చూస్తే అందరికీ తెలిసిపోతుంది. కోపగా పిలచినట్లయితే ప్యూన్ మొఖం ఇత్తడి చెంబులా మన్నగా సెదాలూ, కళ్ళూ అన్నీ మూసుకు



పోయి ఉంటుంది. ఇప్పుడూ ఇత్తడి చెంబులా కనిపించే సరికి చిరంజీవి ఖంగారు పడ్డాడు. వళ్ళంతా చెమటలు పట్టేసినయి.

"నన్నా?" అన్నాడు ఖచ్చితంగా తననే అని తెలిసినా.

"అవును..." కదలకుండా అలాగే నుంచొని అన్నాడు ప్యూన్.

"మిస్ అఖిల అక్కడే ఉందా?" మెల్లగా అడిగాడు చిరంజీవి.

"అవును...."

పై ప్రాణాలు అటే పోయినయి. ఇక అఖిల తనను ప్రేమించడమనేది కల్ల. రోజూ – పోనీ రోజిడిచి రోజయినా – చివాట్లుతినే గుమాస్తానే టైపిస్టు ప్రేమిస్తుంది? తను ప్రేమించకపోగా మిగతా ఆడకూతుళ్ళను కూడా ప్రేమించకుండా చేస్తుంది. లేచి నుంచున్నాడు చిరంజీవి. ఓ సారి హాలంతా కలియజూశాడు. మిగతా గుమాస్తాలందరూ అప్పటి కప్పుడే సంతాప సూచకంగా ఓ నిమిషం మౌనం పాటించారు.

హెడ్ క్లర్క్‌కి చిరంజీవిని చూస్తే జాలేసింది.

"అంబులెన్స్ రడీగా ఉంచుతాను నీకెందుకు ధైర్యంగా వెళ్ళి మాట్లాడిరా!" అన్నాడు జాలిగా.

"అంబులెన్స్" అనగానే చిరంజీవికి టన్నుడు ధైర్యం వచ్చింది. కాలరు సరి చేసుకొని లోపలకు నడిచాడు.

"నువ్వు ఇడియట్‌వి...." పద్దెనిమిది స్పీకర్లు అరిచినట్లుంది మేనేజరు గొంతు.

"ఎవర్నంటున్నాడా" అని చుట్టూ కలియ జూశాడు చిరంజీవి.

కుడిచేతివేపు మూలగా అఖిల ఏవో కాగితాలు టైప్ చేసుకుంటోంది.

"నిన్నే అనేది! దిక్కులు చూస్తావెందుకు?"

"యస్సార్ ...." ఖంగారుగా అన్నాడు చిరంజీవి.

"నువ్వో ఫూల్‌వి!"

"యస్సార్ ...."

"తెలివి తక్కువ దద్దమ్మవి...."

"యస్సార్ ...."

"డ్రాఫ్టు రాయటం చేతగాని వాజమ్మవి"

"యస్సార్...."

"గుడ్డిగా సంతకం పెడతానికి నేనేం అడ్డగాడిదననుకొన్నావా?"

"యస్సార్ ...."

"వ్వాట్..." ఎనిమిదింబావు అంగుళాలు పైకప్పువేపు ప్రయాణించి సీట్లో పడ్డాడు మేనేజరు. సరిగ్గా ఆ మధ్యకాలంలో కిసుక్కున నవ్వేసి మళ్ళీ సీరియస్ అయిపోయిం అఖిల. ఆ నవ్వుకి మేనేజరునోటి వెంబడి శేషప్ప హోటల్లో దోశె తిరగేసిన శబ్దం వచ్చింది. గొంతుక అతి కోపం మూలాన అయిదారెలుకలు కలిసి పోట్లాడుకొంటున్నట్లుగా కీచుగా మారిపోయింది.

"ఎంత పొగరు! నన్ను అడ్డగాడిదంటావా?"

ఇప్పటిగ్గానిచిరంజీవి స్పృహలోకిరాలేదు. మేనేజరు తిట్టే తిట్లన్నిటినీ చిఱునవ్వుతో "యస్సార్" అని అందుకోవాలని అత్తయ్య చెప్పింది. ఎదురు తిరక్కపోవడం పని నేర్చుకొనే తెలివిగల వాళ్ళ లక్షణ మంది. అంచేత ఆయన తిట్టేతిట్లన్నిటికీ 'యస్సార్' అంటూ వచ్చాడు తను. ఆయనలా డైలాగులు ట్విస్ట్ చేసేస్తే తన తప్పేముంది?

"లేద్సార్... చారలగాడిద .. ఐ మీన్ అడ్డగాడిద ... నన్నంటున్నారనుకొని...."

"గెటవుట్, బ్లడీ ఫూల్ ...."

ఏడుపు మొఖంతో బయటకు నడవబోయాడు చిరంజీవి.

"ఈ ఫైల్‌కూడా తీసుకెళ్ళు ...."

పైన కొద్ది సెకండ్లు గాలిపటంలా ఎగిరిన ఫైల్ అందుకొని బయటి కొచ్చాడతను. చిరంజీవి బైటకెళ్ళగానే మేనేజరు కోపంగా అఖిలవేపు తిరిగాడు.

"మిస్ అఖిలా!"

"యస్సర్ ...."

"నేను చిరంజీవిని అన్న మాటలన్నీ విన్నావా మిస్ అఖిలా?"

"యస్సర్ .."

అతను పొరబాటున నన్ను అన్న ముక్కకూడ విన్నావా. మిస్ అఖిలా?

"యస్సర్ .."

అది చాలా పొరబాటుగా అన్నాడనీ తెలుసా మిస్ అఖిలా?

"యస్సర్ .."

ఇక్కడ హఠాత్తుగా మేనేజరు గొంతు మారిపోయింది. ఒక్కసారిగా అడ్డగాడిదలా ఓండ్రించాడు.

"ఇంకోసారిలా పిచ్చినవ్వులు నవ్వావంటే డిస్మిస్‌చేసి పారేస్తాను జాగ్రత్త!" హడలిపోయి ఏడుపు మొఖం పెట్టేసింది అఖిల. బాబోయ్! ఈ ఉద్యోగంపోతే ఇంకేమయినా ఉందా? ఆత్మహత్య చేసుకు చావడమే దారి!

చిరంజీవి తన సట్లో కూలబడి అందరి వంకా చూసి ఏడుస్తున్నట్లు నవ్వి తను రాసిన డ్రాఫ్ట్ తీసి చదివాడు.

Whole అని ఉండాల్సినచోట Hole అని రాశాడు తను. అలాంటిదే ఇంకో తప్పు....ఒకచోట ఎర్రసిరాతో అండర్‌లైన్ చేసి ఫిలప్ ది బ్లాంక్ విత్ గ్రామర్ అని రాసి ఉంది.

చిరంజీవికి చాలా అవమానంగాఉంది. ఆ మేనేజరు తనని లక్ష తిట్టినా ఫరవాలేదు. కాలేజిలో తన్జేసిన అల్లరికి ప్రిన్సిపాల్ ఓసారి ఇంతకంటె ఎక్కువే తిట్టాడు. కాని అఖిల ఎదురుగ్గా ఇలాంటివేమీ భరించలేడు. స్వీట్‌హార్ట్, గోల్డెన్ యాపుల్ - అఖిల ముందు దుర్మార్గుడు తన పరువంతా పూర్తిగా నాశనం చేశేశాడు. మన్మథుడే స్వయంగావచ్చి తన్దగ్గరున్న బాణాలు ఇంకా ఇతర దేవుళ్ళ దగ్గర్నుంచీ అప్పుతెచ్చుకొన్న బాణాలువేసినాకూడా అఖిల తనని ప్రేమించదు. ఒక్క అఖిలేకాదు సిగ్గూ శరం ఉన్న ఏ ఆడకూతురూ తనని ప్రేమించదు.

సాయంత్రం అయిదయిపోయింది. మేనేజర్ లేచి బయట కెళ్ళిపోయాడు. మరుక్షణంలోనే ఆయ్న కారు రోడ్డింజనులా శబ్దం చేసుకొంటూ వెళ్ళిపోయింది. శబ్దం దూరమవగానే అడపా దడపా మనదేశంలో శిక్షలు రద్దయి బయటకు పరిగెత్తే ఖైదీల్లా గుమాస్తా లందరూ పరిగెత్తారు. కొంతమంది చిరంజీవి చుట్టూ మూగారు. చిరంజీవి జరిగిన కథంతా వివరించాక గాని అతన్ని వదల్లేదు. అందరూ వెళ్ళిపోయాక బయటకు నడిచాడతను. ఎండ ఇంకా పూర్తిగా చల్లారలేదు. సందులు అప్పుడే సందులు వదలి మెయిన్‌రోడ్డు మీద కొస్తున్నాయి. చిరంజీవికి ఇంటికి వెళ్ళబుద్ధి కాలేదు. కాసేపు సింహాద్రితో గడిపితేగాని మనసు రిపేర్ అయేట్లులేదు. గవర్నర్‌పేట వేపు నడవసాగాడు నెమ్మదిగా. జనం ప్రవాహంలా ఎదురొస్తున్నారు. ఒక పెద్ద మనిషి కొంపలు అప్పుడే మునిగినట్లు నడుస్తూ చిరంజీవి దగ్గర ఆగి "టైమెంతయిందో చెప్తారా మాస్టారూ?" అన్నాడు హడావుడిగా.

"ఓ. చెప్తాను—" అన్నాడు చిరంజీవి చేయి చూడబోతూ.

ఈలోగానే "చాలా థాంక్స్ సర్ ...." అనేసి వెళ్ళిపోయాడతను. చిరంజీవి నవ్వుకొంటూ ముందుకి నడిచాడు.

"దీనికేదో దారి కనిపెట్టాలి... ఎన్నాళ్ళలా ఆ మేనేజరు గాడిదతో చివాట్లు తినడం? అదీ అఖిల ముందు? వాడి కాలరు పట్టుకొని పైకెత్తి ఒక్క గుద్దు గుద్దితే మూడేళ్ళవరకూ పిచ్చిమాటలు మాట్లాడడు వెధవ! ఏమయినా ఈ విషయంలో సింహాద్రి సలహా తీసుకోవటం మంచి తెలివి గలవాడి లక్షణం అనిపించింద.

గవర్నరుపేటలో "టైర్స్ అండ్ టైర్స్" అన్న కంపెనీ ఉంది. ఏ రకం టైర్లు కావాలన్నా అక్కడ సరసమైన ధరలకే దొరుకుతాయి. అలా అన్జెప్పి బోర్డుంది ఆ కంపెనీ ముందు. ఆ కంపెనీ సింహాద్రివాళ్ళ నాన్న ప్రారంభించాడు. రాన్రాను పెరిగిందేగాని తరగలేదది. దాంతో చుట్టుప్రక్కల రెండు మూడు బ్రాంచీలు కూడా స్థాపించటం జరిగింది. ఆయన సింహాద్రికి సంపూర్తిగా ఆ వ్యాపారంలో ట్రైనింగ్ ఇచ్చాడు, అందుకనే వంట్లో ఇంకా ఓపికా సత్తువా వున్నా సింహాద్రి కప్పజెప్పేసి తను ఆ ఊరి వ్యవహారాల్లో తల దూర్చాడు. సింహాద్రి అంతకు ముందురోజు వరకూ కూడా చాలా శ్రద్ధగా వ్యాపారం తప్పితే మరో గొడవ లేకుండా పన్జేశాడు. కాని అంతకు ముందు రోజు జరిగిన సంఘటన అతన్ని అతనిలా ఉండనీయటం లేదు.

"లోటస్ లేడీస్ క్లబ్"లో ఆ రాత్రి ఒక సభ్యురాలి పుట్టిన్రోజు కారణంగా

"డిన్నర్ పార్టీ" జరిగింది. సింహాద్రి తల్లి కూడా అందులోనే సహకరించారు. ఆమెను డిన్నర్ తరువాత ఇంటికి తీసుకు రావటానికి సింహాద్రి కారు తీసుకెళ్ళాల్సి వచ్చింది. కారు బయట పార్కుచేసి అందు లోనే కూర్చున్నాడు సింహాద్రి. ఈలోగా తల్లి ఆ క్లబ్ సెక్రటరీ రాధారాణితో కలిసి బయటికొచ్చింది. రాధారాణి పక్కనున్న పిల్ల సింహాద్రికి పరిచయంచేసింది. ఆ అమ్మాయి చాలా అందంగా ఉంది. తెల్లగా పాలరాయి బొమ్మలా ఉంది. కళ్ళు పద్మాల్లా పెద్దవిగా ఉన్నాయి. శరీరం సంపదలు చాలా సెక్సీగా ఉన్నాయి. కొన్ని నిమిషం మాట్లాడిరాధారాణీ, ఆ అమ్మాయి వాళ్ళ కార్లో వెళ్ళిపోయారు. దార్లో తల్లిని ఏమీ తెలీనట్టు అడిగాడు సింహాద్రి.

"అమ్మా! ఆమె ఎవరే? పొడుగ్గా లావుగా ఉంది?"

"రాధారాణి! నీకు తెలీదూ? మా క్లబ్ సెక్రటరీ...."

"మరి.... ఆ పక్కనున్న అమ్మాయి?"

"ఆమె కజిన్ సిస్టర్ కాబోలు...."

"ఓహో...."

ఆ రాత్రి సింహాద్రికి నిద్ర పట్టలేదు. ఎప్పుడన్నా కొంచెం కునుకు పడుతోంటే ఆ అమ్మాయొచ్చి "లేలే" అంటూ నిద్ర లేపేస్తోంది. పొద్దున ఆఫీసుకొచ్చి కూర్చున్నాడుగానీ అసలేవిషయమూ పట్టించుకో లేదు. మధ్యాహ్నం సరిగ్గా భోజనంకూడా చేయలేదు. ఆ అమ్మాయిరూపం గుర్తొచ్చి నప్పుడల్లా అసలు మాటకూడా రావటం లేదు. ఆ పరిస్థితిలో చిరంజీవి కనబడితే బావుండునని రెండు మూడుసార్లు అను కొన్నాడతను.

"ఒకవేళ వాడు రాకపోతే తనే వాడింటికి వెళ్ళాలి. ఇప్పుడికి...." అనికూడా అను కొన్నాడు.

చిరంజీవి అదే సమయానికి సింహాద్రి కంపెనీ చేరుకున్నాడు. సాధారణంగా రోజూ రెండు గంటలయినా సింహాద్రితో పాటు అతని గదిలో కూర్చోవడం చిరం జీవి కిష్టం. ముఖ్యంగా ఆగది ఎయిర్ కండీ షన్డు. చాలా చల్లగా ఉంటుంది లోపల.

"ఏరోయ్, ఏమిటలా ఉన్నావ్? మళ్ళీ మీ ఆఫీసుదగ్గర హోటల్లో 'టీ' తాగావా?"

చిరంజీవి పందెంలో ఓడిపోయిన కోడి పుంజులాగా సింహాద్రి కెదురుగ్గా ఉన్న సోఫాలో కూలబడి తలవాల్చేశాడు.

"ఏమిట్రా సంగతి?" అడిగాడు సింహాద్రి టై సవరించుకొంటూ.

"మా మేనేజరు గాడికి పిచ్చెక్కయి పోయిందిరా!"

"ఏం? మళ్ళీ ఇవాళేమయినా అన్నాడా?"

"అనడం ఏమిటి? మొఖం పగిలేట్టు చీవాట్లేశాడు."

"ఆఁ."

"మళ్ళీ అందరి ముందు తిట్టి తిట్టకుండా తిట్టాడు."

"అరే పాపం."

"వాణ్ణేంచేయాలో అర్థం కావటంలేదు"

"చెప్పమంటావా?"

"అందుకేగా నీ దగ్గరికొచ్చింది!"

"ఈసారి తిట్టినప్పుడు ఒక కత్తితో పొడు చుకు చచ్చిపో!"

"నేనా?"

"అవును."

"ఎందుకూ?"

"ఎందుకేమిటండీ చచ్చేముందు మేనేజర్ చంపాడని స్టేట్మెంట్ ఇస్తే యావజ్జీవం ఖైదు వేస్తారు వాడికి...."

చిరంజీవి కిదేం నచ్చలేదు.

"కాని మనం కత్తితో పొడుచుకు చని పోడం ఏమంత..."

"మరేం పర్లేదు. రోజూ వాడితో తిట్లు తినడం కంటె అదే మంచిది. అంతగా చావాలని లేకపోతే ఏ భాగం చూసో పొడుచుకొని వాడే పొడిచాడని రిపోర్టిచ్చినా చాలు - వాడికి జైలు శిక్ష పడుతుంది. గాయం మానగానే మనం హాయిగా ఇంకో మేనేజరు దగ్గర పనిచేసుకోవచ్చు...."

"ఆ ఇంకో మేనేజరు కూడా అలాంటి వాడే వస్తే?"

"అందుకనే రెండు [illegible] దేముడు మనకి...."

"ఐసీ...."

"అవును...."

"కత్తులెక్కడ దొరుకుతాయి?"

"ఏ ఇనుప కొట్లో అడిగినా ఇస్తారు!"

"సరే! నేను వెళ్తున్నాను..."

"ఇనుప కొట్టుకా?"

"కాదు. ఇంటికి...."

"వెళ్ళు...."

"అత్తయ్యతో చెప్తాను. ఈ ఉద్యోగం చెయ్యటం నావల్ల కాదని..."

"అది సరేగాని బ్లడీఫూల్! ఇంత మిత్ర ద్రోహం చేస్తావురా నువ్వు?"

"మిత్రద్రోహమా?"

"అవును. అంతకంటే చెప్పటానికి ఇం కోటి దొరకటం లేదు. ఇంట్లో తెల్సి, అంత అందంగా మెరిసిపోతున్న మాక్లబ్ లైబ్రరీలాంటి చక్కని అమ్మాయిని పెట్టుకొని నువ్వు మాత్రం కూడా నాతో చెప్పకపోవ టానికి నీకెన్ని గుండెలు..."

"ఓరి...ఆ అమ్మాయి వచ్చింది నిన్నేగా నీకెలా తెలుసు?"

"గీతోయ్! గీతని తప్పించడం - ఆ అమ్మాయిని చూడాలని రాసుంది. చూసిన తర్వాత ప్రేమించాలని కూడా ఇంకోచోట రాసి వుంది. బ్రదరూ! నిన్నటి నుంచీ చెప్తున్నాను అత్తయ్య పక్కన మా కారు నిన్న క్లబ్ దగ్గర. అంతే ఇంతవరకూ - అంతే ఇంతకు ముందు వరకూ - నిద్ర లేదు - తిండిలేదు - అంతా ఉంది కాని తిన్లేదు. తీసుకొస్తేకాని - ఒరేయ్ జన్మంతా నీకు ఋణపడి ఉంటాను. ఆ అమ్మాయిని పెళ్ళాడకపోతే నేను బ్రతకలేనురా..."

"ఏమి నచ్చింది...."

"ఏమిటి?...."

"పైలాగు...నీఆశ నిరాశే ఆఅమ్మాయిని మనం జయలక్ష్మి అని పిలుచుకుందాం!"

"అసలు పేరేమిటి?"

"జయలక్ష్మే- జయలక్ష్మిని అత్తయ్య ఇక్కడికెందుకు తీసుకొచ్చిందో తెలుసా? రాజమండ్రిలో వాళ్ళ క్లబ్ స్నేహితురాలి కొడుకు ఫారిన్లో చదువుతున్న కొడు కున్నాట్ట - ఆ కొడుకు రేపోమాపో తిరిగి వచ్చేస్తున్నాట్ట. రాగానే జయలక్ష్మిని చూపించి నచ్చితే వెంటనే పెళ్ళిచేసి పారే స్తారంట. ఇదీ "అంట"ల కథ...."

సింహాద్రి ఉక్కిరి బిక్కిరయ్యాడు.

"ఒరేయ్ ఇదంతా నిజం కాదు కదూ!"

"ప్రతి అక్షరం నిజమే...."

"అలాంటి దారుణమైన నిజం చెప్పి నువ్వు నాకింత విషం ఇవ్వకూడదురా."

"స్టాకు లేదు. లేపోతే ఇచ్చేవాణ్ణి...."

"నీవి కసాయి గుండెరా! స్నేహితుడికి ఆపదలో సహాయంచెయ్యలేనివాన్నికేం."

"ఇంతేనా ఇంకేమయినా చెప్తావా?"

"ఎందుకు?"

"నేను వెళ్తున్నాను...."

"నువ్విలా గంగలో పడిపోను...."

"కృష్ణలో...."

"అదే కృష్ణలో...."

"గురువుగారి దగ్గరకెళ్ళి అడుగుతాను."

"మిరియాల్రావా?"

"అవును…"

"బాబ్బాబు…. నేనూ వస్తాన్రా…."

"వద్దు నువ్వొచ్చి ఆ అమ్మాయినన్నొసి స్పృహతప్పావంటే నేనా వాలి…"

"మరి!"

"రేపెలాగూ మిరియాల్రావ్ క్లబ్ కెళ్తాడు గదా పొద్దున … నీదగ్గరకు పంపి సాను …"

"మర్చిపోయావంటే నేను బ్రతకను."

"అలాగయితే ఖచ్చితంగా మర్చిపోతాను …"

మిరియాల్రావ్ రాధారాణీ తాలూకా బంధువుల కుర్రాడు. చిన్నప్పటినుంచీ "స్నేహితులేగదా స్వర్గసీమ" అనుకొని చదువు ఎగ్గొట్టేశాడు. అయితే అతనికి దొరికిన స్నేహితు లందరూ నరకం తాలూకా మనుషులు. అంచేత ఓ మంచిరోజ్జూసి తమతోపాటు మిరియాల్రావ్‌నికూడా ఓ జగజ్జెట్టీలాంటి కేసులో ఇరికించేశారు. మిరియాల్రావ్ పూర్తిగా బెదిరిపోయాడు. వెంటనే ఇల్లొదిలి దేశమంతా రెండేళ్ళు తిరిగాడు. నాలుగు నెలలు మిలిట్రీలో కూడా చేసి అక్కడి ట్రైనింగ్ భరించలేక పారిపోయి మొత్తానికి మళ్ళీ వాళ్ళూరు చేరుకొన్నాడు.

అప్పుడతనికి జీవితం గురించి జ్ఞానోదయం అయింది. వెంటనే రైలెక్కి బెజవాడ చేరుకొని రాధారాణి దగ్గర తను మారిపోయినట్లు ఋజువులు చూపించి, కథలు వినిపించి ఉద్యోగం ఇప్పిస్తే ఋణం తీర్చుకుంటానని చెప్పాడు. రాధారాణికి జాలి కలిగింది. పైగా చిన్నప్పుడు కలిసి తిరిగిన కుర్రాడు.

అంచేత ఎక్కడో ఎందుకూ! నాదగ్గరే ఉండు. మా పొలం తోటలు అన్నీ జాగ్రత్తగా చూసుకొంటూండు. మా 'లోటస్ లేడీస్ క్లబ్'కి సంబంధించిన పనులుకూడా నువ్వే చూడు…" అన్జెప్పింది. అంతే! ఆ రోజు నుంచే మిరియాల్రావ్ మారిపోయాడు, తనకున్న తెలివితేటలన్నిటినీ మంచి మార్గంలో పెట్టి అందరికీ తలలో నాలుకయిపోయాడు పాత జీవితానికి జన గణ మన పాడేశాడు. చిరంజీవికీ, సింహాద్రికీ అతని గత జీవితం కథలు వినిపించి వాళ్ళని ఆశ్చర్యపరుస్తూంటాడు.

చిరంజీవి ఇంటి కొచ్చి బట్టలు కూడా మార్చుకోకుండా మిరియాల్రావ్ కోసం వెదికాడు. వంటింట్లో వంటవాడి దగ్గర కూచుని ఏవో చెప్తున్నాడు మిరియాల్రావ్. ఇంటిల్లంతా ఘాటైన వాసనతో నిండిపోయింది.

"మిరియాల్రావ్ ?"

"ఊఁ!"

"ఏం కూరది ?"

"వంకాయ్ పులుసు…."

"నోరూరుతుందోయ్!"

"చచ్చినట్లు ఎవడి కోసం—మిరియాల్రావ్ తర్వాతే ఆంధ్రదేశంలో ఎవడయినా వంకాయ పులు సొండాలంటే?"

"అదేమిటి, నీకు వంటకూడా వచ్చా?"

"బ్రహ్మాండంగా. స్పెషల్‌గా వంకాయ పులు సొండటం! ఇవాళ చూడరాదూ?"

"చూస్తాను…అసలు నీకెలా అబ్బింది ఈ కళ?"

"దేశ దిమ్మరిగా వున్న కాలంలో ఒకి హోటల్లో నేర్చేశానులే…"

"అలాగా…"

"అవును ఆ అనుభవంమీదే ఇక్కడికి రాకముందు మా ఊళ్ళో "మిర్యాల్రావ్ మెస్" అని భోజన హోటలు తెరిచాను …"

"అవును సింహాద్రి బి. ఏ మూడోసారి రాయడాని కొచ్చినప్పుడు నీ హోటల్లోనే భోజనం చేశాడుకదా…"

"అది! అప్పుడేనండీ మన పార్టీ! హోటల్ ముందు "వంకాయ పులుసు మా ప్రత్యేకత" అని బోర్డు తగిలించాను. ఇక చూసుకో గురూ! జనం ఎగబడ్డారు! సెక్స్ సినిమా ముందు క్యూలు కడతారూ? అలా క్యూలో నుంచునేవాళ్ళు…"

"భోజనం కోసం ?"

"కాదు. వంకాయ పులుసుకోసం!"

"అబ్బ.."

"కొంతమంది లోపలున్నాళ్ళు భోజనం చేశాక ఆ సీటు బ్లాకులో అమ్మటం మొదలుపెట్టారు. ఇలా లాభంలేదని ఇద్దరు కానిస్టేబుల్స్‌ని బందోబస్తు ఏర్పాటుచేశాను…."

"మరి అంత బిజినెస్ ఏమయిపోయింది?"

"ఒకరోజు చాలా పెద్ద గొడవయిపోయింది …"

"ఏమయిందీ?"

"గుత్తివంకాయ పులుసు వడ్డిస్తూంటే అందులోంచి ఒక ఎలుక వచ్చింది…."

"ఎలుకా?"

"ఇంకో జంతువవటానికి ఆస్కారం లేదు. మా హోటల్నిండా అవే ఎక్కువగా ఉండేవి…."

"వస్తే ఏమయింది?"

"ఆ పేషెంట్ విస్తట్లోంచి దాని తోక పట్టుకుని పైకెత్తి "ఎలుకా" అని అరిచాడు!"

"దొంగ రాస్కెల్…."

"ఎవరూ?"

"వాడే!"

"అవును! రోజూ ఘాటైన వంకాయ పులుసు తింటూండి ఒక్కరోజు ఎలుకొస్తే ఏం రోగం? ఇష్టమయితే తినాలి! లేపోతే పక్కన పడెయ్యాలి!"

"అవును దుర్మార్గుడు… ఏం రోగం వాడికి ?"

"బహుశా మాయరోగ మయుంటుంది!"

"నీ పులుసు తాగి నీకే ద్రోహం చేస్తాడా ?"

"చేశాడు…."

"అప్పుడేమయింది?"

"నేను వాడికంటే పద్యాలు గాకులు ఎక్కువే చదివాను …"

"ఏం చేశావ్ ?"

"ఆ ఎలుకను లాక్కొని- ఇది వంకాయరా బాబూ! ఎలుక లాగుంది- కావాలంటే చూడు అని గుటుక్కున మింగేశాను…."

"ఎలుకని ?"

"అవును …"

"నువ్వు…."

"స్వయంగా నేనే…."

సంతోషంతో చప్పట్లుకొట్టాడు చిరంజీవి.

"మాష్టర్ బ్రెయిన్ గురూ నీది…."

"నేనూ అలాగే అనుకొన్నాను…."

"ఏం? కాదా?"

"ఎలుకని బాగా దగ్గరగా చూసిన కొంత మంది-అదిఎలుకేనని దుష్ప్రచారంచేశారు"

"పాపాత్ములు బిజినెస్ పడిపోయిందా?"

"మర్నాడు ఒక్కడుకూడా భోజనానికి రాలేదు…?"

"ఒక్కడుకూడా?"

"ఒక్కడు వచ్చాడులే!"

"ఎవరది?"

"ఆ ఎలుక విస్తట్లో పడ్డవాడు - వాడు మాత్రం అది ఎలుక కాదని మనస్ఫూర్తిగా నమ్మాడు?"

"వాడికి కనకాభిషేకం చెయ్యొచ్చు….!"

అవును. పులుసాభిషేకం చేశాను…"

"అంటే …"

"ఆరోజు చేసిన మొత్తం పులుసూ వాడి నెత్తిన పోసి…ఇలా వీధినబడ్డాను…."

"వెరీ బాడ్…"

"అవును…."

తనకథ మొదలెట్టకపోతే మళ్ళీ మరో

కథ మొదలెడతాడని భయం వేసింది చిరంజీవికి.

"ఇప్పుడో సమస్య వచ్చిపడింది గురూ!"

"ఎవరికి?" ఆశ్చర్యంగా అడిగాడు మిరియాల్రావ్!"

"నాకే" అనబోయి "మా ఫ్రెండ్‌కి." అన్నాడు చిరంజీవి. తన గురించి చెప్పుకోడానికి కొంచెం సిగ్గు వేసిందతనికి.

"మీ ఫ్రెండా!"

"అవును."

"పేరేమిటి?"

"పేర్లు మనకనవసరం. అంతగా కావాలనుకొంటే "మిక్కీ" అని పిలుచుకొందాం!"

"మిక్కీ."

"అవును మిక్కీ."

"చెప్పు."

"మిక్కీ ఒక అమ్మాయిని ప్రేమించాడు."

"అమ్మాయి పేరు?"

"'టిక్కీ' అని పిలుచుకొందాం!"

"'టిక్కీ?"

"అవును! ఇద్దరూ ఒకే ఇంట్లో వుంటారు. కాని చాలా తక్కువ—ఎంత తక్కువంటే అసలు మాట్లాడుకోరన్న మాట-అంత తక్కువ పరిచయమయింది. అంచేత తను ప్రేమిస్తున్న సంగతి ఆమెకు చెప్పలేడు..."

"ఎందుకు?"

"భయం...కాళ్ళు వణుకుతయి...."

"అరె పాపం!...."

"అవును చాల పాపం! ఈ పరిస్థితుల్లో టిక్కీకి తన ప్రేమ ఎలా తెలియజేయటం? ఆ అమ్మాయి ప్రేమ పొందడం ఎలా? ఏదో ఒక ఉపాయం చెప్పి నన్ను-అదే-మా ఫ్రెండ్‌ని రక్షించు—వాడు ఈ జన్మలోనే నీ ఋణం తీర్చుకొంటాడు..."

మిరియాల్రావ్ రెణ్ణిమిషాలు ఆలోచించాడు.

"టిక్కీ ఎలా వుంటుంది?"

"అఖిలలాగా వుంటుంది...."

"అచ్చంగా?..."

"అఖిలే అంత పోలిక!"

"ఉహూ!"

మూతిని సోడాబుడ్డి మూతిలా పెట్టి సన్నగా విజిల్ వేశాడతను.

"భోజనాలయాక రాత్రి మన పెరటివేపు గార్డెన్‌లో కనబడు ఓసారి...." అన్నాడు వెళ్ళిపోబోతూ....

"ఓకే ..." అన్నాడు చిరంజీవి సంతోషంగా.

"వచ్చేప్పుడు పది రూపాయిలుంటే చూడు, సిగరెట్లకి డబ్బుల్లేవ్!"

"ఓ తప్పకుండా...."

హుషారుగా ఇంగ్లీష్ పాట పాడుకొంటూ స్నానం ముగించి బట్టలు వేసుకొన్నాడు చిరంజీవి. అద్దం ముందు నుంచుని అరగంటనుంచి తల దువ్వటానికి ప్రయత్నిస్తోండగా జయలక్ష్మి గదిలోకొచ్చింది.

"హలో...." అన్నాడు ఆమెను చూసి

"హలో..." అంది విజయలక్ష్మి.

తరువాతేం మాట్లాడాలో తెలీక-వెధవ నవ్వు ఒకటి నవ్వాడు ఆమెవంక చూసి.

"ఇప్పుడే ఆఫీస్ నుంచి వచ్చినట్లున్నావు?"

"ఇప్పుడే ఆఫీస్‌నుంచి వచ్చాను..."

"స్నానం చేసినట్లుంది..."

"ఇప్పుడే చేసి ఇటు వచ్చాను...."

ఆ అమ్మాయితో- ఆ అమ్మాయే కాదు- ఏ అమ్మాయితో నయినా మాట్లాడాలంటే భయం అతనికి. మన్ను కప్పలు తెగ తినేసిన పాములా నోరు మెదపలేడు....

"రాత్రికి పెద్దమ్మ మీతో మాట్లాడాలట. మిమ్మల్నెక్కడికీ వెళ్ళొద్దంది."

"సరే..."అన్నాడు చిరంజీవి నీరసంగా.

విజయలక్ష్మి వయ్యారంగా వెనక్కుతిరిగి వెళ్ళిపోయింది. అత్తయ్యతో మాట్లాడాలంటే చిరంజీవికో విధమయిన భయం. ఏలూరు రోడ్డుమీద ఒంటరిగా నడుస్తుంటే హఠాత్తుగా ఓ సింహం ఎదురుపడినట్లుంటుంది ఆమెను చూస్తుంటే. అయిదు నిమిషాలపాటు 'అవును, సరే- తప్పకుండా— అలాగే....' లాంటి పదాలు రెండు మూడు వందలేనా అనాల్సొంటుంది. ఇంకో మాట మాట్లాడేందుకు అవకాశం ఏ మాత్రందొరకదు. ఒక్కసారిమాత్రం ఎవరో బంధువుల కుర్రాడు 'వీల్లేదు.' నా వల్లకాదు' అని అనగలిగాడట. ఇప్పటికీఅందరూచెప్పుకొంటూ ఉంటారు ఆ సంగతి వింతగా. అందుకే తన తండ్రి చనిపోతూ తనమీద నమ్మకంలేక ఆస్తికంతకూ ఆవిడని గార్డియన్‌గా నియమించాడు.

అప్పట్నుంచీ తన బ్రతుకు ఎలిమెంటరీ స్కూలు కుర్రాడి బ్రతుకులా అయిపోయింది. ఎప్పుడూ తననో మనిషిగా లెఖ్ఖ చెయ్యదు. ఏడుస్తావా వద్దా అని ఆలోచిస్తుండగా వంటవాడి గొంతు వినబడింది.

"భోజనానికి లెండి బాబుగారూ!"

ఠక్కున లేచి అతని వెనుక నడిచాడతను.

* * *

పెరటి గార్డెన్‌లో ఓ బెంచీమీద కూచుని ఎవ్వరికీ తెలియకుండా సిగరెట్ తాగుతూ ఆలోచిస్తున్నాడు చిరంజీవి. అత్తయ్య తనతో ఏం మాట్లాడుతుంది? మూడ్రోజుల క్రితం సింహాద్రితో సెకండ్‌షో కెళ్ళినందుకు దులిపెయ్యదుకదా? లేపోతే ఆఫీసులో సరిగ్గా పన్చేయటంలేదని మేనేజరు చెప్పాడా? నైట్ డ్రస్ వేసుకొని హడావుడిగా వచ్చాడు మిరియాల్రావ్. చిరంజీవి పక్కనే తనూ కూలబడి "సిగిరెట్టందుకో గురూ." అన్నాడు.

చిరంజీవి సిగరెట్ ఇచ్చి అగ్గిపుల్లకూడా వెలిగించి ఇచ్చాడు.

"అన్నట్లు ఇంకో సంగతి నీకు చెప్పటం మరిచిపోయాను మిరియాల్రావ్!"

"ఏమిటది?"

"మిక్కీ, టిక్కీ ఇద్దరూ ఒకే ఆఫీసులో పన్జేస్తున్నారు, మిక్కీని వాళ్ళ మేనేజరు చాలాసార్లు టిక్కీముందు అవమానించాడు. అందుకని నేనంటె అఖిలకు చులకన భావం ఏర్పడిపోయుంటుంది."

"అవునవును... ముందు ఆ భావం చెరిపేయాలి నువ్వు."

"మిక్కీ అంటే నేనేనని తెలిసిపోయిందా?

"నువ్వు చెప్పకముందే?"

"మరి టిక్కీ అంటే ఎవరో చెప్పుకో చూద్దాం!"

"అఖిల."

"హోప్...." ఉక్కిరిబిక్కిరయ్యాడు చిరంజీ.

"దానికో చిన్న మాస్టర్ ప్లానుంది మన దగ్గర."

"ఉందా?"

"ఏదీగా."

"ఏమిటది?"

"ఈ సారి మీ మేనేజర్ అఖిలముందు నిన్ను చివాట్లేస్తున్నప్పుడు నువ్వు నేను కుక్కలాగా ఎదురించాలి. మెడ పట్టుకు నెట్టాలి."

"నే..."

"షటప్ అనాలి....!"

"కాని...."

"తన్నబోవాలి"

"అసలు"

"రెండు తగిలించినా ఫరవాలేదు"

"కొంచెం ఆగు. ఇంకేమయినా వుందా? నా ఉద్యోగం పోదూ?"

"ఎక్కడికీపోదు"

"ఎందుకు?"

"సాయంత్రం హేమలతగారి కాళ్ళు పట్టుకొంటావ్‌గదా నువ్వు"

"హేమలత ఎవరు-ఆవిడ కాళ్ల అంత గొప్పవా?"

"హేమలత మీ మేనేజరుగారి భార్య-మన లోటస్ లేడీస్ క్లబ్ సభ్యురాలు"

"ఆవిడ కాళ్ళు పట్టుకొని..."

"మీ ఆయన నన్నుద్యోగంలోంచి తీసేస్తున్నాడని రిపోర్ట్ చెయ్యడమే"

"ఆవిడేం చేస్తుంది"

"వాళ్ళాయన్ని బట్టల సబ్బుపెట్టి ఉతికేసి మళ్ళీ నీ కుద్యోగం వేయిస్తుంది"

"ఇదంతా జరుగుతుందంటావా?"

"నూటికి వెయ్యిపాళ్ళు. సరేనా? హేమలతగారి సంగతి నాకు తెల్సుగా...."

"ఐసీ."

"ఆ దెబ్బతో అఖిల నిన్ను కౌగలించుకొని 'మంగళసూత్రం తెచ్చావా డాళింగ్?' అని అడగదూ?"

"అలా అడుగుతుందంటావా?"

"అసలు తనే ఒకటి తీసుకొస్తుంది 'స్పేర్'!"

"నిజమేనా?"

"ఒక్క సెంటీమీటరు కూడా అబద్ధం లేదు."

"సరే ఈ ప్లాన్ ఎప్పుడు అమలుజరపాలి?"

"రేపే!"

"రేపేనా?"

"అవును.... ఆలస్యం చేయకూడదు. అలా ఆలస్యంచేసే ఏ. సత్యనారాయణ చావు దెబ్బ తిన్నాడు."

"ఏ. సత్యనారాయణ ఎవరూ?"

"బందర్లో ఉండేవాడులే! వాళ్ళాఫీసరు ఇల్లాగే చిరాకెడుతుంటే ఇలాంటి ప్లానే వేసి చ్చాడు. అతనేమో అది అమలుజరపడం ఆలస్యం చేశాడు. ఈలోగా ఆ ఆఫీసరే ఓ రోజు దాగా తాగొచ్చి సత్యనారాయణని పదకొండు రోజులు హాస్పిటల్లో ఉండేట్లు బాదేశాడు...."

"అరె పాపం,"

"అవును పాపం- అందేత రేపే..."

"సరే" అన్నాడు చిరంజీవి లేచి నుంచుని బయట కారు హారన్ వినిపించిందతనికి.

"అత్తయ్య వచ్చినట్లుంది...." అన్నాడతను వడిగె త్తబోతూ.

ఓ పది రూపాయలుంటే సర్దు.... సిగరెట్లకి."

చిరంజీవి పది రూపాయలు అతని చేతిలో కుక్కాడు "అన్నట్లు, ఇంకో సంగతి. రేపు సాయంత్రం సింహాద్రి ఆఫీసుకు రా. చాలా పనుందిట దానికి"

"ఓకే... మనకా-వలసింది పనే...." అన్నాడు మరియాద్రావ్ నవ్వుతూ, గదికి చేరుకొని అయిదు నిమిషాలన్నా కాకముందే దగ్గర్లో అత్తయ్య గొంతు వినిపించిందతనికి. వెంటనే టేబుల్ మీదున్న డిటెక్టివ్ పుస్తకం తీసి పరుపుకింద పెట్టాడు.

హఠాత్తుగా తుఫానుగాలి వచ్చినట్లు తలుపులు దడ దడ కొట్టుకొన్నాయి. ఆ గాలి వెనుకే అత్తయ్య లోపలికి దూసుకొచ్చింది.

రాధారాణికి ముప్ఫై అయిదేళ్ళ వయసుంటుంది. వయసులో వుండగా చాలా గొప్ప అందగత్తె అనడానికి ఇప్పటికీ చాలా స్పష్టమయిన దృష్టాంతాలు కనబడుతుంటయి. ఎటొచ్చీ కొంచెం లావు అవడం మూలాన కొంచెం ఆకర్షణపాలు తగ్గింది. చాలా ఫాషనబుల్‌గా వుండటం ఆవిడ హాబీ—

"ఏం చేస్తున్నావ్? డిటెక్టివ్ నవలలు చదువుతున్నావా?" కుర్చీలో కూర్చుంటూ అడిగిందామె.

"అబ్బే! లేదత్తయ్యా!

"ఆఫీసుకి సరిగ్గా వెడుతున్నావా?"

"ఖచ్చితంగా వెళ్తున్నాను."

"ఎగ్గొట్టినట్లు తెల్సిందంటే—తెల్సుగా ఏమవుతుందో?"

"తాట వలిచేస్తావ్?"

"బుర్ర కీర్తన పాడిస్తాను."

"రామకీర్తన..."

"అవును...అదే."

"తెలుసు."

"ఉద్యోగం చేస్తున్నాకదా-పెద్ద మొగాడినయిపోయాననుకోకు..."

"అసలు మొగాడిననే అనుకోను"

"గుడ్. రేపు సాయంత్రం ఆఫీసునుంచి ఎక్కడికెళ్తావ్?"

"ఇంటికొస్తాను."

"రావద్దు."

"రావద్దా?"

"ఏ పరిస్థితుల్లోనూ..."

"ఎందుకు?"

"రైలు స్టేషన్ కెళ్లు."

"అక్కడ ఉండనిస్తారా రాత్రంతా?"

"నువ్వెళ్ళేది అక్కడ ఉండటానికి కాదు."

"ఓహో"

"ఏడున్నరకి హౌరా ఎక్స్‌ప్రెస్‌వస్తుంది-అందులో రాంబాయి వస్తుంది."

"రాంబాయి..."


"అవును"

"అంటే ఏమిటది?"

"తిక్క వాగుడు వాగకు — వైజాగ్ లోటస్ లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్."

"ఓహో."

"ఆవిడతోబాటు ఆవిడ కూతురుకూడా వస్తుంది. ఆ అమ్మాయిపేరూ-ఏమిటబ్బా?"



"తొంతాయి ఉంటాయి."

"సోద్యంలోకి! ఎత్తైనాగాని... అర్థంగా చెప్తున్నారు."

"నేనేం చెయ్యాలి?"

"వాళ్ళని టాక్సీలో వెంటనే తీసుకు రావాలి."

"అలాగే."

"అ...లాగే..." వెక్కిరించింది రాగా రాణీ. "వాళ్ళనెలా గుర్తు పడతావోయ్?"

"ఓ...సారీ ...మరిచిపోయాను."

"ఆవిడ ఒక బాడ్జి తగిలించుకొని ఉంటుంది. నీకు మా లాటిన్ లేడీస్ క్లబ్ బాడ్జి తెలుసుగా."

"తెలుసు!"

"ఎలా తెలుసు?"

"మొన్న యానివర్సరీకి జరిగినప్పుడు మీ వాళ్ళందరూ పెట్టుకు తిరిగారుకదా!"

"ఎగ్జాక్ట్లీ."

"కంకిపాడులో నేను అర్జంటుగా మీటింగ్‌కెళ్ళాలి. వచ్చేసరికి ఆలస్యమవుతుంది. ఈ సంగతి ఆవిడతో చెప్పు."

"సరే."

"ఇక లైటార్పేసి పడుకో..."

"అలాగే"

సుడిగాలిలా బయటికి వెళ్ళిపోయిందావిడ. లైటార్పేసి మంచంమీద పడుకుని గాఢంగా నిద్రపోయాడు చిరంజీవి.

* * *

శనేశ్వర్రావుకి చాలా ఆస్తి ఉంది. వాళ్ళ నాన్న రుమాళ్ళమ్ముతూ పత్తి వ్యాపారం చేసి అందరి ఎగ్గొట్టి రక్తం పిండి ఆ ఆస్తి సంపాదించాడు. ఇంకా చాలక ఇంకొంచెం సంపాదిద్దామని రెండు లక్షలు పెట్టి రెండు పెద్ద లారీలు కొన్నాడు. రెండూ ఓ వారం రోజులపాటు సరుకేసుకుని గూడ్సు వెళ్ళా తిరిగినయి. తిరిగి తిరిగి ఓరోజు తేలుకుని తిరగడం మానేసినయి. ఒకటి అందరు రోడ్డు మీద చింతచెట్టుని గుద్ది ప్రక్కనున్న వడ్డు బండికింద దాక్కుంది.

రెండో లారీ దొంగ సరుకు రవాణా చేస్తుంటే దొరికిపోయి పోలీసుల చేతుల్లో ఉండిపోయింది సరుకుతో సహా! దాంతో అతనికి పిచ్చెక్కిపోయింది. కలే మంచి పని యిందనుకొని శనేశ్వర్రావు తండ్రిని హైదరాబాద్ తీసుకెళ్ళి ఓ పెద్ద పిచ్చి ఆస్పత్రిలో జాయిన్ చేసేశాడు. తను రుమాళ్ళమ్ముతూ సినిమాలకూ ప్రాసుకుంటూ డబ్బు ఖర్చేసుకో సాగాడు. ఉన్నట్టుండి అతని దృష్టి ఇంటి



ఎదురుగా ఉండే సుమిత్రా తాతయ్య మీద పడింది. ఆ పిల్ల అందం తను తాగే స్త్రీ యాక్ట్ ఏమి కంటె పకృష్టమైన నిషాగా ఉంటుందని తెలిసింది నాగా నిషాగా ఉన్న రోజులు. పైగా తనతోపాటు బి. ఏ. చదువుతోంది. అలాంటి పిల్లని అంటే ఆ పిల్లని పెళ్ళాడితే తన జీవితం ధన్యమయి పోతుందని తెలిసొచ్చింది. వెంటనే నాల్గు జతల కాయితాల (నాలుగే ఉండర్లైన్ క్రాండీ తాగే గొప్పాం చాంది గది) తాగి ఒక ప్రేమ లేఖ తయారుచేశాడు. అది జాగ్రత్తగా కాలేజీలో పుస్తకంలో పెట్టి సుమిత్ర ఆమె కందజేశాడు. ఆమె దాన్ని అంతకంటె జాగ్రత్తగా ప్రిన్సిపాల్ కంద జేసింది. ఆయన కిలాంటి ప్రేమ లేఖలు యాత్రనతో సహా చదవడమంటే ఇష్టం. వెంటనే కాలేజంతటినీ సమావేశపరచి

అందరి మధ్యా శనేశ్వర్రావుని సుందోపాద్ని ప్రేమలేఖలొని వాక్యాలు వినిపిస్తూ సుబ్రాహ్మ హార్థిక్యాలు చేసి ప్రతి వాక్యానికీ ఓ రేటెట్టి చొప్పున గొడవెట్టి అర్థంచారు. అయితే వీటి ప్రింగా ఓ తరం చదువులు స్వస్తి చెప్పినటికీ శనేశ్వర్రావుకి అఖిలుడు అంతకు ముందు స్నేహం చేసింది ప్రేమ పిచ్చిపోయింది. ఎప్పటికయినా ఆ పిల్లనే పెళ్ళాడాలని తన్లో తాను ప్రతిజ్ఞ చేసుకొన్నాడు, అందుకే పోకా పనం చేస్కొని తప్పారా అఖిల తండ్రితో స్నేహం పెంచేసుకొన్నాడు. అఖిల తండ్రి స్నేహగా చాలా మంచివాడే కాని పేకాట దగ్గర మాత్రం కాదు. అది ఆడినంతసేపూ పెళ్ళాం బిడ్డలూ ఇల్లూ ఏమీ గుర్తుండవు. అందుకే అతని తేలిగా పట్టుకొని అతని ఇల్లు తాకట్టు ఉంచుకొని పేకాటకి డబ్బిస్తూ

వచా నేశ్వర్రావు. చివరకు తన మనసులోని కోరికకూడా చెప్పేశాడు. అఖిలతండ్రి ఎగిరి గంతేశాడు. నీలాంటి లక్షాధికారిఅల్లుడొస్తే నాక్కావలసిందేముందిరా'' అన్నాడు

అఖిల కేంచేయడానికీ తోచలేదు. వెంటనే తను "గరల్స్ గైడ్స్" లో ఉన్నప్పుడు కాంప్ పిరీడ్‌లో తనంటే ప్రత్యేకాభిమానం చూపించిన రాధారాణికి అన్ని విషయాలు ఉత్తరం వ్రాసింది. వెంటనే రాధారాణి ఆ పిల్లని తన దగ్గరకు రప్పించి, తనింట్లోనే ఉంచుకొని ఓ ఉద్యోగమిప్పించింది.

ఈ సంగతి శనేశ్వర్రావుకి తెల్సింది. పిట్ట చేతిలోంచి జారిపోతుందేమో అని తెగ బాధపడ్డాడు. నెల్లోజులు తిరక్క మునుపే అఖిల ఆఫీస్ అడ్రస్ తీసుకొని తిన్నగా బెజవాడ బయల్దేరాడు. బెజవాడలో బస్ దిగేసరికి మధ్యాహ్నం రెండయింది. వెంటనే రిక్షా కట్టించుకొని ఎయిర్ కండిషన్డ్ హోటల్‌కెళ్ళి కాఫీతాగి "సింగినాధం అండ్ సన్స్" ఆఫీసు చేరుకొన్నాడు.

"ఏమిటి?'' అంది అఖిల విజిటర్స్ రూమ్‌లోకొచ్చి.

"నీతో కొంచెం మాట్లాడాలి."

"మాట్లాడు.''

"ఇక్కడ.... కాదు .. ఆఫీసయాక... అలా వెళ్ళి మాట్లాడుకొందాం."

"నే నెక్కడికీ రాను .. మాట్లాడే దేమయినా ఉంటే ఇక్కడే మాట్లాడు."

"ఇక్కడా."

"అవును.''

అఖిలకసలెంచేతనో శనేశ్వర్రావునిచూస్తే ఎలర్జీ. అతను తన్జూసిన "లాండ్ ఆఫ్ కలహరి'' సిన్మాలోని అడవికోతిని పోలి ఉంటాడని అనుమానం. అతణ్ణి పెళ్ళాడటం ఆమె కేమాత్రం ఇష్టంలేదు. ఇంట్లోఉంటే తండ్రి బలవంతంచేసి అతనికి కట్టబెట్టేస్తాడన్న సంగతి బాగా తెలుసు. అందుకే రాధారాణిని ప్రాధేయపడి ఆ ఇంటినుంచి బయటపడింది.

శనేశ్వర్రావు అటూ ఇటూ చూశాడు. విజిటర్స్ రూములో ఇంకెవ్వరూ కనిపించ లేదు.

"కూర్చోరాదూ?'' అన్నాడు ఆమెవేపు తిరిగి.

అతని కెదురుగా వున్న కుర్చీలో కూలబడిందామె.

"త్వరగా మాట్లాడండి మాట్లాడేదేదో... అవతల నాకు పనుంది.''

శనేశ్వర్రావ్ మెల్లిగా నవ్వాడు.

"ఎంత హొచ్చినా అవస్థ అఖిలా నీకిది? మనం పెళ్ళి చేసుకొంటే నీకీ బాధ లుండవు కదా!''

"అయిపోయిందా నువ్వు మాట్లాడదల్చు కుందీ?" అసహనంగా అందామె.

"అబ్బే . లేదు ... అసల్సంగ తేమిటంటే....అదే మన సంగతి . మన పెళ్ళి ఎంత త్వరగా వుంటే అంత మంచిది ... నీకెప్పుడు వీలో చెబితే ముహూర్తం నిర్ణయిదాము.. . మీ నాన్నకూడా....అడిగి రమ్మన్నాడు.''

"మన పెళ్ళి జరగదు..." హఠాత్తుగా అంది అఖిల.

"అదేమిటి?"

"అదంతే?"

"మరి ఎవర్ని పెళ్ళిచేసుకొంటావ్?"

"నాకసలు పెళ్ళి అవసరం లేదు."

"ఓహో."

"ఇంతేనా, ఇంకేమయినా ఉందా?"

"ఇంతే.

"ఇదే నీ ఆఖరి నిర్ణయం అన్న మాట.."

"ఖచ్చితంగా!.

"అలాగయితే నే నో సంగతి చెప్పాలి నీకు!.

'పెళ్ళిగురించా?"

"కాదు.... మీ ఇంటి గురించి."

"ఏమిటది?"

"మీ ఇల్లు నా దగ్గర తాకట్టులో ఉంది."

అఖిల మొఖం ఈ మాటతో పాలిపోయింది. ఆమె కళ్ళల్లో అతనిమీద ఓవిధమయిన ద్వేషం కనిపించింది.

"కుక్కా...." అంది కంపించే స్వరంతో.

శనేశ్వర్రావు అదిరిపడ్డాడు. చుట్టూ చూశాడుగానీ ఎక్కడా కుక్క కనిపించలేదు.

"పాడన్...." అన్నాడు అనుమానంగా.

"అవును. నువ్వు మనిషివి కాదు. నీచమైన కుక్కవి. అందుకే మా తెలివితక్కువ నాన్నని మభ్యపెట్టి ఇల్లు తాకట్టుపెట్టించావ్."

శనేశ్వర్రావు గలగల నవ్వాడు.

"వెరీ బ్యూటిఫుల్! చాలా అందంగా ఉంటావఖిలా కోపంలో. అందుకే కుక్కనయినా అవడానికి తయారుగా ఉన్నాను."

"ఇప్పుడే మంటావ్?"

"ఏ సంగతీ వెంటనే చెప్పకపోతే ఇల్లు వేలాం వేయిస్తాను. మీ వాళ్ళందరినీ నడివీధిలో నిలబెడతాను.''

అఖిలకి కొద్ది క్షణంపాటుకూ మాటరాలేదు. ఏమి చేయడానికీ పాలుపోలేదు. వీడిని తిరగ్గొడితే ఎలాగూ తనవాళ్ళ మీద ప్రతీకారం తీసుకొంటాడు.

"ఇల్లు ఎంతకు తాకట్టు పెట్టాడు?"

"అయిదు వేలు- వడ్డీతో కలిపి..."

"ఓహో ..." పూర్తిగా నిరుత్సాహపడిందామె.

"ఇంటి కాగితాలేవీ?"

"బాగ్‌లోనుంచి తీసి జాగత్తగా పట్టుకొని చూపించాడతను.

"రేపు ఆఫీస్‌లో కనబడు ఓసారి..." లేచి నుంచుంటూ అందామె.

"డబ్బిచ్చేసావా?"

"ఏమో ..." లోపలకు నడిచిపోయిందామె.

"ప్లీజ్! అఖిలా! తెలివిగా ఆలోచించు. కాళ్ళ దగ్గరకొచ్చిన ఐశ్వర్యాన్ని కాలదన్నుకోకు.''

బయటకు నడిచాడతను, సరాసరి లాడ్జికెళ్ళి ఓ గది తీసుకొని ఆలోచిస్తూండిపోయాడు ఆ రాత్రంతా. అఖిల ఎక్కడినుంచేనా డబ్బు తెచ్చిస్తుందేమో అన్న భయం నిద్రపట్టనీలేదు.

"పదివేలు ఎక్కడ దొరుకుతుంది?'' అన్న ఆలోచనలతో అఖిలకు ఆ రాత్రంతా నిద్రపట్టలేదు. చివరకు ఓ నిశ్చయానికి వచ్చిందామె. రాధారాణినే ఆ మొత్తం అడగాలి. తన జీతమంతా ఆవిడనే తీసుకోమన వచ్చు ప్రతినెలా!

ఉదయాన్నే శనేశ్వర్రావు ఉదంతమంతా రాధారాణికి చెప్పిందామె. రాధారాణి పగలబడి నవ్వింది.

"వెధవ ఇంటికోసమని ఆ రాస్కెల్‌ని చేసుకొని జీవితమంతా బాధపడతావా, డబ్బు నేనిస్తాను తీసుకో''అంటూ ఐదువేల రూపాయలు ఇచ్చిందామెకి. అఖిల మనసంతా ఆక్షణంలో రాధారాణీమీదకృతజ్ఞతాభావంతో నిండిపోయింది. శనేశ్వర్రావు మధ్యాహ్నం పదకొండింటికల్లాఆమె ఆఫీసు చేరుకున్నాడు.

"ఇదిగో మీ డబ్బు - ఆ ఇంటి కాగితాలిలా ఇవ్వండి!" అందామె డబ్బు అతనికిస్తూ—

డబ్బు ఏడుపు ముఖంతో లెఖ్ఖపెట్టుకొన్నాడతను. ఇంటి కాగితాలు ఇవ్వకుండా పరిగెడదామా అని ఓ క్షణం ఆలోచించాడుగానీ - గేటు దగ్గర ఇనప స్తంభంలా నిలబడ్డ ప్యూన్‌ని చూసి ఆ ఆలోచన విరమించుకొన్నాడు.

# శుభ వార్త

డాక్టర్లకు సాధ్యం గాక వదలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. లావుపాటివారు సన్నగను, బలహీనులు బలవంతులుగను చేయబడుదురు మధుమేహము, రక్తపోటు, కుష్ఠు, బొల్లి, కేన్సర్ సంతానం లేనివారు కూడా శ్రీ యోగిగారి కాయకల్ప చికిత్సవల్ల సంపూర్ణఫలము బడయగలరు. ఈ చికిత్స వలన దేహములోని వ్యాధులు తొలగిపోవుటయే గాక, నూతన యౌవనము కలుగును. వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు రెండు రూపాయలు పంపవలయును.

**శ్రీయోగాశ్రమము**

పెదవాల్తేరు,

విశాఖపట్టణము-3.


ఇంటి కాగితాలు అన్నీ ఆమెకు అందించాడు.

"ఇంక వెళ్లు" అంది అఖిల సగం భారం వదిలినట్లు.

దిగులుగా వెళ్ళిపోయాడు శనేశ్వర్రావు.

అఖిల మనస్సిప్పుడు చాలా తేలికయిపోయింది. అప్పుతీరిపోడమేగాకుండా తండ్రి ఇకఇల్లు తాకట్టు పెట్టలేడు. కాగితాలు తన దగ్గరున్నాయి.

సాయంత్రం ఇంటి కెళ్ళి ఆ కాగితాల్ని జాగ్రత్తగా తన పెట్టెలో దాచింది.

మర్నాడు హుషారుగా విజిల్ వేసు కొంటూ ఆఫీస్ కెళ్ళాడు చిరంజీవి. మిరియాలు చెప్పిన మాటలు చెవిలో కందిరీగలా రొదచేస్తున్నాయి. మేనేజరు ఎప్పుడు తిట్టటానికి పిలుస్తాడా, అఖిల ముందు తన ప్రతాపం ఎప్పుడు చూపిద్దామా అని ఎదురుచూస్తూ కూర్చున్నాడు. ఎంతసేపటికీ పిలవకపోయేసరికి తనే ఓ డ్రాఫ్టు తప్పులు రాసి పంపించాడు ఆయనగ్గరకు.

నాలుగవుతోండగా పెద్ద ఉరుములు వినిపించినయి,

"ఉరిమిందా" లేక మేనేజరు ఎవర్నైనా పిలుస్తున్నాడా?" అడిగాడు చిరంజీవి ప్రక్క సీటతన్ని.

"మేనేజరే పిలుస్తున్నట్లున్నాడు,"

ఈలోగా ప్యూన్ రానేవచ్చాడు.

"దొరగారు రమ్మంటున్నారు."

"ఇప్పుడు రానని చెప్పు..." తలొంచుకొని రాసుకొంటూనే అన్నాడు చిరంజీవి.

ఆఫీసంతా స్తంభించిపోయినట్లయింది. అందరూ నోళ్లు తెరచేసి సెవెంటీ ఎమ్మెమ్ సినిమా చూస్తున్నట్లు చూడసాగేరు.

ప్యూన్‌కి కళ్ళు తిరిగినట్లయింది. ఏం మాట్లాడటానికీ తోచక తిరిగి మేనేజరు దగ్గరకు నడిచాడు. నడిచాడుగానీ రెణ్ణిమిషాల్లోనే మళ్ళీ వచ్చాడు అతని సీటు దగ్గరకు.

"అయ్యగారు ఉన్నపళాన రమ్మంటున్నారు. లేపోతే ఆయన వస్తారంట."

"వాటీజ్ దిస్ నాన్సెన్స్.." గట్టిగా అనుకొంటూ అందరివంకా ఓసారి పోజిచ్చి చూసి మేనేజరు గదివేపు నడిచాడు. అఖిల తలెత్తికూడా చూడలేదు. చూస్తే చూసినందుకు చివాట్లేస్తాడేమో అనుకొంది.

"యస్..." అన్నాడు చిరంజీవి ఆయన టేబుల్‌మీద రెండు చేతులూ వుంచి గట్టిగా

"వ్హాట్..." అదిరిపడ్డాడు మేనేజరు.

"పిలిచారట—ఎందుకూ?" చిరాగ్గా అన్నాడు చిరంజీవి.

మేనేజరు వళ్ళు మండిపోయింది. సర్వీసులో మొదటిసారిది ఇలాంటి క్రమశిక్షణ లేని ప్రవర్తన ఎదురవటం.

"ముందు టేబుల్‌మీద చేతులు తియ్.." ఓంకరించా డాయన.

చిరంజీవి ఏమాత్రం తగ్గలేదు.

"నేను తియ్యను..." అన్నాడు మొండిగా.

"తియ్యవూ?"

"ఛస్తే తియ్యను."

"ఐసీ...."

"అవును! ఏం చేస్తావ్?"

"ఏం చేస్తానా?"

నిజంగా ఏంచేయాలో మేనేజరుకి తెలీలేదు. ఇంతవరకూ ఎవరూ ఇలా టేబుల్ మీద చేతులు తీయననలేదు. అనుకోకుండా డ్రాయరులాగి చూశారాయన. లోపల రూళ్ళకర్ర కనిపించింది. అది తీసుకుని చిరంజీవి చేతివేళ్ళమీద కొట్టబోయాడు. చటుక్కున రెండు చేతులు లాక్కొన్నాడు చిరంజీవి. ఉగ్రుడయిపోయాడు మేనేజర్.

"నిన్ను....నిన్నూ...డిస్మిస్ చేస్తాను" అన్నాడు తీవ్రంగా.

"ఏడ్చావ్?"

"ఏమన్నావ్? ఉక్రోషంతో వణికిపోయాడు మేనేజర్.

"ఏడ్చావ్," అన్నాను.

"నన్నేనా?"

ప్రపంచంలోని ఏడువింతల్నీ ఒకే ఒక షాట్‌లో చూస్తున్నట్లు రెప్పవాల్చకుండా చూస్తోంది అఖిల.

"నిన్నే! పోన్లేగదాని చిన్న పదం వాడాను."

"లేకపోతే?"

"లేకపోతే ఇడియట్ ఫూల్. వాజమ్మ" అన్నీ వాడేవాడిని. నీకు తెలీనివికూడా ఉపయోగించేవాడిని."

"ప్యూన్."

"యస్సార్."

"బయటగ్గెంటు."

ప్యూన్ కర్థంకాక అటూఇటూ చూశాడు. అతని కళ్ళకి చిరంజీవి తప్ప ఇంకెవ్వరూ కనిపించలేదు. ఓ గుమాస్తా అతనికి తెలిసినంత వరకూ ఇలాంటి గౌరవం ఎప్పుడూ పొందలేదు.

"ఏమన్నారు సార్?"

"వీణ్ణి బయటగ్గెంటు!"

"ఎవర్ని సార్?"

"ఇంకెవరున్నారోయ్ ఇక్కడ నువ్వూ-నేనూ-వాడూ."

"అవున్సార్! ఇందులో ఎవర్ని?"

"బ్లడీ ఫూల్, చిరంజీవిని..."

"బయటకా సార్ ?"

"అవును."

గేటు వరకూనా - గేటు బయటకా ?"

"గేటు వరకూ!...."

ఈ సంభాషణ జరుగుతూండగానే చిరంజీవి చిరునవ్వుతో అఖిల వంక చూశేడు. అఖిల భయంతోనూ, మెచ్చుకోలుగానూ కళ్ళు రెపరెపలాడించింది. గాలిలో తేలిపోతున్నట్లు బయటకు నడిచాడు. అఖిల అలా చూసిందంటే చాలు ఖచ్చితంగా తను అఖిల కళ్ళల్లో ట్రిక్ ఫొటోగ్రఫీలో హీరోలా ఎదిగిపోయాడు. "జై మిరియాలావ్...." అనుకొన్నాడు. అయితే ఆఫీసరు అత్తయ్యకు ఫోన్జేసి ఈ సంగతి చెప్తాడేమో అన్న భయం అప్పుడప్పుడూ కలిచేస్తూనే ఉంది.

సాయంత్రం అయిదింటి వరకూ ఎదురుగ్గా ఉన్న హోటల్లో కూర్చున్నాడతను. అయిదవగానే ఆఫీసవు కావు ఘోరున ఏడుస్తూ బయటకు దూసుకపోయింది. కొద్ది నిమిషాల్తరువాత అఖిల రిక్షాలో వస్తూ కనిపించింది.

రిక్షా కెదురుగ్గా పరుగెత్తాడు చిరంజీవి.

"అఖిలగారూ...."

ఆశ్చర్యంగా చూసింది అఖిల. చిరంజీవి దగ్గరగా వస్తూ కనిపించాడు. కొద్దిగా సిగ్గుపడిందామె. ఇంతవరకూ అతన్తో బయట మాట్లాడలేదు.

"అయిదు నిమిషాలు హోటల్లోకూర్చుందాం వస్తారా?"

చకచక రెండు క్షణాలు వెళ్ళటమా వద్దా అని ఆలోచించి రిక్షా దిగిందామె. ఇద్దరూ హోటల్లోకి నడిచి ఫామిలీ రూమ్లో కూర్చున్నారు, అలిసిపోయి మరింత అందంగా తయారయిన ఆమె ముఖంవంక మరింత తన్మయత్వంతో చూడసాగాడు చిరంజీవి.

"ఏం కావాలి?" సర్వర్ చిరంజీవి తన్మయత్వాన్ని చీల్చిచెండాడుతూ అన్నాడు.

"అఖిల..."

"ఏమిటదీ?" ఆశ్చర్యంగా చూశాడు సర్వర్. అఖిల ఉలిక్కిపడింది.

వెంటనే గాభరాపడిపోయి "మీ కేం కావాలో చెప్పండి" అన్నాడు అఖిల వంక చూస్తూ.

అఖిల మళ్ళీ సిగ్గుపడింది.

ఇది సర్వర్కి మామూలే! ఇలాంటి లవ్ కేసులు రోజుకో లక్ష చూస్తుంటాడతను, ఈ జంటలు ఆర్డరిచే సరికి ఎంత లేదన్నా అరగంటవుతుంది. అంచేత వేరే పన్లూను కొని అర్ధగంట తరువాత తిరిగొచ్చేసరికి రెండు స్పెషల్ కాఫీ ఆర్డరిచ్చేడు చిరంజీవి.

"మీరు మేనేజరునలా ఎదిరించగలరను కోలేదు."

"ఆ పెద్ద ఇదేముందిలెండి. అసలు నేనెవ్వర్నీ లెఖ్ఖచెయ్యను"

"అలాగా?"

"అవును. ఓసారి మా కాలేజి లెక్చరరేదో అంటే బయటికొచ్చాక పట్టుకొని ఇస్త్రీ చేసేశాను."

"అబ్బ.

"రామ్రావు మరీ నెత్తికెక్కుతున్నాడు."

"అవును మంచి శాస్త్రి జరిగింది...." అంది అఖిల.

"మళ్ళీ జన్మలో ఎవరి జోలికీరాడు."

"కాని మీ ఉద్యోగం పోయినట్లేనా?"

"ఎలా పోతుంది? నాకు వళ్ళు మండిందంటే - మండే వుందనుకోండి - మళ్ళీ తిరగబడతాను...." లోలోపల దిగులు పడుతూనే అన్నాడు చిరంజీవి. ఆ మాట అంటున్నప్పుడు అతని గొంతు వణికింది.

చిన్నగా నవ్వింది అఖిల.

"ఒక చిన్న విషయం" మెల్లగా అన్నాడతను.

ఏమిటన్నట్లు అతని కళ్ళల్లోకి చూసిందామె.

"అత్తయ్యకీ విషయం చెప్పకండి."

"అలాగే!"

"మాట వరసక్కూడా చెప్పకండి."

"సరే."

కాఫీ తెచ్చి ముందుంచాడు సర్వరు. ఇద్దరూ తాగాక బయటికొచ్చారు.

"ఓకే! మీరు వెళ్ళండి."

రిక్షా ఎక్కి వెళ్ళిపోయింది అఖిల!

చిరంజీవి వెళ్ళేసరికి సింహాద్రి ఎయిర్ కండిషన్డ్ రూములో ఒక్కడే కూచుని విరహ గీతాలు పాడుతున్నాడు.

చిరంజీవిని చూడగానే ఒక్క దూకు దూకి కౌగలించేసుకున్నాడు.

"ఏమయిందిరా?" అడిగాడు చిరంజీవి.

"నా దేవతకి దగ్గరయ్యే రోజొచ్చేసిందిరా!" అన్నాడు ఘోరున సంతోషపడిపోతూ

"ఎలా?"

"పొద్దున మిరియాలావ్ వచ్చాడు..."

దీపావళి శుభాకాంక్షలతో

మైకో ఫిల్టర్లు మీ ఇంజన్ను కాపాడి, మీ ఖర్చు తగ్గిస్తాయి



ఫ్యూయల్ ఆయిల్, ల్యూబ్రికేటింగ్ ఆయిల్, మరియు గాలివడపోతకు మైకో ఫిల్టర్లనే వాడండి

MICO

LICENCE BOSCH

అనుమతి పొందిన వ్యాపారి

నేషనల్ ఆటో & హార్డ్వేర్ స్టోర్స్

కొత్తేశ్వరరావ్ రోడ్,

బకింగ్హాంపేట (P.O.)

విజయవాడ-2

"ఏం చెప్పాడూ?"

"గురువారం నాడు ఆ ఫారిన్ బుల్లోడు వస్తున్నాడట. ఆ ఫారిన్ బుల్లోడి వేషం వేసుకొని నన్ను రేపే వచ్చేయమన్నాడు."

"అలా ఎలా కుదురుతుంది?"

"బ్రహ్మాండంగా కుదురుతుందంట. ఆ ఫారిన్ బుల్లోడు మీ అత్తయ్యకు తెలియదంట. ఎప్పుడో చిన్నప్పుడు చూసిందంట. అందుకని అతనొచ్చే వరకూ వాడి ప్లేస్‌లో నేను జయలక్ష్మిని ప్రేమించేస్తాను..."

"వాడొస్తే?"

"అప్పటి కప్పుడేదో ప్లాన్ చెప్తానన్నాడు మిరియాల్రావ్! అంచేత రేపురాత్రికి మీ ఇంటి కొచ్చేస్తున్నాను."

"ఇదేదో కొంపలమీదకు తెచ్చేట్లున్నావ్!"

"వచ్చినా ఫర్లేదు జయలక్ష్మిముందు వెధవకొంప మునిగితేనేం?"

"సరే. నేను పోతాను."

"ఎక్కడికి?."

"కాళ్ళు పట్టుకోడానికి!"

"ఎవరివి?"

"మా ఆఫీసరుగారి భార్యవి."

"ఏమిటి ఆవిడ కాళ్ళల్లో గొప్పతనం?"

"గొప్పతనంకాదు. మిరియాల్రావ్ ప్లాన్‌లో ఒక భాగం."

"ఇలాంటి ప్లాన్లుకూడా ఇస్తూంటాడా?"

"ఇంతకంటె అధ్వాన్నమయిన పనులు కూడా చేయిస్తాడు."

"మొత్తానికి మన పనవుతుందికదా!."

"చచ్చినట్లు."

"ఓకే...." బయటకు నడిచాడు చిరంజీవి. రిక్షా ఎక్కి 'పోనియ్' అన్నాడు.

"ఎక్కడికి సార్ ?"

"మా మేనేజరు భార్య కాళ్ళ దగ్గరకు."

"ఏమిటవి ?"

"అదేనోయ్ పూర్ణానందంపేట రాధా విహార్‌కి."

అయిదు నిమిషాల్లో అక్కడకు చేరుకొంది రిక్షా, డబ్బు లిచ్చేసి గేటు తీసుకొని లోపలకు నడిచాడు. లోపల కర్టెన్ కిందుగా ఓ జత కాళ్ళు కనబడుతోనే ఉన్నాయి. అంతకంటె మంచి అవకాశం దొరకదనుకొని చటుక్కున కాళ్ళమీద పడిపోయాడు. ఆ కాళ్ళు ఖంగారుగా రెండడుగుల ఎత్తున ఎగిరిపడినయి.

"ఒరేయ్ కర్ర తెండి! కుక్క గొలుసు తెంచుకొంది." అంటూ ఓ ఆడగొంతు ఫాక్టరీ సైరన్‌లా కూసింది.

"నేను చిరంజీవినండీ! కుక్కనికాదు." అన్నాడు.

తన కాళ్ళమీద పడింది కుక్క కాదనీ, తన ఫ్రెండ్ రాధారాణి మేనల్లుడనీ క్షణంలో ఋజూ చేసుకొందామె.

"నువ్వటోయ్ ?" అంది ఆశ్చర్యంగా.

"నేనేనండీ." అన్నాడు చిరంజీవి లేచి నుంచుంటూ,

"కుక్కనుకొన్నాను."

"కుక్కను కాదండీ."

"ఓహో— పడిపోయినట్లున్నావ్?"

"అవునండీ! పైగా మీకాళ్ళకు దణ్ణం పెడదామనికూడా అనుకుంటూనేఉన్నాను."

"ఎందుకూ?"

"మీరంటే తెగ గౌరవమండీ నాకు"

"ఓర్నీ..భలే మంచి కుర్రాడిలాగున్నావే."

"ఇదివరకు ఇంకా మంచి కుర్రాణ్ణండీ-ఈమధ్యన కొంచెం చెడిపోయాను."

"అలాగా."

"మేనేజరుగారు లేరాండి?"

"ఇంకా రాలేదివాళ. అందుకే కాపలా కాస్తున్నాను. ఎక్కడ తిరుగుతున్నారో ఏమిటో కనుక్కొందామని!"

"ఓహో."

"ఇంతకూ ఏమిటాయన్తో పని?"

"ఆయన్నన్ను పన్లోంచి తీసేశారండీ."

"నిన్నా?"

"ఔనండీ,

"నా రికమండేషన్‌తో ఉద్యోగానికొచ్చిన కుర్రాడివని తెలుసా?"

"బాగా తెల్సండీ?"

"తెలిసే తీసేశారా?"

"అవునండీ!"

"ఎంత ధైర్యం?"

"చాలా ధైర్యమండీ..."

"ఒళ్ళు పొగరు..."

"తెగ బలిసిపోయిందండీ..."

"ఇలాంటి వాళ్ళనీ..."

"చితక తన్నినా పాపం లేదండీ,.."

"ఏ మాత్రం ఉండదు.. ఇవాళ ఇదయిందీ..."

"రేపు ఇంకోటవుతుందండీ?"

"హ" అందావిడ. ఆవిడ ముక్కుపుటాల్లోంచి వచ్చిన గాలికి డోర్ కర్టెన్ రెప రెప కొట్టుకొంది.

"నువ్వెళ్ళు,.. అందావిడ కొద్దిక్షణాలాగి.

"ఎక్కడి కండి..."

"తిన్నగా నీ ఉద్యోగానికి నువ్వెళ్ళు రేపు,.."

"వెల్తానండీ!"

"ఎలా రానీరో నేను తేల్చుకుంటాను."

ఆ సమయంలో ఆఫీసర్‌గిన్నా ఇంటి కొస్తే ఆవిడ కోపానికి వారం రోజులయినా హాస్పిటల్లో ఎడ్మిట్ అవక తప్పదనిపించింది చిరంజీవికి. వెంటనే వెనక్కి తిరిగి బయటకు పరిగెత్తాడు.

టైము చూస్తే ఏడయిపోయింది. హౌరా ఎక్స్‌ప్రెస్ ఏడున్నరకొస్తుంది.

* * *

అరుణారావు పుట్టగానే ఏడ్వలేదు.

దేశంలోని విద్యావిధానం గురించి మాట్లాడి- తెలుగు సినిమాలు చూపించీ, తెలుగు నవలలు చదివి వినిపించినా ఏడవలేదు. నవ్వుతూనే ఉన్నాడు. చివరకు వాళ్ళ నాన్నకు వళ్ళుమండి లాగి ఒక టెంకిజెల్ల ఇచ్చేసరికి భోరున ఏడ్చాడట. ఈ కథ ఇప్పటికీ బెజవాడంతా చెప్పుకొంటారు. అయితే అరుణాచలానికి ఆ టెంకిజల్లే బాగా అలవాటయిపోయింది. ఆ రోజునుంచీ టెంకిజల్ల ఇవ్వందే ఏ పనీ చేసేవాడు కాదు. పదిహేనేళ్ళ వయసొచ్చేసరికి టెంకిజెల్లకు కూడా భయపడడం మానేశాడు. ఈ వెధవచదువుల దివి ఊళ్ళేలాలా, ఉద్యోగాలు చేయాలా- ఎలాగూ అడుక్కు తినడవేగదా-ఆ పని చాలామంది చేస్తూనే ఉన్నారు-నా వల్ల కాదని స్కూలు ఎగ్గొట్టేశాడు. ఎగ్గొట్టేసి వాళ్ళింటి కెదురుగ్గా ఉన్న పాడుబడ్డ మేడలో జరిగే నాటకం రిహార్సల్స్‌కి వెళ్ళడం మొదలెట్టాడు.

రెండ్రోజులు పోయాక ఆ నాటకంకంటె అందులోని హీరోయిను అందంగా కనబడింది. నాలుగురోజులు వెంబడిపడి, అయిదోరోజున "నువ్వే నా రాణీవి, నువ్వు లేందే నా జీవితం" లేదన్జెప్పి అక్కడే కాపరం పెట్టేశాడు.

నాటకాలేయడం బాగానే ఉందికాని — అందులోని హీరోయిన్ని పట్టుకొని నువ్వు లేందే నా జీవితం లేదనడం ఆ ప్రాంతంలో చాలామందికి నచ్చలేదు. వెంటనే ఓ కమిటీ వేసి, కమిటీని వాళ్ళ నాన్నతో వాళ్ళబ్బాయి చాలా వెధవ పన్లు చేస్తున్నాడని నచ్చ చెప్పడానికి పంపించారు వాళ్ళు.

ఈ సంగతంతా విని కర్రేసుకొని ఆ హీరోయినింటికి బయల్దేరబోయాడాయన,

అయితే అరుణారావు వాళ్ళమ్మ భర్త కోర్కె బద్ధంపడి పోయింది.

"ప్రింత చేద్దా - ఇంకా పూర్తిగా చెడితే పనుకోండి - నాకు మీ కొడుకు క్కొండా, మీరాయిడి తండ్రి కావొద్దాం" అంది. ప్రపంచంలో కొడుకులున్న తల్లులు ఏమి చెయ్యాలా అంది. అసలు తల్లులు కొడుకులు చెయ్యకపోతే ఏమవుతుంది. వాళ్ళు అయిదు నిమిషాల ... సుఖించటానికి కాపోతే మనమెందు వేనికన్నాడా ? అంది. అలా సుఖించటి తెలివంతులు లేనంటుల్లే ... యీతాల గౌరవం ... ఉండ లేకుండా పోయేదా అంది. అరుణారావు తండ్రి తెలుగు సినిమాలు చూసేడు. అందుకే ఈ డైలాగులన్నీ చాలా కొత్తగా కనిపించినాయి. కనిపించిన కారణం ఉక్కిరిబిక్కిరిగా సిరుకారిపోయాడు. కొడుకు విషయం పట్టించుకోడం పూర్తిగా మానేశాడు. మానేసి "భారతదేశపు తల్లులారా – వాళ్ళ మూలాన నాశనమయ్యే కొడుకులారా" అనే గ్రంథం రాయటంలో మునిగిపోయాడు. గ్రంథం రాయటం పూర్తి కాలేదు కానీ ఆయన ఓ రోజు హఠాత్తుగా పరమపదించేశాడు. ఆయన పనిపోవడంతో అరుణారావు చాలా పెద్దమనిషయిపోయాడు. తనే స్వయంగా ఓ నాటకాల కంపెనీ పెట్టాడు. (రంగస్థలాల మీలం అన్న) తను హీరో వేషం వేశాడు. హీరోయిన్లను బట్టలు మార్చి సిగ్గు మానిపించాడు.

ఓ రోజు ఉన్నట్టుండి ఇంటి కొచ్చే సరికి ఇంట్లో హీరోయిను బాబులాంటి పిల్ల అందంగా, నవ్వుగా, బొద్దుగా మిసమిసలాడుతూ కనిపించింది. ఆ అందానికి అరుణారావు మూర్ఛపోబోయి ఇప్పుడే ఎందుకులే అని ఊరుకున్నాడు.

"ఏం బావా, అలా చూస్తున్నావ్! కొంచెం తిని మరిచిపోయావేమిటి?" అంది ఆపిల్ల.

అరుణారావు ఇరవై రెండు సార్లు "ఎవ రబ్బా" అని ఆలోచించాడుగాని గుర్తుకి రాలేదు. ఇరవై మూడోసారి అనుకొంటూండగా తట్టుకుని గుర్తుకొచ్చింది.

తనూరి మామయ్య కూతురు రాధారాణి అని.

"ఓరినీ అప్పుడే ఇంత పెద్దదానివయి పోయావా?" అన్నాడు ఆశ్చర్యంగా.

"పదిహేనేళ్లుండి. నేనేం మరుగుజ్జు దానికి ఉండిన దాన్ననుకొంటున్నావా? ఇంకా చిన్నపిల్లలా ఉండిపోటానికి?" అందామె నవ్వుతూ.

"అహాహా... అదికాదు"

"అహాహా,.. అదికాదు." వెక్కిరిస్తూ అంది రాధారాణి.

"ఓరినీ—పిల్ల భలే పలాకీగా ఉందే!" అని మనసులో అన్నాడు అరుణారావు.

"ఏమిటలా వారి తప్పావ్?" అన్నాడు నవ్వుతూ.

"రికాపాడు తప్పించాడు, అది సరేగాని నువ్వింకా వెధవ్వేషాలేస్తున్నావా?"

"వెధవ్వేషాలా?" కోపం వచ్చింది


**దీపావళి శుభాకాంక్షలతో!**

**ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికావసరాలకు ఉపయోగపడే ఆక్సిజన్ గ్యాస్‌ను త్వరలో అమ్మకమునకు విడుదల చేయనున్నామని తెలియజేయడానికి సంతసిస్తున్నాము.**

వివరాలకు సంప్రదించండి :

# యూనివర్సల్ ఆక్సిజన్ కంపెనీ

**27-10-21, గవర్నరుపేట, విజయవాడ-2**

గ్రామ్స్ : తాపినేని ఫోన్ : 75933

**ఫ్యాక్టరీ : కర్నూలు**

అరుణారావుకీ, తన తల్లి తండ్రి తోటా అలాంటి మాట వాడటానికి ధైర్యం చేయలేదు.

"అప్పుడు ఇంకా పిల్లల వేషాలేనా, హీరోగా వేస్తున్నావా?"

"ఓరినీ — అదా! పిల్లల వేషాలెప్పుడో మానేశాం! అసలు నాటకం కంపెనీయే నాదయినప్పుడు. వేషాలెందుకూ..." అన్నాడు నవ్వుతూ.

రాధారాణి వాళ్ళ నాన్న తెనాలిలో కంట్రాక్టరు. ఆయన ఒకే ఒక బిల్డింగ్ మీద నాలుగు లక్షల ఆస్తి సంపాదించాడు. ఎంచేతంటే అదే బిల్డింగ్‌ని పదేళ్ళలోనూ పదిమిదిసార్లు కట్టించాడు. ఎప్పుడు కట్టించినా అది సంవత్సరం కంటే ఎక్కువ కాలం నిలబడకుండా చాలా జాగ్రత్త తీసుకొని దగ్గరుండి కట్టించేవాడు. దేవుడు మేలు చేస్తే ఇంకో పది, పదిహేను సార్లు కట్టించేవాడే గానీ దేవుడు మేలు చెయలేదు. అన్యాయం చేశాడు. ప్రభుత్వం అసలా భవనం వద్దని తీర్మానించి గుడిసెలు కట్టించి వాటిల్లో ఆఫీసులు పెట్టుకుంది. ప్రజల తరుఫునా, ఆఫీసు వాళ్ళ తరుఫునా ఎన్ని పిటిషన్లు పెట్టుకొన్నా ప్రభుత్వం మళ్ళీ కట్టించే ఆలోచన చేయక పోయే సరికి వళ్ళు మండి కంట్రాక్టులు మానేసి 'హరే రామ హరే కృష్ణ' సంఘం స్థాపించి దానికి అధ్యక్షుడయిపోయాడు. ఆ సంఘం శాఖోపశాఖలతో తెనాలిలో ఒకటి — విజయవాడలో ఒకటీ ఒకటొకటి భవనాలు కట్టించాడు. అందరూ ఆయన కడుపున రాధారాణి చెడబుట్టిందనుకొనేవారు. ఆ పిల్లకు ప్రిన్సిపల్స్ ఎక్కువ. అబద్ధాలు చెప్పకూడదు. ముక్కుకి సూటిగా నడవాలి ఎగ్గైరా ఎగ్గైరా!

ఆ అమ్మాయి అరుణారావుని చిన్నప్పుడోసారి చూసింది. మధ్య కాలంలో అతని గురించి కథలు విని అతన్ని అసహ్యించుకొంది. కాని తీరా స్నేహితురాలి పెళ్ళికని బెజవాడొచ్చి అనుకోకుండా అత్తయ్య ఇంట్లోదిగి అతన్ని కలుసుకొంది. అప్పటికీ ఇప్పటికీ అరుణారావులో చాలా తేడా ఉంది. ఎర్రగా- పొడుగ్గా ఒత్తుగా ఉన్న ఉంగరాల జుట్టుతో మల్లెపువ్వులాంటి లాల్చీ పైజమాతో తాంబూలం వేసిన ఎర్రని పెదవులతో కథల్లో, నవలల్లో వర్ణించే అందమయిన కథానాయకుడిలా ఉన్న అతన్ని చూసి విస్తుపోయింది.

మరుక్షణమే అతన్ని మనస్ఫూర్తిగా మోహించేసింది.

"ఇంత అందమైన బావని అసహ్యించుకొందా ఇన్నాళ్ళూ తను?" అని తనను తనే పదకొండు నిమిషాలు తిట్టుకొంది.

"ట్యూబ్ లైట్లా వెలిగిపోతున్న ఈ బావకి భార్యని కాకపోతే నా జీవితమే వృథా!" అని నిశ్చయించుకొంది.

అందుకే అతన్తో చనువు కల్పించుకొని చలాకీగా మాట్లాడింది. ఆ రెండ్రోజులూ అరుణారావు నాటకం కంపెనీ రిహార్సల్సన్నీ వాయిదా వేశాడు. తన తరఫున త్యాగంగా రాధారాణి స్నేహితురాలి పెళ్ళికి వెళ్ళడం మానేసింది. ఇద్దరూ టాక్సీలెక్కి ఊరంతా తిరిగి హోటళ్ళలో భోజనంచేసి- పిక్నిక్కెళ్ళి గుళ్ళో దేవతలకూ, దేముళ్ళకూ తమని విడిపోడానికి వీల్లేకుండా కలిపెయ్యమని దణ్ణం పెట్టుకున్నారు. కనకదుర్గగుడి దగ్గర అదే సంగతి మొక్కుకొని బయట కొచ్చి పిట్టగోడ దగ్గర నుంచున్నారు. కృష్ణానది సెకన్ సినిమాకొచ్చే జన సమూహంలా ఉరుకులు పరుగులతో ప్రవహిస్తోంది.

"రాధా!" అన్నాడు అరుణారావు అసల్సంగతి ఎలా ఎత్తాలా అని భయపడుతూ.

"ఏం బావా?"

"కృష్ణానది బావుందికదూ?"

"చాలా బావుంది."

"దూరంగా వెళ్తున్న ఆ పడవ?"

"అదికూడా బావుంది."

"రైలు వెళ్తున్న ఆ బ్రిడ్జి."

"అద్భుతంగా ఉంది. అంతేకాకుండా నది లోని చేపలూ - గట్టుమీద లారీలూ - రోడ్డుమీద రిక్షాలూ - అందులో జనం - అంతా, అన్నీ బాగున్నాయి బావా! అంతేనా, ఇంకేమయినా ఉన్నయ్యా అడగాల్సినవి?"

నవ్వుతూ అడిగింది రాధారాణి.

అరుణారావ్ సిగ్గుపడ్డాడు. తనుట్టి ఉత్త పక్షి. అందమైన మరదలు పిల్ల దగ్గర ప్రేమించానని చెప్పటంకూడా చేతకావటం లేదు."

"నిన్నో విషయం అడగనా రాధా?" భయం భయంగానే అడిగాడతను.

"ఒక్కటేనా బావా?" నవ్వుతూ అంది రాధారాణి.

"...అదే. ఒక్కటే."

"అడుగు"

"నువ్వు తరువాత కోప్పడవుగదా?"


"పడవాలేదు! ఏమిటది?"


"నువ్వు చాలా అందంగా ఉంటావు రాధా"

"తప్పయిపోయింది క్షమించు బావా!" పెదాలు బిగబట్టుకొని నవ్వాపుకొంటూ అందామె.

అరుణారావు అదిరిపడ్డాడు "ఏమిటీ?"

"ఇంకెప్పుడూ అందంగా ఉండనులే! ఈసారికి క్షమించు." విరగబడి నవ్వేస్తూ అంది రాధారాణి. నవ్వుతోంటే విరగబడుతోన్న ఆ యౌవ్వన రూపం అతని హృదయంలో ప్రింటింగ్ మెషిన్‌లా ముద్రకొట్టే






సింది. రెండు వందల మెప్పైప ఓల్టుల కరెంటు ప్రవహించ సాగింది.

చటుక్కున ఆమె చేయిపట్టుకొన్నాడతను.

"ఎప్పటికీ నీ చేయి పట్టుకొనే అదృష్టం నాకిస్తావా రాధా!"

"ఇదేం కోరిక బావా, గాజులు వేసేవాడి లాగా అడుగుతున్నావ్! ఇన్ని డ్రామాలేస్తావ్! ఇంత మంది హీరోయిన్లకి స్టేజీ మీద ప్రేమ డైలాగులు చెప్తావ్!'' కొంత మందికి స్టేజి వెనక కూడా చెప్తావను కొంటాను. నీ మరదలి దగ్గర చెప్పడానికి భయపడతావేం?''

నవ్వుతూనే అంది రాధారాణి.

"నేను నిజంగా చాలా అదృష్టవంతుణ్ణి రాధా!"

"నిజమే! అంత మంది ఆడాళ్ళని ఒక్క మొగాడు ఇంతవరకూ ఎక్కడా ప్రేమించ లేదనుకుంటాను..."

"రాధా!" దెబ్బ తింటున్నట్లు అన్నాడు అరుణారావు,

"ఊరికే అంటున్నాలే బావా! గుమ్మడి కాయ దొంగలా భుజాలు తడుముకొంటావెందుకూ? అది సరేగాని మనం ఒకటవ్వాలంటే నాకో వరం మియ్యాలి నువ్వు... అందాకా నేనొప్పుకోను..."

"ఏమిటా వరం?"

"వెంటనే డ్రామా కంపెనీ మూల పడేసి మళ్ళీ దాని పేరెత్తనని మాటివ్వాలి!"

కాని రాధా! దానికీ - దీనికీ ఏం సంబంధం?"

"నాకది నచ్చదు..."

"అందులో తప్పేముంది రాధా ? కావాలంటే మరో ఆడదాన్ని కన్నెత్తి చూడనని ఒప్పేస్తాను."

"కాదు బావా ! నీ మీద నాకు నమ్మకముంది ! కాని 'ఆ స్టేజి!' దాని మీద నాకే మాత్రం నమ్మకం లేదు. ప్లీజ్ ! దాన్ని మరి పోకూడదూ ? .. కనీసం నా కోసం!"

అరుణారావు మాట్లాడలేకపోయాడు. రంగస్థలం ఒక నిషా లాంటిది. అలవాటయిన వాళ్ళు దాన్ని ఓ పట్టాన వదల్లేరు. ఒక్కసారిగా దాంతో సంబంధ బాంధవ్యాలు తెంచుకోవడం అంత తేలిగ్గా కనిపించలేదతనికి.

"ఆలోచించి చెప్తాను రాధా."

రాధకి కళ్ళ వెంబడి నీళ్లు తిరిగినయి. పౌరుషం పొడుచుకొచ్చింది. తన కోసం వెధవ నాటకాల కంపెనీని వదులుకోలేని వాడి గురించి ప్రాకులాడడం తన తెలివి తక్కువ అనుకొంది.

"అవసరంలేదు బావా ! నువ్వింకేమీ ఆలోచించవద్దు. ఆ 'ఫీల్డ్' నువ్వు వదల్లేవు. నాకు తెలుసు. ఆఫ్టరాల్ ఓ ఆడదాని కోసం అంత సుఖాన్నెందుకు వదులుకోవాలీ - ఇక పద ఇంటి కెళ్దాం."

చకచక మెట్లు దిగసాగింది రాధారాణి. ఆమెని అనుసరించాడు అరుణారావు. ఇద్దరూ మాట్లాడకుండా ఇల్లు చేరుకున్నారు. అప్పటి కప్పుడే సామాను సర్దుకొని బస్టాండుకి వెళ్ళి పోయిందామె.

అరుణారావు చాలా రోజుల వరకూ మామూలు మనిషి కాలేకపోయాడు. తరువాత మళ్ళీ నాటకాల హడావుడిలో మునిగి పోయాడు. ''నువ్వే నా జీవితం'' అన్న హీరోయిన్ని 'నువ్వంటే నా జీవితం నాశనం' అన్నాడు. అని తరిమేశాడు. అయితే బెజవాడలోని చాలా ప్రాంతాలు అతనికి రాధారాణిని గుర్తుకి తేసాగినయి. భరించలేక వెంటనే మకాం వైజాగ్‌కి మార్చేశాడు. అక్కడికెళ్ళి అయిదేళ్ళయినా గడవక ముందే అతను నమ్ముతోన్న హీరోయినొకర్తె నమ్మకంలేని కాషియర్‌తోనూ పదివేల రూపాయల నగదుతోనూ అర్ధంటుగా లేచిపోయింది. ఇలా లాభంలేదని 'రాధికా ఎమ్యూజ్‌మెంట్ పార్క్' అని ఒక గాంబ్లింగ్ సంస్థ మొదలెట్టాడు. సెక్స్ డాన్స్‌లతో ప్రజల్ని ఆకట్టుకొంటూ కాలం గడిపేయసాగాడు. అయితే అప్పుడప్పుడు రాధారాణి గుర్తుకి రావడం మానలేదు.

రాధారాణి తండ్రి "హరేరామ హరే కృష్ణ" సంస్థకి విరాళాలు సేకరిస్తూండగా ఒక కోటీశ్వరుడు పెద్ద మొత్తం విరాళంగా ఇచ్చేసరికి ఆయన గుండాగి పోయింది, మళ్ళీ ఏంచేసినా, ఎంత ప్రయత్నించినా కొట్టుకోలేదు. రాధారాణి తెనాలిలో ఉండటం ఇష్టంలేక బెజవాడకు మకాం ఎత్తేసింది. ఆమెకు వివాహం చేయాలని చాలా మంది ప్రయత్నించారుగానీ ఆమె ఒప్పుకోలేదు. అరుణారావును చూసినతరువాత ఆమెకెవ్వరూ నచ్చలేదు. మనసుని బలవంతంగా అతనిమీదనుండి మరల్చడానికీ క్లబ్‌లో చేరింది. ఇంకా చాలా స్త్రీల సోషల్ సర్వీసెస్‌లో పెద్ద ఎత్తున పాల్గొనడం మొదలు పెట్టింది. చాలా కొద్ది రోజుల్లోనే ఆ ఊళ్ళో ప్రముఖురాలయింది. ఆమె తెలివితేటల్నీ, ప్రిన్సిపుల్స్‌నీ చూసి చిరంజీవి తండ్రి ఆస్తి కంతటికీ ఆమెని గార్డియన్‌గా నియమించాడు చనిపోయేముందు.

"రాధికా ఎమ్యూజ్‌మెంట్ పార్క్" బ్రహ్మాండంగా నడిచింది కొన్నాళ్ళు. ఉన్నట్టుండి ఓ రోజున తక్కున మూతపడి పోయింది. పోలీసులొచ్చి అంగసౌష్టవం ప్రదర్శించే ఆడపిల్లల్ని లారీ ఎక్కించి ఆ కంపెనీని "సీల్" చేసి పారేశారు. అరుణారావుకి ఆ జీవితంమీదే విరక్తి కలిగింది. బుద్ధుడికి బోధి వృక్షం కింద కలిగినట్లు - అతనికి ఎమ్యూజ్‌మెంట్ పార్క్ ఆవరణలో జ్ఞానోదయం కలిగింది. కొన్ని రోజులు ఇంట్లోంచి బయటకు రాకుండా

గడిపేడు. అక్కడి ఒంటరితనం అతన్ని చీల్చి చెండాడేయ సాగింది. అప్పుడు రాధా రాణి గుర్తుకొచ్చి గుండెంతా కెలికేసినట్ల యింది. తనో అంతర్జాతీయ వెధవని తెలి సొచ్చింది. బంగారంలాంటి జీవితాన్ని, దీపంలాంటి రాధారాణిని వదులుకొని నాట కాల వెంబడి తిరిగాడు. పశ్చాత్తాపం అతన్ని కదిల్చివేసింది. రాధారాణీకూడా పెళ్ళాడ కుండానే గడిపేస్తోందన్న సంగతి బంధువుల ద్వారా తెలుస్తోనేఉంది. తను వెళ్ళి క్షమించ మని అడిగితే ఇప్పటి కయినా ఏమీ మించి పోలేదు. నలభై ఏళ్ళ వయసు చాలా ఆలస్య మేమీకాదు. అనుకోడమే తడవుగా సూట్ కేసు నిండా బట్టలు సర్దుకొని బెజవాడకు బయల్దేరాడు. స్టేషన్ కొచ్చేసరికి హౌరా ఎక్స్‌ప్రెస్ రడీగావుంది.

రైల్వే ప్లాట్‌ఫారమంతా కలకలలాడు తోంది. కొంతమంది కొంపలు ముంచుకు పోయినట్లు అందరి కాళ్ళూ తొక్కుకొంటూ పరిగెడుతున్నారు. కొంతమంది రోమాం టిక్ పోజుల్లో ఉన్న సినిమా ఫొటోల్ని 'థయాల్టి' అనుకొంటూ కసిగా చూస్తు న్నారు. స్టేషన్ మాస్టర్ ఆఫీసులో నుంచి ఒక ఏఎస్సెమ్ బుల్లెట్‌లాగా బయటికొచ్చి "ఒరేయ్ రాఘవులూ ! ఆ ఇంజనొస్తోంది! ఆ పెయ్యేరోయ్ !" అంటూ ప్లాట్‌ఫారం చివ రకు దూసుకుపోయాడు.

హౌరా నుంచి హైద్రాబాద్‌పోవు ఎక్స్ ప్రెస్ బండి కొద్ది నిమిషములలో వచ్చు చున్నది ఇష్షా." అంటూ స్పీకర్‌లో విన బడింది. జనమంతా పేటకుక్కల్లా లేచి పరిగెత్తారు. రైలు చాలా తాపీగా వచ్చి నిలబడింది. చిరంజీవి హడావుడిగా ఫస్ట్ క్లాస్ కంపార్టుమెంట్‌వేపు పరిగెత్తాడు. 'లోటస్ లేడీస్ క్లబ్' బోర్డ్ తలుపు దగ్గరే కనిపించింది, ఆ బోర్డ్ తాలూకా ఓ నరు ఆ తలుపంత వెడల్పున పొడుగ్గా కనిపిం చింది. బెనారస్ చీర కట్టినట్లుంది, నిజా నికి కట్టినట్లు లేదు. దుప్పటి కప్పుకొన్న ట్లుంది.

"మీ పేరు రాంబాయి గారేనా?" అడి గాడు చిరంజీవి.

"అవును. నీకెలా తెలుసు ?" ఆశ్చ ర్యంగా అడిగిందావిడ.

"మా అత్తయ్య చెప్పింది..."

"మీ అత్తయ్య ఎవరు?''

"రాధారాణీ..."

"రాధారాణి మీ అత్తయ్యా?"

"లేపోతే మీ అత్తయ్యా?" అని అడుగు దామనుకొని "అవునండీ..." అన్నాడు.

"ఆవిడ రాలేదా?"

"రాలేదండీ - అర్జంటుగా కంకిపాడు వెళ్ళింది..."

"అలాగా!"

"మిమ్మల్ని ఇంటికి తీసుకురమ్మని నన్ను పంపించింది."

"బావుంది పోదామా మరి?''

"మీలొక్కరేనా. సోంబాయిగారు రాలేదా?"

"సోంబాయా?"

"అహ...అంటే-అదే మీ అమ్మాయి ఎవరో వస్తారని చెప్పిందత్తయ్య''

''ఇదేం - వెనుకే ఉంది - సోంబాయి కాదు పేరు సోనీ-"

కూలివాడి నెత్తిన సూట్‌కేస్ పెడుతూ అందామె.

"ఇంతకూ నువ్వన్నమాట రాధారాణి మేనల్లుడివి!"

"అవునండి"

"ఇంకెవరో అనుకొన్నాను..,"

"కాదండీ నేనే..."

"కాదనుకొన్నాను.''

"నేనేనండి."

"నువ్వా."

"అవునండీ! నేనే."

"అలాగా?"

''నేనేనండీ."

"ఊహు."

''అవునండీ."

"ఆహా!"

"పద మమ్మీ!" విసుగ్గా అంది వెనుక నుంచున్న అమ్మాయి. చిరంజీవి ఆ పిల్ల వంక చూశాడు. అచ్చం రేసు గుర్రంలా ఉంది. పంజాబీ డ్రస్- పోనీ ముడి.

"ఇది మా అమ్మాయి మా సోనీ..." పరిచయం చేసింది రాంబాయి.

"నమస్తే.." అన్నాడు చిరంజీవి.

"నమస్తే... త్వరగా పద మమ్మీ! ఆ కూలివాడు మన సామాన్లు తీసుకొని ఎటు పోయాడో ఏమో" అందామె.

అందరూ బయటకు నడిచారు.

పది నిమిషాల్లో ఇల్లుచేరుకొంది టాక్సీ-

"బంగళా చాలా బ్యూటిఫుల్‌గా ఉంది మమ్మీ"అంది సోనీ టాక్సీ దిగగానే. మిరి యాలాప్ గేటు తీసుకు ఎదురు వచ్చాడు.

"ఇతనెవరూ"

మిరియాలాప్..."

"మిరియాలా?"

"అవునండీ..."

"ఏవీ! మనం కూరల్లో, చారులో వాడు తాం అవేనా ?"

"అవేనండి."

"ఓహో ! ఊ - అవేమిటి ?''

"అవి రావండి - మిరియాలు రావు."

"ఇత నేమిటీ ?"

"మా అత్తయ్యాకి సెక్రటరీ అండీ."

"సెక్రటరీయా ?"

"ఖచ్చితంగా కాదనుకోండి ! అలాంటి వాడు."

"ఓహో !"

సూట్‌కేస్ తీసుకొని వాళ్ళని మేడమీద గదిలో దించాడు చిరంజీవి. తను స్నానం చేసి బట్టలు వేసుకొంటూండగా గేటు దగ్గర కాలింగ్ బెల్ వినిపించింది. పరు గుతో వెళ్ళి గేటు తీశాడు.

బయట రిక్షా ఆగి ఉంది. ఓ పెద్దమనిషి తెల్లని లాల్చీ పైజమాతో కళ్ళజోడుపెట్టు కొని నుంచుని ఉన్నాడు.

"రాధారాణి ఇల్లు ఇదేనండి."

"సూట్‌కేస్ లోపలకు తేవోయ్!" రిక్షా వాడికి పురమాయించి లోపల కొచ్చాడతను.

"ఆమె ఇంట్లో లేరండీ!" అతనికంటె ముందు పరిగెత్తి గడప కడ్డంగా నుంచుని అన్నాడు చిరంజీవి.

"మరేం ఫర్లేదు."

రిక్షావాడు సూట్‌కేస్ హాల్లోపెట్టేసి డబ్బులు తీసుకొని వెళ్ళిపోయాడు.

"మీరూ'' అంటూ నసిగాడు చిరంజీవి.

"నా సంగతరువాత చెప్తాగానీ -నువ్వె వరివో ముందు చెప్పు."

అతని దబాయింపుకి అదిరిపడ్డాడు చిరం జీవి. చూస్తొంటే చాలా చనువుగల చుట్ట రికం లాగానేఉంది. పైగా వేషం చూస్తోంటే సినిమా హీరోలా గున్నాడు.

"రాధారాణి మా అత్తయ్యండీ!"

"అంటే?"

"నేనావిడ మేనల్లుడినండీ?"

"అంటే?"

"నేనేం చెప్తే మీరు 'అంటే?' అనడం మానేస్తారు?"

"ఆవిడకు నువ్వెందుకు మేనల్లుడివో— మిగతా జనమందరూ ఎందుక్కాదో చెప్తే" చిరంజీవికి నవ్వు వచ్చింది.

శ్రీనివాస టైప్ ఫౌండ్రి
ప్రింటింగ్ టైపులు తయారీదారులు
గోపువారి వీధి, గోపాలరెడ్డి రోడ్, విజయవాడ-2 ఫోను : 74784

"అదా! మానాన్నగారు రాధారాణికి వరుసకు అన్నయ్య అవుతాడండీ."

"అంటే?"

"ఇదన్యాయం! మన అగ్రిమెంట్ ప్రకారం మీరు మళ్ళీ 'అంటే' అనగూడదు."

"నేననేదీ - నువ్ ప్రాణేశ్వర్రావ్ కొడుకువా?"

"ఏమాత్రం అనుమానం లేకుండా"

"ఓరినీ - నేను నీకు మామయ్య నవుతానోయ్!"

"చాలా కష్టమనుకొంటానండీ ఇలా అకస్మాత్తుగా అవడం.."

"ఓరినీ - అవుతానంటే ఇప్పుడవుదామని కాదోయ్! నేను ఒరిజనల్‌గా నీమామయ్యనే."

"ఎలా?"

"మామూలుగానే! కుఱ్ఱ వెధవ్వి నీకు గుర్తుండుండదు. నువ్వు నిక్కర్లతో నోట్లో వేలేసుకు తిరిగేప్పుడు చూశాను."

"అలాగా....?"

"అవును! నా గురించి నువ్వు వినే ఉండాలి. మనవాళ్ళందరిలోనూ నేనే చాలా పెద్ద రికార్డు స్థాపించానులే–"

"మీ పేరు?"

"అరుణారావు..."

"అరుణారావంటే మీరా"

"లేకపోతే నువ్వా?"

"భలేవారే! మీరెక్కడో నాటకాలాడుతున్నారని అన్నారు!"

"చచ్చినట్లు అంటారు. నిజమయిం తరువాత ఎవడికోసం అనరు?"

"మరి..."

"అదంతా ఓ పేద్ద - మరీ పెద్దది కాదనుకో - ఓ మోస్తరు సైజు కథ అల్లుడూ!"

"ఇప్పుడు చెప్తున్నారా?"

"ఎందుకూ?"

"పారిపోదామనీ..."

"అలాగయితే చెప్పనులే - ఓ సారిలాగే ఓ చోట నాటకమేస్తున్నాం..,"

"ముందు స్నానం వగయిరా కానీండి.., ఆకలేస్తుందేమో..."

చొరవగా సూట్‌కేస్ అందుకుని తన గది నానుకున్న గదిలో ఉంచాడు చిరంజీవి. అందరూ భోజనాలు ముగించేసరికి రాత్రి తొమ్మిదయిపోయింది. బయట అప్పుడే కారు హారన్ వినిపించింది. వంటవాడు పరిగెత్తుకుంటూ వెళ్ళి తలుపుతీశాడు. కారు గారేజ్‌లో పెట్టి సరాసరి చిరంజీవి గదిలో కొచ్చింది రాధారాణి.

"చిరంజీవీ!"

"ఏమత్తయ్యా?"

"రాంబాయి వాళ్ళొచ్చారా?"

"పూర్తిగా వచ్చేశారు..."

"భోజనం చేశారా?"

"గంటనుంచి ఇంకా చేస్తూనే ఉన్నారు"

"సరే."

సరాసరి వంటింట్లోకి నడిచిందామె.

"హల్లో రాంబాయి!"

"వచ్చేశామమ్మాయ్ మీ ఇంటికి. డెలిగేట్స్‌లో నేనే మొదటిదాన్ననుకుంటాను!"

"అవును- మనకు వేరే వ్యవహారం కూడా ఉందిగా, అందుకని ముందుగా రమ్మనమని వ్రాశాను."

"అవునవును...."

"సోనీ - చాలా మారిపోయిందే ?"

"అవును. తెగమారిపోయిందట - ఇంకెవరో కూడా అన్నారు ?"

"ఎవరూ ?"

"ఎవరో మనవాళ్ళే"

"సరే అన్నీ మాట్లాడదాం ! నేను బట్టలు మార్చుకొంటాను."

రాధారాణి బాగ్ ఊపుకొంటూ తన గదిలో ప్రవేశించింది. లోపల లైటు వెలుగుతూండటం చూసి 'ఎవరున్నారబ్బా' అనుకొంటూ చుట్టూ చూసింది. చూసి అలాగే నిశ్చేష్టురాలయి నిలబడిపోయింది.

"నువ్వా ?" అంది కొద్ది క్షణాలాగి.

"ఖచ్చితంగా నేనే." నవ్వుతూ అన్నాడు అరుణారావు.

అప్పటికీ ఇప్పటికీ ఇద్దరిలోనూ చాలా మార్పు లొచ్చినయి. ఆమెలో అదివరకటి చలాకీతనం - చిలిపితనం లేవు. యవ్వనపు ఛాయలు తగ్గినయి. బలిసిన గుర్రంలా లావయింది. మనిషి ఇంకొంచెం తెల్లబడింది. అరుణారావులో కూడా కొద్ది మార్పులు గమనించింది రాధారాణి.

మనిషి కొద్దిగా లావయినా అదంతగా కనిపించటంలేదు. కళ్ళకింద నల్లని చారలేర్పడినయి. తలలో అక్కడక్కడ తెల్ల వెంట్రుకలు తొంగి చూస్తున్నయి. అయితే అతని నవ్వులో జీవం మాత్రం ఎప్పటిలాగానే ఉంది.

"ఇన్నేళ్ళ తరువాతా?" అంది రాధారాణి సోఫాలో కూలబడుతూ.

"అవును! ఇప్పుడు తిక్క కుదిరింది."

# ఉదయానికి ఉరి

ఉదయం నిన్నురితీస్తారని తెలుసు—ఆ
ఉదయాన్నే ఉరి తీస్తారని తెలుసు
కాంతి పచ్చి నెత్తురులా గడ్డకట్టునని తెలుసు
కాలం క్షణకాలం స్తంభించిపోవునని తెలుసు.

న్యాయాన్నే శవంలాగ విసిరేస్తారని తెలుసు
ధర్మాన్నే చితిలోపల తగలేస్తారని తెలుసు
నీ నాదం జలధరాల నిండిపోవునని తెలుసు
నీ క్రోధం సాగరాల పొంగిపొరలునని తెలుసు

నీ చూపులు జ్యోతులుగా నీ శ్వాసలు ఝంఝలుగా
నీ స్మృతి జన సంస్కృతిగా నిలిచిపోవునని తెలుసు.
అన్ని తెలిసి నిన్ను చూడవచ్చినాను
ఆశలేవో కడకొంగున తెచ్చినాను.

చెరలోపల కటకటాల తెరలోపల ప్రజ్వలించు
ప్రళయాగ్నిని చుంబించగ పరుగుతీసి వచ్చినాను.
“ఎవరు నీవు ఎవరు నేను ఏమిటీ ఈ ప్రేలాపన”
అనుకొంటివా? పిచ్చివాని ననుకొంటివా? నిజమే మరి
చీకటి కోటలపై తెగబ్రాకి నీవు కొనకొమ్మల
ఎర్రని వెలుతురు జెండా ఎగరేసిన వార్తలు విని
“ఇదుగో ఈ లోయలోనే కదలినదా పెబ్బులి” అని
అనుకోగా విని ఆ మట్టిని కన్నుల కద్దుకొని

మానవుల నెత్తురు పీల్చే మనుషుల గోరీకెత్తిపాటున
పెనువిప్లవ పిడుగై మండిన సంగతి తెలుసుకొనే
వచ్చారని ఆ జ్వాలకు సంకెళ్ళు బిగించి ఇచట
బంధించిన దుర్వార్తను పత్రికలో చదువుకొని

ఎంతగ విలపించినానొ — ఏమని పలవించినానొ ?
ఎన్ని రాత్రులను రగిలే కన్నుల వెలిగించినానొ ?
నిదుర రాక నీ ధ్యానం వదలలేక నినుచూడని
బ్రతుకెందుకనే భావన ప్రశ్నించగ వచ్చినాను.

ఇది నా ఉన్మాదమైతే ఈ జన్మే తీరనీ
ఇది ఆశావాదమైతే ఇటులే కొనసాగనీ
ఎప్పుడూ నీవు అదలాగే స్మృతిలోనా అడుగుడవే
పొద్దు పొడుపులోని నిత్య పునర్జీవనుడవే
కాని ఒక కోరిక నాలోన మిణుకు మంటున్నది
కాదంటే నా ప్రాణం గాలిపాలు కానున్నది
నీ చేతులు రెండూ ఇటుసాచి ముడివేయుము నా
గళమును; నే నదియే మంగళ సూత్రముగా నెంచెద
ఒక్కమారు ఏదీ నీ వొక్కమారు ననుపిలువుము
మనసారగ: అదే వేదమంత్రముగా భావించెద
బ్రతికినంత కాలము నీ స్మృతిలో నేనుండిపోదు
ఉదయ సూర్యబింబము నా నుదుటిపైన దిద్దుకొందు.

—డాక్టర్ సి. నారాయణరెడ్డి

---

“ఓహో.”

“నువ్విలా “ఓహో” అనకు. ఇప్పటికే నా గుండె చేస్తేసిన తప్పుకి పగల్డానికి తయారుగా ఉంది.”

“అయితే నేనేం చేయను?”

“ఏమైనా చేయి - నన్ను నీ ఒళ్ళోకి లాక్కో.”

“ఒళ్ళోకా?”

“గుండెలమీద కయినా ఫరవాలేదు.”

“అదేం కుదరదు.”

“పోనీ ఇంత విషం ఇవ్వు.”

“విషమా?”

“ఎండ్రిన్ అయినాసరే - ఏదో ఒకటి - నన్ను క్షమించ లేననుకుంటే నువ్వేదిచ్చినా నాకిష్టమే!” ఆమె కళ్ళల్లోకి సూటిగా చూస్తూ అన్నాడతను. రాధారాణి తలదించుకొంది. జవాబివ్వలేదు. ఆమె మనసంతా జరిగిన పాత కథలను పైకి లాగటంలో నిమగ్నమయిపోయింది.

“నా కళ్ళలోకి చూసి చెప్పు రాధా! మనం ఒకటి కాకూడదా?...నన్ను క్షమించలేవా?”

ఆమె మనసు మెత్తబడిపోతున్నట్లు అనుమానమొచ్చిందామెకి. ఇంకా సేపు అతనలా బ్రతిమాలుతూ ఉంటే తను ఖచ్చితంగా అతన్ని కితొక్కి క్షమించెయ్యడానికి తయారుగా ఉంది కాని... మోడువారిపోయిన తన జీవితానికి ఇప్పుడు చిగురు వస్తుందా? తన మనసుని లాక్కొని అయస్కాంతంలా ఆకర్షించి - మారువలే పండా వేసి — తన దారిని తనను వొదిలేసి ఇన్నేళ్ళు ఎక్కడో తిరిగి - ఇప్పు డొచ్చి అడిగినంత మాత్రాన తక్షణం క్షమించేయాలా? ఇదేం తెలుగు సినిమానా? కాదే! కనీసం తెలుగు నాటకం కూడా కాదు..

“మాట్లాడవేం రాధా!” అరుణారావు కళ్ళవెంబడి నీళ్ళు తిరిగినయి.

“నీకో నమస్కారం చేస్తాను బావా! ప్లీజ్! జరిగిందంతా మర్చిపో! మనమధ్య అదివరకటి పరిచయాన్ని మర్చిపోదాం!..” అలా అంటూంటే ఆమె గొంతు వణికింది.

“ఇంతేనా రాధా!”

“అంతే”

“నీ మనసు మారదా?”

“కొంచెం కూడా.”

“నా పాపానికి తీవ్రమయిన శిక్ష విధిస్తున్నావే రాధా!”

లేచి నుంచుని అన్నాడతను.

"ప్లీజ్! ఇప్పుడింకేమీ మాట్లాడకు" అంది రాధారాణి.

అతను బయటకినడిచి తనగది చేరుకొని మంచం మీద ఒరిగిపోయాడు.

* * *

"ఎక్కడ లేని దబ్బా వెధవ సిగరెట్లకే అయిపోతోంది" అన్నాడు మిరియాల్రావ్ చిరంజీవిగదిలోకొస్తూ. అప్పటికి రాత్రి పద కొండవుతోంది.

"ఇంతసేపూ ఎక్కడ తిరుగుతున్నావ్ ? అడిగాడు చిరంజీవి.

"లోటస్ క్లబ్ డెలిగేట్స్ మీటింగ్‌కదా. ఆ పన్లమీద తీరికుండి చావడంలేదు. అన్నట్లు మనం చెప్పినప్లానెలా జరిగిందీ?"

"ఏ మాత్రం బెడిసిపోకుండా సక్సెస్ అయింది."

"నిజంగానా ?"

"ఇంకా అనుమానమేముంది గురూ !" ఇందాక భోజనాల గది దగ్గర అఖిల నావేపు ఎలా చూసిందో గమనించలా ?"

"చూశాను ఏదో వస్తువు వెతుకుతున్నట్లు చూస్తోంది"

"వెతుకున్నట్లా ?"

"అవును బహుశా మనసు పోగొట్టుకొ సుంటుంది."

"నిజమేనంటావా ?"

"ఖచ్చితంగానూ ! ఆఫీసర్‌ని అంద మయిన గుమాస్తా ఎదుర్తిరిగి చడామడా తిడుతుంటే ఏ అఖిల ప్రేమించకుండా ఉంటుంది ? వాళ్ళ అమ్మమ్మయినా సరే, ప్రేమించాల్సిందే –"

"అమ్మమ్మా" ఏడుపు మొఖంతో అన్నాడు చిరంజీవి.

"అమ్మమ్మంటే- నిజంగా కాదనుకో"

"మరి మిగతా భాగమేమిటి మన ప్లాన్లో?"

"మిగతాదా?"

'అవును!'

"ఏమిటదీ?"

'అదే నా ప్రేమ గొడవ అఖిలకెలా తెలియచేయడం?"

'దానిదేముంది - సాయంత్రం ఆ అమ్మాయి గులాబీ చెట్ల దగ్గర కాసేపు కూర్చుంటుందిగదా ప్రతీరోజూ?"

"అవునవును."

'రేపు నిన్నక్కడ చూసి ఆశ్చర్యపడు తుంది?"

"నన్నా?"

"అవును?"

"ఎలా చూస్తుంది? నేనింట్లోఉంటాగా!"

"ఉండవ్!" అక్కడే ఉంటావ్!"

"అంటే ఆ సమయానికి నేనక్కడ ఉండాలన్న మాట..."

"ఎవరికోసం? వచ్చినట్లుండాలి..."

"ఉంటే?"

"ఆవిడ నిన్ను చూస్తుంది..."

"నేనూ ఆ అమ్మాయిని చూస్తాను..,"

"అవును, చూసి పలకరిస్తావుగదా!"

"హలో-" అంటాను.

"హలో" అంటానంటావా?"

"అవును. ఏం? బావుండలేదా?"

"ఇంకేమేనా అనకూడదూ?"

"ఓహో..." అననా?

"మరీ జట్కా తోలేవాడు అన్నట్లుం టుంది,"

"మరే మనమూ?"

"హాయ్.. అను.."

"ఏమిటదీ."

"హాయ్..!"

"అంటే ?"

"పలకరించటానికి లేటెస్టు పదం."

"లేటెస్టా ?"

"అవును నిన్న సాయంత్రమే మొదల యింది అమెరికాలో."

"సరే - హాయ్ అంటాను. తర్వాత."

"ఆ అమ్మాయిని కూర్చోమనాలి. కూర్చున్న తరువాత వాతావరణం గురించి రెండు ముక్కలు మాట్లాడాలి."

"ఉదాహరణకి ?"

"సూర్యాస్తమయం అద్భుతంగా ఉందనో, దూరంగా పక్షులు ఇళ్ళకుపోతూం డటం ఎంత బాగుందనో –"

"ఓహో – తర్వాత ?"

"ఆమె డ్రస్ ఎంత అందంగా ఉందో చెప్పు!"

"అందంగా లేకపోయినా సరే!"

"పరమ దరిద్రంగా ఉన్నా సరే."

"అలాగే."

"తర్వాత అసల్సంగతి చెప్పేయాలి."

"కొంచెం వణుకొస్తోందోయ్ అక్కడి కొచ్చేసరికి."

"మరీ మంచిది. నీ గొంతుకు మామూ లుగా అయితే చాలా ఛండాలంగా ఉంటుంది. వణుకుతున్నప్పుడే మంచిది.బాగుంటుంది."

"ఆ అమ్మాయి ఏమీ అనదా?"

"పల్లెత్తు మాటకూడా అనదు. పైగా ఇవాళ ఆఫీసులో నువ్‌చేసిన ట్రిక్‌తో నీమీద చాలా మంచి అభిప్రాయం ఏర్పడిపోయుం టుంది."

"అవును."

"నువ్వేం చెప్పినా కాదన్లేదు."

"అవునా?"

"అసలు నువ్వు "ప్రేమ" అనగానే ఎగిరి నీ మీదకు దూకుతుంది!"

"ఎందుకూ?"

"కౌగలించుకోటానికి."

అయిదు నిమిషాలు ఆ కౌగిలి తాలూకూ ఆనందంలో మునిగిపోయాడు చిరంజీవి.

"అన్నట్లు – రేపు సింహాద్రి ఫారిన్ బుల్లోడి వేషంలో మనింటి కొస్తున్నాడు."

"అవును-చెప్పాడు. కానీ ఎలా?

"మామూలుగానే - నిన్న క్లబ్‌కి టెలి గ్రాం వచ్చింది వాళ్ళ పెద్దమ్మ దగ్గర్నుంచీ- వాళ్ళబ్బాయి అనుకొన్న దానికంటే నాల్రో జులు ఆలస్యంగా వస్తున్నాడనీ - అంచేత జయలక్ష్మిని చూడ్డానికికూడా నాల్గు రోజులు ఆలస్యమవుతుందనీ - ఆ టెలిగ్రాం నేను రాధారాణిగారికి చూపించకుండా దాచేశాను"

"అంటే అతను ప్రోగ్రాం ప్రకారం రేపే వస్తున్నాడని అత్తయ్యా అనుకొంటుం దన్న మాట.."

"అన్నమాటేమిటి? నాకిందాకేచెప్పింది. రేపు ఇంటి దగ్గరేఉండి రిసీవ్‌చేసుకోమని."

"మరి నాల్రోజుల తర్వాత అతనొస్తే?

"రేపటి సంగతి ఇవాళ ఆలోచించటం అవివేకుల లక్షణమని ఎవరో అన్నారు."

"ఎవరబ్బా?"

"నువ్వే అన్నావ్ పదిరోజుల క్రితం."

"కరెక్టు!... ఇదిలా ఉండగా నీకో శుభ వార్త."

"ఏమిటది?"

"రాంబాయిగారూ వాళ్ళమ్మాయి సోనీ వచ్చిన కారణమేమిటో తెలుసా?"

"ఏసరంత కూడా తెలీదు."

"నాల్రోజుల్లో జరగనున్న ఆల్ ఆంధ్ర ప్రదేశ్ లోటస్ లేడీస్ క్లబ్ ఎలక్షన్లలో రాధారాణి జాయింట్ సెక్రటరీగా పోటీ చేస్తోంది. ఆమెని రాంబాయి బలపరచాలి"

"వరిస్తే."

"వరిస్తే- నిన్ను సోనీకిచ్చి పెళ్ళిచేయ డానికి మీ అత్తయ్యా ఒప్పుకుంటుంది..."

"అంటే"

"అంటేనీకూ,సోనీకీ మధ్య! ప్రేమలాంటి

పదార్థం ఉత్పత్తి అవాలని రాధారాణి ప్లాన్ వేసింది. ఆ ప్లాన్ ప్రకారం రేపట్నుంచీ, నాలుగురోజులు నువ్వూసోనీకార్లో ఊరంతా తిరగాలి. సోనీకి ఈ చుట్టుపక్కలున్న విశేషాలన్నీ నువ్వు రన్నింగ్ కామెంటరీతో చూపించాలి.''

"ఓరి దేముడోయ్ ఇప్పుడు నాకేం దారి.''

"జిరాక్టు బ్రివ్వ్రట్కాన్సూ."

''ఏమిటది?'' ఆశ్చర్యంగా అడిగాడు చిరంజీవి.

"ఏది ?''

"నువ్వన్నది !"

"అదో మాట - ఏ లాంగ్వేజి ఏదో ఇంకా ఎవ్వరూ కనుక్కోలేదు."

"దానర్థం ఏమిటి ?"

"అదికూడా తెలీదు - రెండు మూడు కొంపలెలా మునిగినప్పుడు వాడతారు."

"ఎవరు ?"

"అదికూడా తెలీదు."

"ఏమిటదీ ?

"జిర్టాక్టు బ్రివ్వెట్రట్కాన్సూ."

"ఈ కాగితం మీద రాసియ్యి."

రాసిచ్చాడు మిరియాల్రావ్. "అయితే ఇప్పుడేం చెయ్యటం ?" అడిగాడు చిరంజీవి. అడిగి తలెత్తి చూసేసరికి గదిలో ఎవ్వరూ కనిపించలేదు.

ఆ రాత్రంతా ఏవో పీడకలలొస్తూనే ఉన్నాయి.

అర్ధరాత్రి ఎవరో ఏడుస్తున్నట్లు వినిపించింది శబ్దం. లేచి తలుపు తీసుకొని బయటి కొచ్చాడు చిరంజీవి. అదే సమయానికి మిరియాల్రావ్‌కూడా ఆ శబ్దంవిని టార్చిలైట్ తీసుకొచ్చాడు!

"ఏమిటది? ఎవరయినా ఏడుస్తున్నారా?" అడిగాడు చిరంజీవి.

"అలాగే ఉంది. తోటలోంచి వస్తోంది శబ్దం."

"ఎవరై ఉంటారు?"

"అదే అర్థం కావటం లేదు. అర్ధరాత్రి కామినీ దయ్యాలు ఏడుస్తూంటాయట.

"ఎందుకు?"

"ఊరికే! యాక్షన్. మనం దగ్గరకెళ్ళి "ఎందుకమ్మా ఏడుస్తున్నావ్" అనడగుతాం కదా! వెంటనే అది ఇసింటా నవ్వి సిగ్గుపడి, పోజు కొట్టి, పైట జార్చి.

"అయ్ లవ్ యూ" అంటుందిట..."

"దానికి ఇంగ్లీష్ వచ్చా?"

"ఒకసారి సోంబాబు అనే కాలేజి కుర్రాడిలాగే దాన్ని నీ కింగ్లీషొచ్చా?" అనడిగాట్ట. ఆపళాన్న వాడినక్కడే కూర్చోబెట్టి ట్వెల్త్ నైటూ, హామ్లెట్టూ - మాక్‌బెత్తూ- ఎలిజబెత్తూ అన్నీ చదివి ఎక్స్‌ప్లైన్ చేసిందట ఇంగ్లీష్‌లో... మర్నాడా సోంబాబు కాలేజికెళ్ళి తన క్లాసు వాళ్ళందరికీ ఈ సంగతి చెప్పాట్ట - దాంతో అందరూ కాలేజిఎగ్గొట్టి అక్కడికే పాఠాలు చెప్పించుకో డానికి వెళ్ళటం మొదలెట్టారట -''

"తరవాతే మయిందీ?"

"ఒకరోజు వాళ్ల మామూలుగా వెళ్ళేసరికి అది కనిపించలేదుట..."

"ఏమయిపోయిందీ ?"

"వాళ్ళల్లోనే ఓ కుర్రాడు లవ్ చేసి దాన్ని ఎక్కడికో లేవదీసుకుపోయాడట."

"ఇప్పుడిదీ అదే బాపతంటావా ?''

"అయుండొచ్చు. చూద్దాం పద."

ఇద్దరూ తలుపు తీసుకొని పెరట్లోకి నడిచారు. వెన్నెల మసగ్గా ఉంది. స్పష్టంగా వినిపిస్తోంది గొంతు ఇప్పుడు.

"ఇదేదో మగ కామినీ పిశాచం అనుకొంటాను - గొంతు అలానే ఉంది" అన్నాడు చిరంజీవి.దగ్గరగా వెళ్ళారు వాళ్లు. ఠక్కున గొంతు ఆగిపోయింది. ఓ ఆకారం చెట్ల మధ్య సిమెంటు బెంచీ మీద నుంచి లేచి నుంచుంది. టార్చిలైట్ ఆ ఆకారం మొఖం మీద వేశాడు మిరియాల్రావ్.

"హారి అరుణారావుగారు." అన్నాడు చిరంజీవి.

"ఏమిటి ?'' అన్నాడు అరుణారావు గాభరాగా.

"ఎందు కేడుస్తున్నారు. మీ గొంతు విని వచ్చాం." అన్నాడు చిరంజీవి ఆశ్చర్యంగా.

"ఏడుపా ?" ఆశ్చర్యంగా అడిగాడు అరుణారావు "నేను ఏడవటం లేదే ?"

"మరి మీరు చేస్తున్న ప్రక్రియ ఏమిటి?"

"పాడుతున్నాను! కొంచెం మనసు బాగోక."

"మనసు బాగుండలేదా?"

"బాగా దెబ్బతినేసింది."

"ప్చ్."

"అవును-ప్చ్."

"ఇలా బాగోని స్థితిలో ఎంతసేపుంటుంది మీ మనసు?"

"ఎందుకు?''

"మరేమీలేదు. కాసేపు నిద్ర పోదామని ఉంది మా ఇద్దరికీ!"

అరుణారావు బాధగా నవ్వాడు.

"ఇంతకూ మీ బాధ ఏమిటీ?."


''అదో పెద్ద ప్రేమకథ!."

"వెరీ బాడ్."

"బహుశా పాతది గుర్తొచ్చిందనుకొంటాను." అన్నాడు మిరియాల్రావ్.

"అవును. నాకేం చేయడానికీ తోచటం లేదు."

"ఇలా ఏడవడం - ఐమీన్ - పాడటం తప్ప ఇంకేం చేసినా ఫరవాలేదండీ."






"అంతే నంటావా?"

"అవునండీ! బెస్ట్ థింగేమిటంటే బ్రహ్మాండంగా నిద్రపోవటం."

ఉదయంలేచి చిరంజీవి ఆఫీస్‌కి తయారవబోతూండగా జయలక్ష్మి అతని గదిలోకొచ్చింది.

"బావా!"

"ఏమిటి?"

"పెద్దమ్మ పిలుస్తోంది"

"ఎందుకో తెలుసా?"

"తెలుసు"

"ఎందుకూ?"

"నేను చెప్పను," అనేసి నవ్వుతూ వెళ్ళిపోయింది.

అత్తయ్య గదిలోకి నడిచాడు చిరంజీవి. ఏదో రాసుకొంటోందల్లా ఆపి తలెత్తి అతని వంక చూసింది రాధారాణి. పెళ్ళికూతురిలా సిగ్గుపడ్డాడు చిరంజీవి.

"చిరంజీవీ!"

"ఏమత్తయ్యా!"

"ఇవాళ జయలక్ష్మిని చూడటానికి రణధీర్ - ఫారిన్ రిటర్న్‌డ్ - వాళ్ళ పెద్దమ్మ రాజమండ్రినుంచి వస్తున్నారు."

"ఏ రాజమండ్రి అత్త."

నేన్చెప్పేదివిను. పిచ్చి ప్రశ్నలువేయకు. వాళ్ళు మనింట్లో నాలుగురోజులపాటు ఉంటారు.. జాగ్రత్తగా వాళ్ళకొకావల్సినవన్నీ చూడు.."

"అలాగే నత్తయ్యా!"

"నువ్ సోనీని చూశావుగదా!"

"చూశానత్తయ్యా..."

"ఎలా వుందా అమ్మాయ్?"

"అచ్చం ఆడపిల్లలా ఉంది.."

'నేనడిగేది అదికాదు. నీకు నచ్చిందా?'

'నాకు నచ్చడమెందుకు?'

'అడిగిన్దానికి సమాధానం చెప్పు అంతే.'

చిరంజీవికి జ్వరం వచ్చినట్లయింది. ఈ సోనీ పీడ ఎలా వదిలించుకోవాలో బొత్తిగా తెలీడంలేదు. తెలివిగా వ్యవహరించకపోతే సోనీని తనకి అంటగట్టేసేట్లున్నారు.

"నచ్చ లేదు..!"

"నచ్చలేదా?"

"కొంచెం కూడా,"

"ఎందుకని?"

"ఏమో..."

"కారణముండాలిగా?"

"ఉండే ఉంటుంది."

"ఏమిటది?"

"ఇది - అని తెలీదు."

"చిరంజీవీ!

"ఊ!."

"ఇంకా కుర్రవేషాలు పోలేదు నీవి!."

"... .,. ... ..."

"అలా తొందరపడ్డావంటే ఎదుర్దెబ్బలు తగుల్తాయి. నువ్వూ సోనీ ఈ నాలుగు రోజులూ తిరగండి. ఆ తరువాత ఆ అమ్మాయి నచ్చిందీ లేందీ నాతో చెప్పు- అన్నట్లు ఇవాళ్టి నుంచీ నువ్వు ఆఫీస్ వెళ్ళనవసరంలేదు..."

"ఎందుకు?"

"లీవ్ ఇవ్వమని మీ మేనేజరుతో చెప్తానులే."

"సరే."

"ఈ నాలుగు రోజులు మాత్రం."

"నేనూ సోనీ అర్థం చేసుకోడానికి ప్రయత్నించాలి."

"వెరీగుడ్! ఇంక వెళ్ళు."

బుర్ర తిరిగిపోతున్నట్లనిపించింది చిరంజీవికి. పరుగెత్తుకొంటూ తన గదిలోకెళ్ళి తలుపేసుకొని దేముడి ఫొటోముందు నుంచుని "దేముడూ! అఖిలను నాకు దూరంచేయకు. పనితొందర్లో మర్చిపోయేవ్ సుమా! అన్యాయమైపోతాను. అమాయకుణ్ణి" అంటూ అరడజనుసార్లు అనుకొన్నాడు, ఏడోసారి అనుకోబోతూండగా తలుపులు దభేలును తెరుచుకొన్నాయి.

మిరియాల్రావ్ హడావుడిగా వచ్చాడు లోపలకు.

"పదండి గురూగారూ! ఫారిన్ రణధీర్ గారొచ్చేశారు...."

మిరియాల్రావ్‌తోపాటు చిరంజీవి కూడా గేటు దగ్గరకు పరుగెత్తాడు.

సింహాద్రి బ్రహ్మాండమయిన సూటులో ఠీవిగా టాక్సీ దిగి నుంచున్నాడు. చేతిలో 'పాన్ అమెరికా' ఎయిర్ బాగ్ ఉంది.

"మనవాడు నిజంగానే ఫారిన్నుంచి వచ్చినట్లున్నాడు ఈ డ్రస్‌లో!" అన్నాడు చిరంజీవి.

"అవును! ఇప్పుడు ఆ రణధీర్ గారొచ్చినా గాని మనవాణ్ణెవరూ అనుమానించరు,..."

"ఫస్ట్!...."

రాధారాణి నవ్వుతూ బయటికొచ్చింది.

"అయామ్ రణధీర్...." అన్నాడు సింహాద్రి చేయిచాస్తూ. చిరంజీవి, మిరియాల్రావ్ కరచాలనం చేశారు.

రాధారాణి నమస్కరించింది,

"పదండి, లోపలకు వెళ్దాం...."

సూట్‌కేసు అందుకొన్నాడు మిరియాల్రావ్.

అందరూ మేడమీద హాల్లోకెళ్ళారు.

"మీ పెద్దమ్మకూడా వస్తానన్నారే...." అంది రాధారాణి.

"అవును వద్దామనే అనుకొంది" గాభరాగా అన్నాడు సింహాద్రి.

"మరెందుకు రాలేదు."

"వీల్లేకపోయింది."

"ఎందుకని?"

సింహాద్రి గాభరాగా అటూ ఇటూ చూశాడు. మిరియాల్రావ్ కళ్ళు నములుత్తున్నాడు పై కప్పువంకచూస్తూ

"ఆవిడ చనిపోయింది."

"వాట్." అదిరిపడింది రాధారాణి. చిరంజీవి గుండెలు ఓ క్షణం కొట్టుకోవడం మానేసి మళ్ళా కొట్టుకోవడం మొదలుపెట్టినాయి. మిరియాల్రావ్ తల చేత్తో పట్టుకొన్నాడు.

"అవును నిన్న పొద్దున్న" తిరిగి అన్నాడు సింహాద్రి కంపిస్తున్న గొంతుకతో.

"జబ్బేమిటి?" ఆదుర్దాగా అడిగింది రాధారాణి.

"జబ్బేమీ లేదు."

"ఏమీ?"

"కొంచెంకూడాలేదు."

"మరెలా చనిపోయింది."

"మామూలుగా."

"అరె పాపం."

"అవును! చనిపోతూ ఆఖరిసారిగానన్ను దగ్గరకు పిలచి కావలించుకొని ఏడ్చింది!"

"ఎందుకూ?"

"ఏమో."

"పాపం."

"చాలా పాపం! తరువాతేమో వెంటనే ఇక్కడికొచ్చి అమ్మాయిని చూసి పెళ్ళిచేసుకోమని అడిగింది."

"మీరే మన్నారూ?"

"నే నింతవరకూ మా పెద్దమ్మమాట ఎప్పుడూ కాదనలేదు."

"వెరీగుడ్. వెరీగుడ్." సంతోషంగా కన్నీళ్ళు తుడుచుకొంది రాధారాణి.

"అచ్చం మా పెద్దమ్మ కూడా ఇలాగే అంది!" కన్నీళ్ళు రుమాలుతో తుడుచుకొన్నాడు సింహాద్రి.

మిరియాల్రావ్ ఒక్క దూకు దూకి సింహాద్రి కన్నీళ్ళు తన రుమాలుతో తుడిచాడు.

"ఏడవకండి సార్! ఇలాంటి కష్టాలందరికి వస్తుంటాయి" అన్నాడు.

"మా పెద్దమ్మకూడా ఒకసారి ఇలాగే చనిపోయింది. నే నప్పుడు ఏడవలేదు అస్సలు."

"నిజంగా?" అడిగాడు సింహాద్రి.

"ఒట్టు-" ఒట్టు వేయబోయాడు మిరియాల్రావ్.

"మీరు కాసేపు విశ్రాంతి తీసుకోండి" అన్నాడు చిరంజీవి.

"అవునవును విశ్రాంతి కావాలి" అన్నాడు సింహాద్రి. అతనికి పూర్తిగా చెమటలు పట్టేసినయి.

వంటవాడు ట్రేలో బిస్కెట్లూ, కాఫీ పాట్ తీసుకొచ్చాడు.

చిరంజీవి, మిరియాల్రావ్ మేడ దిగారు.

"పీడా పతి వెదవ!" అన్నాడు చిరంజీవి.

"ఇంటర్నేషనల్ ఇడియట్" అన్నాడు మిరియాల్రావ్.

"పెద్దమ్మని ఛంపెయ్యటం ఎందుకిప్పుడూ?"

"నేషనల్ వేస్ట్—"

"అది సరేగాని–నిన్న నువ్ చెప్పిన విషయం నా ప్రాణంమీద కొచ్చేసింది."

"ఏమిటది?"

"సోనీ- రేప్రొద్దున్నే సోనీని కృష్ణా బారేజ్ దగ్గరకు తీసుకెళ్లాలంట...."

"ఎవరన్నారూ?"

"జయలక్ష్మి — సోనీ 'మాట్లాడుకొంటూంటే విన్నాను....'

"వెరీ గుడ్! బ్యూటీఫుల్ సీనరీ అది. నువ్వెప్పుడయినా బారేజ్ చూశావా?"

"లక్షసార్లు."

మళ్ళీ చూడు పర్లేదు. బ్రహ్మాండంగా వుంటుంది."

చిరంజీవి జేబులోనుంచి పది రూపాయల కాగితం తీసిచ్చాడు.

"గురూ! అన్యాయం చెయ్యకు. సోనిని వదిలించుకొనే మార్గం చెప్పు త్వరగా!"

"ఏమీ లేదు–బోనన్నది కాదంటమే."

"అంటే?"

"ఆ అమ్మాయి ద్వేషించే విషయాలు కొన్ని తీసుకొని వద్దన్నా వాటి గురించే మాట్లాడాలి."

"ఉదాహరణకి..."

"ఉదాహరణెందుకు – నిజంగానే జరిగిందిది- భవానీశంకర్ అని హైద్రాబాద్‌లో ఓ చాకులాంటి కుర్రాడుండేవాడు. ఆ కుర్రాడిని రీటా అనే పిల్ల 'లవ్' చేసింది. ఫోన్లే వత్తి లవ్వేగదాని ఆ పిల్లతో తెగ తిరిగాడు భవానీశంకర్. ఉన్నట్టుండి ఓ రోజు పెళ్ళి చేసుకోమంది. పెళ్ళంటే ఎవరికయినా ప్రాణంమీదికొస్తుంది గదా- అదీ అన్‌వాంటెడ్ గాళ్- అంచేత ఓ రోజు పదకొండు కుక్కల్ని తీసుకొని ఆ పిల్ల దగ్గర కెళ్ళాడు...."

"కుక్కలా?"

"కుక్కలంటే మళ్ళీ మామూలు కుక్కలు కాదు. జగజ్జెట్టీల్లాంటి కుక్కలు. వాటిని రీటాకు చూబించి నాకు కుక్కలంటే ప్రాణం" అన్జెప్పాడు.

"ఏమిటీ? ఇవన్నీ మీవేనా?" అంది రీటా అసహ్యంతో.

"మావేమిటి నీ తలకాయ! ఇవన్నీ నావి- మా నాన్నకి పదహారు- మా తాతకి ఎనిమిదీ- మా బాబాయికి ఇరవై ఆరూ వున్నాయి. భలే సర్దాగా వుంటుందిలే. వాటికి పోట్లాటలు వచ్చినప్పుడు. చూడాల్సిన సీనది. ఏది కుక్కో ఏది కాదో కూడా తెలియదు ఆ కాసేపూనూ! ఇల్లంతా- మన కాళ్ళసందునా, మనమీదా, పక్కింటివాళ్ళ మీదా- టేబుళ్ళకిందా- మంచాలమీదా- ఎక్కడ చూసినా భీషణ సంగ్రామం అన్నమాట."

ఇలా అతన్చెబుతుండగానే రీటా మూర్ఛపోయింది. ఆ అమ్మాయికి కుక్కలంటే సింహస్వప్నం. ఆ తరువాత శంకర్ని చూస్తేచాలు హండ్రెడ్ మీటర్స్ డాష్‌లో ఉన్నట్లు పరిగెడుతుంది. అంచేత అదీ సంగతి – ఇక నీ ఇష్టం. వస్తామరి. అవతల లోటస్ లేడీస్‌క్లబ్ పస్లు చాలా ఉండిపోయినయి. జెనరల్‌బాడీ మీటింగేమో దగ్గర కొచ్చేసింది. అన్నట్టు పది రూపాయలేవీ – సిగిరెట్లుకి డబ్బుల్లేవు బొత్తిగా."

"ఇచ్చానుగదా ఇంతకుముందు?"

"అవి నిన్నటి వాటికి. ఇవ్వాళ్టకి."

పది రూపాయలు మళ్ళీ తీసిచ్చాడు చిరంజీవి. అతనికిప్పుడు చాలా ధైర్యం వచ్చింది. సోనీని చాలా తేలిగ్గా వదిలించేసుకోవచ్చు.

అఖిల ఆరోజు ఆఫీస్‌నుంచి పావుగంట ఆలస్యంగా వచ్చింది. మేనేజరు హఠాత్తుగా రాత్రికి రాత్రే చాలా మారిపోయాడు. తప్పులున్నా లేకపోయినా తిట్టడం మానేశాడు. అందరినీ పేరుపెట్టి మర్యాదగా పిలవడం మొదలుపెట్టాడు. అతనిలోని మార్పుని చూసి ఆఫీసులో వాళ్ళందరూ టీపార్టీ చేసుకొని సంతోషం ఇంకా పట్టలేక కావలించుకొని భోరున ఏడ్చారు. ఆ ఏడుపు వింటూ కూర్చునేసరికి అఖిలకి పావుగంట ఆలస్యమయిపోయింది. రోజూ ఆఫీస్‌నుంచి రాగానే స్నానం వగయిరా ముగించేసి కాసేపు గులాబీ మొక్కలదగ్గర కూర్చొని గడపటం ఆమెకు అలవాటు.

ఆరోజూ అదే అలవాటుప్రకారం అక్కడికి నెమ్మదిగా నడుస్తూ వెళ్ళేసరికి 'హాయ్' అన్న శబ్దం వినిపించింది బెంచీల మధ్య నుంచి.

అదేమిటో ఆమె కర్థంగాలేదు. ఖంగారుగా చుట్టూ చూసింది.

చిరంజీవి చెట్ల గుబురు మధ్యగా కూర్చుని 'ఇహి' అంటూ నవ్వాడు.

"మీరా?" అంది అఖిల ఆశ్చర్యంగా.

"అవునండీ.మనసు బావుండక ఒంటిరిగా కూర్చున్నాను. అటు చూడండి ఆకాశం అంతా కుంకంలా ఎర్రగా అద్భుతంగా."

ఆమె కిల కిల నవ్వింది.

"మీకు కలర్ బ్లైండ్‌నెస్ ఉందనుకొంటాను. 'బ్లూ'గా వుంది అకాశం."

"హారి. ఇందాక ఎర్రగానే వుండాలి మరి. సీన్ మారినట్లుంది."

"ఇంతకూ అది చాలా బావుందికదూ?"

"అవును."

"కూర్చోండి నుంచునే వున్నారేం?"

"మీరు వంటరిగా వుండాలని వచ్చానన్నారుగదా?"

"అలాగనే అనుకొన్నానుగానీ - వెధవ వంటరితనం చూడండి-బోర్ కొట్టేసింది." అతని కొంచెం దూరంలో కూర్చుందామె.

"మీరు ఈ చీరలో చాలా అందంగా వున్నారు."

"థాంక్యూ..," చిన్నగా నవ్విందామె.

కొద్దిక్షణాలు ఏం మాట్లాడాలా అని ఆలోచించాడు చిరంజీవి.

"మీరివాళ ఆఫీసుకి రాలేదేం?" అడిగింది అఖిల.

"ఓ! అదా! ఫారిన్నుంచి రణధీవ్ వచ్చాడుగదా ఇవాళ-అదీగాక ఆ రాంబాయి వాళ్ళని ఊరంతా తిప్పి చూపించాలట రేపు...అంచేత ఈ నాలుగు రోజులూ సెలవు పెట్టేయమంది అత్తయ్య."

"మీరు మాత్రం చాలా ధైర్యం చేశారు నిన్న."

"లేపోతే ఎన్ని రోజులని సహిస్తాం...?"

"మీ దెబ్బతో మేనేజరు పూర్తిగా మారిపోయాడు తెల్సా? ఇవాళ మనవాళ్ళందరూ 'టీ పార్టీ' కూడా చేసుకొన్నారు..."

"మీర్రాకపోతే మిమ్మల్ని ఉద్యోగంలో నుంచి తీసేశారేమో అని భయంవేసింది..."

చిరంజీవికి బోలెడు సంతోషం కలిగింది. తనుద్యోగంకోసం అఖిల అంత భయపడిందంటే.

"ఏడ్చాడు. పీక పిసికెయ్యనూ వాడిదీ..." అన్నాడు గొప్పగా.

మళ్ళీ కాసేపు విషయం మాట్లాడదామని ప్రయత్నించేశాడు. కాళ్ళూ చేతులూ వణికినాయి- గుండె గంటకి వంద కిలోమీటర్ల స్పీడులో కొట్టుకోసాగింది.

"నేను.... మీతో..... మిమ్మల్ని...." అన్నాడు గాభరాగా.

అఖిల ఆశ్చర్యంగా అతనివంక చూసింది.

"మీకు వంట్లో బావుండలేదనుకొంటాను..." అంది.

"అవును! చలీ జ్వరంగా వుంది మధ్యాహ్నంనుంచీ..."

"ఓహో,..డాక్టర్ దగ్గర కెళ్ళాల్సింది..."

"వెళ్ళాను. రెండు ఇంజక్షన్లిచ్చాడు. రేపొద్దున కల్లా దుక్కలాగుంటానని చెప్పాడు..."

"ఓహో."

"పైగా మనసులో ఎవరి గురించయినా-


మీ అభిరుచులను స్వాతి గౌరవిస్తోంది!

నెల నెలా ఒక సరికొత్త నవలకోసం
కొత్తగా, నిండుగా వుండే కథలకోసం
సెలయేరులా గలగల పారే సీరియల్‌కోసం
కమ్మటి కబుర్లూ, కవ్వించే కార్టూన్లకోసం
"స్వాతి" వేదికగా నిలిచింది.



నవలల ధర ఎక్కువ, నవలతోపాటు
నాలుగు రుచులున్న స్వాతి వెల తక్కువ!

స్వాతి సచిత్ర మాసపత్రిక గవర్నరుపేట, విజయవాడ 520002

డిశెంబరు '74 సంచికనుంచి "స్వాతి" విడిప్రతి వెల రు. 3/—

త్వరలో యద్దనపూడి సులోచనారాణి సీరియల్ ప్రారంభం!



దిగులు బాధగాఉంటే అలా వస్తుందిట."

"అరె పాపం! మీరెవర్ని మనసులో ఉంచుకొన్నారో."

"నిజం చెప్పాలంటే. మిమ్మల్నే."

"ఆ!." అదిరిపడింది అఖిల.

చిరంజీవికి మళ్ళీ చలిజ్వరం పెద్ద ఎత్తున వచ్చింది.

"మిమ్మల్ని చాలా ఎక్కువగా ప్రేమిస్తున్నానండీ! — మీరు వచ్చినరోజు దగ్గర్నుంచే మీకీ విషయం చెప్పాలని ప్రయత్నిస్తున్నాను. కాని మీరే మనుకొంటారో నని."

అఖిల తలదించేసుకొని గడ్డిపోచలు తెంపసాగింది.

ఆమె మౌనం చిరంజీవికి జ్వరాన్ని పెంచేస్తోంది.

"మీకు. హ. మీ. ఇహి, నేను. కళగహ." అన్నాడు ఏదో చెప్పాలని ప్రయత్నించి పూర్తిగా విఫలమయిపోయాడు.

"ఊహు. వీల్లేదు." అందామె కొద్ది క్షణాలాగి.

"ఏమిటి వీల్లేంది?" ఏడుపుని ఆపు కొంటూ అన్నాడు చిరంజీవి.

"మా కులం. అసలే ఏమాత్రం గౌరవం లేనిది. — అదీగాక. మ ని ద్ద రి మ ధ్యా. కొండంత అంతస్తుల తేడాఉంది. నన్ను ఆదరించిన రాధారాణిగారికి నేను ద్రోహం చేయలేను ఇంకా."

"ఇది చాలు నేను ఊరేగింపుతో శ్మశా నాని కెళ్ళడానికి" కన్నీళ్ళు తుడుచుకొంటూ అన్నాడతను.

"అంత మాటనకండి !" జాలిగా అందామె.

"అంతకంటె పాడుమాట లంటాను. ఒళ్ళు మండిందంటే నిజంగానే సజీవ సమాధి అయిపోతాను. ఆ?" అన్నాడు చిరంజీవి రోషంగా.

"ప్లీజ్ ! నన్నర్థం చేసుకోండి. చేసి కాని మర్చిపోండి."

ఛ టు క్కు న అక్కడినుండి లేచి కళ్ళొత్తుకొంటూ వెళ్ళిపోయిందామె. ఆవిడని వెళ్ళిపోనిచ్చి భోరున ఏడ్చేశాడు చిరంజీవి. మొత్తం జీవితమంతా క్షణంలో నాశనమైపోయింది.

సరిగ్గా అదే సమయంలో సింహాద్రి గొంతు వినిపించింది.

"మీరు మరీ సిగ్గుపడితే ఎలా ? ఏదయినా మాట్లాడండి" అన్నాడతను.

"మీరే మాట్లాడండి." నవ్వుతూ అంది జయలక్ష్మి.

"ఫారిన్‌నుంచి వచ్చిన వాళ్ళనయితేగాని చేసుకోనన్నారా మీరూ ?"

"ఛీ నేనేం అలా అన్లేదు. పెద్దమ్మ అలా అనుకొంది."

"అయితే మీ కెవరయినా ఫర్లేదన్న మాట."

"ఎవరైతేనేం ! మనసులు కలవడం ముఖ్యం."

"అబ్బ—భలేగా ఉందే. అచ్చం నా అభిప్రాయంకూడా అదే."

"ఓరి దేముడో — వీడి ప్రేమ తెగ సక్సెస్ అయిపోయిందిరోవ్" అనుకొంటూ బయటికొచ్చాడు చిరంజీవి గుబురులోంచి.

వాళ్ళిద్దరూ ఛటుక్కున దూరంగా జరిగారు.

"ఓరి—నువ్వా—" అన్నాడు సింహాద్రి.

"అవునండీ —నేనే - చిరంజీవిన్ని—" అన్నాడు చిరంజీవి.

"ఇక్కడేం చేస్తున్నారు?"

"తూనీగలు పడుతున్నాను" కోపంగా అన్నాడతను.

"తూనీగలా?"

"అవును!"

"ఎందుకు?"

"నా ఇష్టం! ఒళ్ళు మండిందంటే అడ్డమయిన పురుగుల్ని పట్టుకొంటాను.అది నా హాబీ?" అన్జెప్పి చకచక వెళ్ళిపోయాడు.

"కొంచెం నట్టు లూజనుకొంటాను..." అంది జయలక్ష్మి.

"అవును—అలాగే కనబడుతోంది."

కొద్ది క్షణాలు ఇద్దరూ మౌనంగా గడిపారు.

"మీకు నేను నచ్చానా?" మెల్లగా అడిగాడతను.

"ఆ ప్రశ్నే...నేనడగాలి..." అందామె తల దించేసుకొంటూ,

"అద్భుతం- మీరు నాకు అద్భుతంగా నచ్చారు, వెధవ ఫారిన్! ఫారిన్ అన్న పేరేగాని, మీలాంటి బ్యూటీక్వీన్ భూతద్దం వేసుకొని వెదికినా దొరకదక్కడ..."

"ఈజిట్ ?"

"అవును! ఈజిట్టే. ఒక్క పిల్ల కూడా ఇంత అందంగా కనిపించలేదు..."

ఇలా మాట్లాడుతూనే ఆమె దగ్గరగా నడిచి భుజంమీద చేతులేసి ద గ్గ ర గా లాక్కొన్నాడతను.

"ప్లీజ్! వదలండి... ఇప్పుడే ఇలాంటివి నా కిష్టం లేదు..." అందామె.

"నాకూ ఇష్టంలేదు.... కాని.... ఇద్దరి మనసులు ఏకమయిం తర్వాత ఫారిన్‌లో గౌరవసూచకంగా ముద్దుపెట్టుకొంటారు..." అంటూ ఆమె పెదాలమీద ఛటుక్కున ముద్దు పెట్టుకొన్నాడతను.

వెంటనే దూరంగా జరిగిందామె.

"కూర్చుందామా కాసేపు..."

"మీరు ఇలా చేయనని హామీఇస్తే"

"ఓ తప్పకుండా! కూర్చోండి! ఓసారి ఫారిన్‌లో ఇలాగే..."

ఆరోజునుంచీ ప్రేమ ఫెయిలయిపోయిన కారణంగా "విచార దినాలు" అమలుజరపాలని నిర్ణయించుకొన్నాడు చిరంజీవి.

విచార దినమంటే విచారంగా వుండటం విరహ గీతాలు పాడడం-గడ్డం చేసుకోక పోవడం–భోజనం తక్కువ చేయడం-సినిమాలు వారానికి రెండే చూడటం మొదలయిన పనులన్నమాట.

చిరంజీవి ఆ మర్నాడు విచార దినం అమలుజరుపుదామంటూండంగా గది తలుపులు తోసుకుని అరుణారావు వచ్చాడు.

"ఏంమావయ్యగారూ! అలా...ఏదోలా.. వున్నారేం?"

"అంతా మాయ అల్లుడూ!.." నీరసంగా అన్నాడు అరుణారావు.

"నిజమేనంట! స్వామి కీకారణ్య ఓసారి చెప్పారు అలా అని.

"కీకారణ్యా?"

"అవును."

"ఆయనెవరూ?"

"ఇక్కడే మొగల్రాజపురంలో ఉంటాడు. అత్తయ్య గురువుగారు. వారం వారం మనింటికొచ్చి ఉపదేశం కిలోల్లెక్కన అందజేసి వెళ్ళిపోతూంటాడు."

"ఏం ఉపదేశం?"

"అదే, జీవితం నీటిబుడగ–మనిషి ఈ వెధవ శరీరపు కోరికలకు లొంగిపోకూడదు ప్రతివాడూ - ప్రతి ఆడదీ – బాచులర్స్‌గా-జీవితం గడిపేయాలి."

"అల్లుడూ."

"ఏమిటి?."

"నీ దగ్గర స్లీపింగ్ పిల్సేమయినా ఉన్నయ్యా?"

"లేదు. నిద్ర రాకుండా ఉండేందుకు మాత్రలు వాడతాను నేను."

"ఎందుకూ?."

"లేకపోతే పగలంతా మెలుకువగా ఉండొద్దూ?."

అరుణారావు నీరసంగా లేచి బయట కెళ్ళిపోయాడు.

చిరంజీవి "అంతా మాయా - కొంతే హాయీ!" అని పాడుకొంటుండగా సోనీ దభాలున లోపలికొచ్చేసింది. వెండి పువ్వుల గురూ షర్టూ బెల్‌బాటమ్ పాంటూ వేసుకుంది.

"అబ్బ! ఇప్పటికి వదిలింది మమ్మీ! మనం వెళ్దామా?" అంది నవ్వుతూ.

"ఎక్కడికి?"

"ఊరు చూట్టానికి."

"ఇంకా నయం నరకం చూడ్డానికన్నావ్ కాదు" లోపల అనుకోబోయి పైకనేశాడు చిరంజీవి.

"ఏమిటి ?"

"ఏంటి ఏమిటి ?"

"ఏదో అన్నావ్ !"

"అవును ఏదో అన్నాను."

"ఏమిటదీ ?"

"గుర్తులేదు."

"సరే మనం వెళ్దామా ?"

"నే రాను. నువ్ పో."

"సరే మమ్మీతో చెప్తాను."

"హాయ్. ఆగు! నే రాను అంటే ఇప్పుడే వస్తున్నానని అర్థం."

"ఏ భాషలో ?"

"ఇంకా కనిపెట్టలేదు."

కిల కిల నవ్వింది సోనీ.

"నువ్వెంత అందంగా నవ్వినా సరే! నేన్నిన్ను ఛస్తే లవ్-చెయ్యను." అనుకొన్నాడు చిరంజీవి.

ఇద్దరూ రిక్షాలో బారేజ్‌కి వెళ్ళారు.

"దోవలో ఓ పంది రెండు టన్నుల లిక్విడ్ బురదతో రిక్షాకి అడ్డం వచ్చింది.

"అబ్బ...అసహ్యం..." అంధి సోనీ కళ్ళు మూసుకొంటూ.

వెంటనే డైరీ తీసి "సోనీ కసహ్యమైన విషయాలు" అని హెడ్డింగ్‌కింద 'పందులు' అని రాసుకొన్నాడు.

"ఈ ఊళ్లో ఎక్కువగా ఏముంటయి?"

"పందులు."

"పందులా?"

"అవును మూడు రకాలున్నాయి అందులో మురికిజాతి - మామూలుజాతి - అడివిజాతి-అన్నిట్లోకీ నాకు మురికిజాతి అంటే చాలా ఇష్టం."

"నేనడిగేది..."

"మురికిజాతి పందులు స్వభావసిద్ధముగా మురికిజాతులు కావు. అవి పరిస్థితుల ప్రభావంవలన మురికిగా తయారగుచున్నవి. వాటిని మొదటినుంచి - అనగా బాల్యంనుంచి తగు జాగ్రత్తతో పెంచిన యెడల–అడవి పందులకంటె మంచివిగా తయారగును."

"అలాగా !" ఆశ్చర్యంగా అడిగిందామె.

"నాకూ పందులంటే ఇష్టమేగాని. ఆ మురికి మూలాన ఇష్టం ఉండదు."

చిరంజీవి అదేమీ వినిపించుకోలేదు.

"పెళ్ళవగానేనూ మా ఆవిడ ఎవరయినా సరే–ఇద్దరం కృష్ణలంక దగ్గర "పందుల ఫారం" పెడతాము. అన్నిరకాల పందుల్నీ బ్రహ్మాండంగా పక్షపాతం లేకుండా పెంచుతూ–వాటి మధ్యనే పడుకొని వాటి మధ్యనే బ్రతికేయాలని నా ఆశయం. అబ్బ! ఆ పందులు గుర్తుకొస్తూంటేనే ఆనందం పొంగుకొస్తోంది."

"నిజంగానా ?", అడిగింది సోనీ.

"ఖచ్చితంగా !"

"నాకూ పందులంటే చాలా ఇష్టం. నిజంగా వాటికి పుట్టిన చిన్న పిల్లలు ఎంత అందంగా వుంటాయని–అబ్బ తెగ ముద్దొస్తయి చిన్ని ముండలు. మేము అంటే మా తాతయ్య ఇంట్లో ఇప్పటికీ రెండు అడివి పందు లున్నయి."

చిరంజీవి పూర్తిగా ఖంగారుపడ్డాడు,

"పందులంటే నీ కిష్టమా ?" అన్నాడు గాభరాగా.

"అవును."

"మరి... ఇందాక రిక్షా కడ్డంగా పంది వచ్చినప్పుడు అలా అసహ్యించుకొన్నావేం?"

"అవును మరి... దాని పళ్ళంతా బురద లేదూ?"

"అంటే వట్టి బురదంటే అసహ్యమా?"

"అవును..."

"పందంటే?"

"చాలా ఇష్టం..."

"ఇష్టం..."

"పంది పిల్లలంటే మరీనూ..."

ఘొల్లున ఏడ్చేశాడు చిరంజీవి.

"ఎందుకేడుస్తున్నావ్?" ఆశ్చర్యంగా అడిగింది సోనీ.

"మా చనిపోయిన అమ్మ గుర్తుకొచ్చింది..."

"పాపం.... ప్లీజ్! ఊరుకో- అందరి అమ్మలూ ఎప్పుడో ఒకప్పుడు చనిపోవాలి కదా!"

"కానీ... మా అమ్మ- అప్పుడే చనిపోవాల్సింది కాదు..."

"అలాగా... సారీ..."

కొద్ది క్షణాలు చాలా నెమ్మదిగా గడిచినయి.

"నిన్నో సంగతడగనా?" మెల్లగా అంది సోనీ.

"అడుగు." వద్దు అందా మనుకొని అన్లేకపోయాడతను.

"నీకు మీ అత్తయ్య అంతా చెప్పిందా?"

"లోటస్ లేడీస్ క్లబ్ గురించేనా? కంప్లీట్‌గా నోట్స్ డిక్టేట్ చేసింది."

"ఛీ! అదికాదు."

"మరి?"

"మన గురించి."

"మన గురించి?.."

"అవును - అంటే - మన వివాహం గురించి."

"ఓ! అదా! చెప్పింది – చెప్పింది."

"నువ్వే మన్నావు?"

"ఏడ్చాను."

"మళ్ళీ అమ్మ గుర్తుకొచ్చిందా?"

"అవును."

"అలా ఎన్నిసార్లు గుర్తుకొస్తుంది మీ అమ్మ?"

"దిగులేసినప్పుడల్లా!"

"ఓహో"

"అవును"

"ఇంతకూ..నీకిష్టమేనా?

"ఏమిటీ?"

"అదే_నేనంటే"

"ఆలోచించి చెప్తాను"

"ఎప్పుడు?"

"టైం దొరికినప్పుడు"

"ఓ కే"

"ఏమిటి ఓకే"

"ఊరికేనే-మామూలుగా ఓ కే"

"గాంధీ పర్వతానికి వెళ్దామా?"

"పద!"

* * *

సరిగ్గా అదే సమయంలో రాధారాణి గదిలో మిరియాలు నోట్స్ రాసుకొంటున్నాడు.

"అనాదిగా ఆడవాళ్ళకు భారతదేశంలో జరుగుతున్న అన్యాయం ఇంతకాలం సహిస్తూ వచ్చాం. ఇక ఎంతమాత్రం సహించబోము. పురుషుల నిరంకుశత్వాన్ని నటికి వేస్తాం. పురుష జాతిని రూపుమాపుతాం. ఇదే మా లోటస్ లేడీస్ క్లబ్ ఆశయం. ఎలావుంది మిరియాలూ-బాగుందా ఇది?"

"అద్భుతంగా వుంది కాని, "ఆ పురుష జాతిని రూపుమాపుతాం అన్నచోట ఇంకే దేనాపదం వుంటే బాగుంటుందేమో!"

"ఇంకే పదం ఉందబ్బా" ఆలోచించింది రాధారాణి, "సరే 'తుదముట్టిస్తాం' అని పెట్టు-వెంటనే ఇది ప్రింటింగ్ కిచ్చేశెయ్. రేప్రొద్దునకల్లా కావాలన్జెప్పు. ఎల్లుండే మన మీటింగ్ గుర్తుందికదా."

"దీని గొడవలోపడి మిగతావన్నీ మర్చిపోయాను."

"వెరీగుడ్! అదీ స్పోర్ట్స్‌మెన్ స్పిరిట్ అంటే! నువ్వెప్పుడయినా స్పోర్ట్స్‌మన్‌వా?

"అవును... డాక్టరమ్మ ఇంట్లో దొంగతనంగా కొబ్బరికాయలు కోసి ఎంతమంది వెంటబడ్డా దొరికేవాణ్ణికాదు. బ్రహ్మాండమయిన రన్నర్‌నిలే..."

సిల్లీ ఫెలో..." నవ్వింది రాధారాణి.

"అవునూ! అన్నట్లు మిమ్మల్ని అడుగుదామని మర్చిపోయాను- ఆ సినిమా హీరో ఎవరూ? గదిలో కూర్చుని బక్కెట్లకొద్దీ కన్నీళ్ళు కారుస్తున్నాడూ?"

"అతనికి బక్కెట్లెవరిచ్చారూ?"

"వంటాడి నడిగి తెప్పించుకొన్నాట్ట..."

"వెరీ బాడ్ .... అతను అరుణారావని మా బావ...అదంతా పెద్ద కధలే మిరియాలూ!"

"అంటే...?"

"కరెక్ట్! ప్రేమ కథేనోయ్! మళ్ళీ ఎవ్వరి దగ్గరా అనవుకదా!"

"ఆమ్మమ్మమ్మ! ఎంత మాట- నన్ను సజీవంగా తగలెట్టినాసరే నోరు మెదపను.."

"బావా, నేనూ చాలా కాలంక్రితం ప్రేమించుకున్నామోయ్!"

"అద్భుతం!"

"ఎందుకూ."

"ఊరికెనే..."

"పెళ్ళి చేసుకోవాలనుకున్నాం:"

"వెంటనే చేసేసుకోవాల్సింది."

"ఇంచుమించుగా అందాకా వచ్చింది."

'ఆ కాస్తకూడా అయిపోయుండాల్సింది'

"అయిపోయే వుండేది."

"అయే ఉండాల్సింది,"

"కానీ అవలేదు."

"అస్సలు?"

"కొంచెంకూడా! ఎందుకో తెల్సా?"

"తెలీదు."

"బావని నాటకాలాడడం మానేయమన్నాను. అతను మాననన్నాడు."

"ఆ!"

"నేను చేసుకోను పొమ్మన్నాను. చాలా సిల్లీగా లేదూ?"

"లేదు."

"ఎందుకని?"

"ఇలాంటి కేసొకటి అల్సు నాకు!"

"ఏమిటది?"

"ఇలాగే బందర్లో బాబ్జీ అనేకుర్రాడుండేవాడు. వాడు కరిమీద కమలఅనే అమ్మాయిని ప్రేమించాడు. ఇద్దరూ పెళ్ళాడదామనుకొన్నారు. కాని తీరా పెళ్ళిరోజొచ్చేసరికి ఆ అమ్మాయి "బాబ్జీ! నువ్ సిగరెట్ మానెయ్" "ఛస్తే మాననన్నాడు బాబ్జీ! అంతే పెళ్ళి చెడిపోయింది."

"మరి వాళ్ళేమయ్యారు?"

"ఇరవై ఏళ్ళ తరువాత పెళ్ళి చేసుకొన్నాడు!"

"అప్పుడు బాబ్జీ సిగరెట్లు మానాడా మరి?"

"లేదు...కమలక్కూడా కాల్చడం అలవాటయిపోయిందప్పటికి"



"కాని...నేను మా బావని మనఃస్ఫూర్తిగా ప్రేమించాను మిరియాలూ!"

"ఎంతో మంచివారు కాబట్టి!"

"ఇప్పుడు పదిహేనేళ్ళ తరువాత క్షమించు-మనం పెళ్ళాడేద్దామంటూ వస్తే ఎలా ఉంటుందీ?"

"వస్తే చేసుకోబుద్ధి కాదు"

"నువ్వు మనస్తత్వాలు అద్భుతంగా చెప్పగలవ్!"

"కొంతకాలం చిలక జోస్యం చెప్పాను"

"చిలక జోస్యమా?"

"కాకి - గద్ద - బాతు - ఏ జోస్యమైనా చెప్పగలను..."

"వండర్‌ఫుల్!"

"ఏదీ, మీ చెయ్యేది?"

"కానీ ఇప్పుడు చిలక లేదుగా?"

"లేకపోయినా ఫర్లేదు! అయినా ఏం చిలకల్లెండి! ఈ మధ్య వాటిక్కూడా బాగా బద్ధకం బలిసిపోయింది.

"మరి నువ్వెలా చెప్పగలవ్?"

"చేతిలో గీతలూ పేర్లో అక్షరాలూ చూసి...

చేయి చాచింది రాధారాణి. అయిదు నిమిషాలు ఆలోచించి రెండు సార్లు హెచ్చవేతలూ - కూడికలూ వేశాడు మిరియాలు. గాల్లోకి చూసి కుక్కలా అరిచాడు. తరువాత పిల్లిలా ఛీత్కరించి బ్రహ్మాండం" అన్నాడు.

"ఏమిటి" అంది రాధారాణి ఆత్రుతగా.

"తప్పటానికి వీల్లేదు..."

"ఏమిటదీ?"

"మీ పెళ్ళి"

"పెళ్ళా?"

"అవును..."

"అవుతుందా?"

"బ్రహ్మాండంగా!"

"ఎలా"

"నాలుగయిదు రోజుల్లో ఓ సంఘటన జరగబోతోంది. అప్పుడు మీ ఇద్దరూ ఏకమవుతారు..."

"నిజంగానా?"


"వచ్చినట్టు-కాని."

"ఊ కాని..."

"అరుణారావుగారు రేపే వెళ్ళిపోతాననంటున్నారు."

"ఎక్కడికి"

"విశాల ప్రపంచం - గృహం., వగైరా డైలాగులంటున్నాడు.. ఖచ్చితంగా చెప్పడం లేదు."




"మరిప్పుడెలా?"

"పోతేపోనీండి! ఎలాగూ చేసుకోగూడదనుకొంటున్నారుగా మీరు?"

"అవుననుకో!"

"మీరు కోరినప్పుడు కాదని-ఇప్పుడొస్తే మీరెందుకు మెత్తపడాలి?"

"నిజమే కాని..."

"పోయి ఆ డ్రామాల్తోనే ఊరేగమనండి..."

"అంటామనుకో... కాని..."

"మళ్ళీ మన గడప తొక్కొద్దనిచెప్పండి."

"నేనా?"

"లేపోతే నేన్జెపుతాను..."

"నిజంగానే వెళ్ళిపోతాడేమో!"

"పోనీండి! పీడాపదిలిపోతుంది..."

"మిరియాలూ;"

"మీకు తెలీదండీ!మీకుచేసిన అన్యాయం చూస్తుంటే గుండె కాలిపోతోంది..."

"మిరియాలూ..."

"ఇప్పుడే బయటిగ్గెంటుతాను... నేను కుస్తీలుకూడాపట్టాను నా సంగతెరీదేమో?"

"కుస్తీలు పడతావా?"

"బాక్సింగ్ కూడా చేస్తాను...

"ఓహో..."

"చూడండి! ఒకే ఒక గుద్దుతో మట్టి పోగుజేయాలి మళ్ళీ?"

'మట్టి పోగుజెయ్యడమెందుకూ?'

'తినడానికి...'

"మిరియాలూ..."

"ఏంటి?"

"అలా చెయ్యకు! వద్దు...నాకిష్టంలేదు... బావనేం చెయ్యడానికీ నాకు మనసొప్పదు. నీ జోస్యం ప్రకారం ఈ నాలుగయిదురోజుల్లో ఏమైనా జరుగుతుందేమో!"

"వచ్చినట్టు జరగాలి..."

"మరి ఈ నాలుగయిదు రోజులూ ఎలాగోలా బావని వెళ్ళకుండా ఆపలేవూ?"

"కొంచెం కష్టమయినపనే అది"

"బాబ్బాబు .... ఎలాగోలా .... ఆలోచించు..,"

"ఒక్కటే మార్గం దానికి?"

"వచ్చే శుక్రువారం మీ పుట్టిన్రోజు జరపాలి!"

"నా పుట్టిన్రోజూ... కాని..."

"పుట్టిన రోజుకి మీరెలాగూ డిన్నర్ ఇస్తారు."

"కాని... నాపుట్టిన రోజు చేసుకొని రెణ్ణెల్లైనా కాలేదు."

"అది ఇంగ్లీషది!"

"మరి ఇది?"

"తెలుగుది.... లేపోతే సంస్కృతంది ఫరవాలేదు... ఏదోహటి!"

"అంతే నంటానా?"

"ఖచ్చితంగానూ -. ఆ పుట్టిన్రోజుకి ఉండమంటే ఉండిపోతాడాయన.,."

"సరే..,"

"ఓ పది రూపాయిలుంటే ఇవ్వండి! పక్కవీధి కొనుక్కొంటాను..."

"అలమార్లో ఉందితీసుకో..."

మిరియాల్రావ్ హడావుడిగా క్లబ్ పని మీద వెళ్ళబోతోంటే తోటలో బాదం చెట్ల కిందనుంచి జాతీయ గీతం వాయిదాల పద్ధతిలో వినబడుతోంది కర్ణకఠోరంగా!

"ఎవరది?" అన్నాడు మిరియాల్రావ్ అటువేపునడిచి.

ఛటుక్కున లేచి నుంచున్నాడు సింహాద్రి అతని చేతిలో ఓ ఎక్సర్‌సైజ్‌బుక్ కాగితముంది.

'ఏం చేస్తున్నావిక్కడ?"

"జనగణమన ప్రాక్టీస్ చేస్తున్నాను..."

"ఎందుకూ?"

'వాళ్ళ లేడీస్ క్లబ్ మీటింగవుతుందిట గదా- అదవగానే చిన్నపిల్లల డ్రామా ఉంది. దాని చివ్వర్లో నేను జనగణమన పాడాలని రాధారాణిగారు చెప్పింది...'

"నీకు రాదా అది;"

"అంతావచ్చుగానీ- చివ్వర్లో జయహే అని ఎత్తాల్సినచోట అతిగాపోతోందిగొంతు. రెండు మూడు రకాల జంతువులు అరుస్తున్నట్టువస్తోంది కష్టం. ఎలాగో తెలీటంలేదు. జయలక్ష్మి నా పక్కనే ఉంటుంది... ఏ మాత్రం సరిగ్గా పాడలేకపోయినా సర్వం నాశనమయిపోతుంది... బాబ్బాబు–నన్నెలాగయినా రక్షించు..."

"నాకిప్పుడు టైంలేదు. ఎందుకయినా మంచిది, ఈలోగా ప్రాక్టీస్‌చేస్తూండు నేను పనులు చూసుకొని మళ్ళీ వస్తాను..."

వేగంగా బయటకు పరిగెత్తాడు మిరియాల్రావ్.

* * *

శనేశ్వర్రావ్ అఖిల దగ్గర డబ్బు తీసుకొని ఇంటికెళ్ళాడేగాని ఏమాత్రం మనశ్శాంతి లేకుండాపోయింది. పిచ్చి వెధవలా ప్రవర్తించానే అని నాల్రోజులు బార్‌లో కూర్చుని ఏడిచాడు. తరువాత మామూలుగా ఇంటి దగ్గరే ఏడవటానికి అలవాటుపడిపోయాడు. చివరకు ఓరోజు హటాత్తుగా ఓ అయిడియా వచ్చింది. మళ్ళీ అఖిల తండ్రికి పేకాటకి పెట్టుబడి పెడితే? చాలా బావుంటుంది. ఆ ముసలాడు ఝామ్మంటూ ఆడేసి పోగొట్టుకొంటాడు. ఇంటి కాగితాలు తెచ్చిమ్మని చెప్పొచ్చు. దాంతో అఖిల మళ్ళీ తన గుప్పిట్లోకొస్తుంది. అప్పుడు మళ్ళీ పెళ్ళి డబ్బడిగితే చచ్చినా ఇవ్వలేదు. డబ్బికి పెళ్ళి ఒప్పుకోవాల్సిందే- వెంటనే అతను అఖిల తండ్రి మళ్ళీ రెండునెలల్లో అయిదు వేల రూపాయల వరకూ అప్పిచ్చేశాడు. ఓ మంచిరోజు చూసి వెళ్ళి "నా డబ్బు నాకిస్తారా?" అనడిగాడు.

"ఏడ్చినట్లుంది! ఇంకా నేను గెలవందే" అన్నాడాయన.

"పోనీ ఇంటి కాగితాలయినా ఇవ్వండి."

"అవిమాత్రం నా దగ్గరెక్కడున్నాయి?' అన్నాడాయన ఆశ్చర్యంగా.

"మరింకెక్కడున్నయి?" భయంగా అడిగాడు శనేశ్వర్రావ్.

"అమ్మాయి దగ్గరే ఉన్నాయి అప్పట్నుంచీ."

"వెళ్ళి తీసుకురా!"

"మొఖం చెట్నీ చేస్తుందది."

"మరెట్లా?"

"ఉత్తరం రాసిస్తాను. నువ్వే వెళ్ళి తెచ్చుకో!"

"నాకిస్తుందా?"

"మూడొంతులివ్వదు."

"మరి ఎలా?"

"నేను గెలిచేదాకా ఆగాల్సిందే."

'సరే ఉత్తరం రాసియ్యి రేపే వెళ్తాను,'

వెంటనే ఉత్తరం రాసిచ్చాడాయన. అది తీసుకుని హుషారుగా విజిల్ వేసుకొంటూ ఇంటికి బయలేరాడు.

దోవలో వాళ్ళ చిన్నప్పటి స్నేహితుడు లక్ష్మీపతి కనబడ్డాడు.

"ఏమిట్రోయ్ హుషారుగా ఉన్నావివాళ?" అడిగాడతను.

"రేపు అఖిల దగ్గరకెళ్తున్నాను- అటో ఇటో తేల్చుకొచ్చేస్తాను."

"వెరీగుడ్ ఇంకో పని కూడా చెయ్యి.."

"ఏమిటదీ?... ఆడపిల్లలు సాధారణంగా నగలకి ఆశపడతారు. అంచేత ఆ అమ్మాయిని మాంచి నగల దుకాణానికి తీసుకెళ్ళి– ఖరీదయిందేదైనా కొనిపెట్టు. నేను మా ఆవిడనలాగే పెళ్ళి చేసుకొన్నాను."

"మరి...మీ ఆవిడ లేదుగా ఇప్పుడు?"

"పెళ్ళయిం తర్వాత ఎవడో నెక్లెస్ కొనిస్తానన్నాడంట. వాడితో లేచిపోయింది!"

"అరె పాపం."

"ఓకే...." అంటూ వెళ్ళిపోయాడు లక్ష్మీపతి.

శనేశ్వర్రావ్ వెంటనే ఇంటికి పరిగెత్తి ఓ సూట్‌కేసునిండా నోట్లకట్టలు రెండు జతల బట్టలూ పెట్టుకొని బెజవాడకు టాక్సీ ఎక్కాడు.

ఉయ్యూరు దాటుతూండగా అతనికో అయిడియా వచ్చింది.

అఖిలని ఆఫీసులో కలుసుకోకూడదు. అక్కడ ఆడపిల్లలకు మూడ్ బాగుండదు. ఇంటిదగ్గర తిరిగ్గా కలుసుకొంటే అదృష్ట మైన ఫలితాలు వస్తాయి. అఖిల ఇంటికే వెళ్ళడానికి నిశ్చయించుకొన్నాడతను.

* * *

చిరంజీవి సోనీతో అతి నికృష్టమయిన పరిస్థితులను అధిగమించి ఇంటికి చేరుకొన్నాడు. అతని ధైర్యమంతా పూర్తిగా దిగజారిపోయిందిప్పుడు.

అఖిల చూస్తూ "సారీ" అనేసి సీరియస్‌గా వెళ్ళిపోయింది.

ఇటు "సోనీ" చూస్తే తనని "రాక్షస వివాహం" చేసుకొనేట్లుంది.

మిరియాల్రావ్ అంతు లేకుండా తిరుగుతున్నాడు.

గేటు దగ్గరే మిరియాల్రావ్ కోసం కాపలా కాశాడు చిరంజీవి. సాయంత్రం నాలుగింటికి మిరియాల్రావ్ వస్తూ కనిపించాడతనికి సైకిల్ మీద.

"ఏమయింది" అడిగాడతను అనుమానంగా.

"ఎబార్షన్!..."

"మనింట్లో ఎవరూ గర్భవతులు లేరని అనుకొన్నానిన్నాళ్ళూనూ!"

"అయింది నాకే..."

"నీకా?..."

"అవును - అఖిల దగ్గిర ప్రేమకథ వినిపించబోతే "సారీ" అని వెళ్ళిపోయింది. సోనీ "హనీ" అని నన్నొదలటం లేదు..."

"ఏం చేస్తోంది?"

"పొద్దున్నేం చేసిందో తెలుసా?"

"ఏం చేసింది?"

"మీదపడి ముద్దుపెట్టుకోమంది."

"దర్జాగా పెట్టుకొనుండాల్సింది."

"పెట్టుకొందామనే అనుకొన్నా."

"ముందు పెట్టేసుకోవాల్సింది."

"కాని పెట్టుకోలేదు."

"ఎందుకని?"

"అఖిల గుర్తుకొచ్చింది."

"వెరీ బాడ్!"

"తక్కున అవతలకు తోశేశాను. ఎలాగోలా నాకీ సోనీబాధ తప్పించు ముందు. నా ఆస్తంతా నీపేర రాసిచ్చేస్తాను."

"అవసరంలేదు. నీ సంతకం చెల్లిదప్పుడు. నీ మైనారిటీ తీరటానికి ఇంకా నెల్రోజులు టైముంది."

"అందాకా నాగతి ఇంతేనా?"

"రేపు నీ ప్రోగ్రాం ఏమిటి?"

"మే మిద్దరం మంగళగిరి వెళ్ళాలి!"

"ఎన్నింటికి?"

"ఉదయం పదింటికి."

"మార్వెలెస్...."

"ఏమిటి?"

"అయిడియా! సోనీ పదింటికి రాకీ అంబు నీ గది కొచ్చేసరికి నువ్వు మస బట్టలుతికే నాగరత్నాన్నిముద్దు పెట్టుకొంటూండాలి...."

"ర్... ర్. ర్. ర్." అన్నాడు చిరంజీవి కళ్ళు తిరిగినట్లయి.

"నాగరత్నంతో నేను చెప్తాను. ఆ 'సీన్' నటించమని. కొంచెం ఖర్చవుతుందను కో మనకి- తప్పదుగదామరి... ఆ 'సీన్' చూసిందంటే సోనీ ఇక వస్తే నీ జోలికి రాదు..."

"మిరియాల్రావ్?" నీరసంగా పిలిచాడు చిరంజీవి.

"ఏమిటి?"

"నా కొంప ముంచేట్లున్నావే!"

"వస్తే ముంచను...."

"నమ్మమంటావా?"

"అక్షింటుగా...."

"నాగరత్నం సంగతి సోనీ వెళ్ళి రాంబాయితో చెప్తే?"

"మరీ మంచిది."

"రాంబాయి వెళ్ళి అత్తయ్యతో చెప్తే.."

"అంతకంటె మంచి .... ది .... కాదను కొంటాను. కానీ రాంబాయి చెప్పదు."

"ఎందుకు?"

"అదంతా రాగితం మిన్నా తెప్పుతో రాసిస్తానలా అని...."

"ఇంతకంటే మంచి ఉపాయం ఏమీ లేదా మిరియాల్రావ్?"

"ఇదే మాస్టర్ ప్లాన్—"

"ఇంతకంటె కొంచెంతక్కువ మాస్టరు ప్లానేదీలేదా?"

'ఏమీలేదు... భయపడకు! నాగరత్నం మాంచి పిల్లలే! ఆ మధ్య సీతారాంపురంలో నాటకం వేసింది. సినిమాల్లో చేర్పిస్తానని కూడా చెప్పాను. ఓ పాతిక రూపాయలిస్తే ఆ పిల్ల కిప్పడానికి-"

చిరంజీవి పాతిక రూపాయ లిచ్చేశాడు.

"మరి అఖిల సంగతో?"

"సాయంత్రం అఖిల గదిలో ఆ అమ్మాయిని పాములారి నుండి రక్షించు .."

"పాముక్కడిదీ? ఉందా ఆ గదిలో?"

"ఉంటుంది. నువ్వే వదేస్తావ్!"

"కాని పాముక్కడ దొరుకుతుంది?"

"కాలేజీలో—లేకపోతే ఏబాటు రాలవ గట్టు దగ్గర. ఏ కుర్రాడి నడిగినా పాతిక పాములు—నీళ్ళపాములే అనుకో—తెచ్చి స్తాడు. అవి కరవ్వు-కరిచినా ఫర్లేదు" చిరంజీవి మొఖం వెలిగిపోయింది.

"ఆ సైకిలొక్కసారివ్వు" అంటూ సైకిలు అందుకొని రైఫిల్ గుండులాగా దూసుకుపోయాడు.

పాములు దొరికేసరికి రాత్రి ఎనిమిదయి పోయింది. దొరికిన అరడజను పాము ల్లోనూ అందంగా ఉన్నదాన్ని తీసుకొని ప్లాస్టిక్ కాగితంలో జాగ్రత్తగా చుట్టి ఇంటికొచ్చేశాడు. ఆ రాత్రి తన ప్లాన్ పారేట్లు కనిపించలేదు. మర్నాడు సాయంత్రం అఖిల ఆఫీస్‌నుంచి ఇంటికొచ్చేసరికి ఆ పని చేయాలని నిశ్చయించుకొన్నాడు.

* * *

మిరియాల్రావ్ చిరంజీవికి సైకిలిచ్చి పంపించి తొవవికొస్తుంటే అరుణారావు పాట వినుస్తున్న శబ్దంలోనే వినిపించింది. ఆమె వేపు నడిచా డతను.

"మీ పాట చాలా ఇంప్రూవ్ అయింది సుమానారూ పెంద్రోజుల్నించీ"

"అవునా?... ఎలా!"

"అదివరకు పాడుతున్నప్పుడు ఇద్దరు ముగ్గురు కలిసి ఏడ్చినట్లుండేది. ఇప్పుడు ఒక్కళ్ళే ఏడుస్తున్నట్లుంది..."

"మనసు బాగోలేదోయ్! లేకపోతే ఇంకా బాగా పాడేదాన్ని..."

"రేపు - క్లబ్ మీటింగ్ - సాయంత్రం రాధారాణిగారి పుట్టిన్రోజు ఫంక్షన్ - ఆ సందర్భంలో ఎందుకు పాడకూడదూ మీరు?"

"రేపు పుట్టిన్రోజా?"

"అవును. సంవత్సరం పుట్టిన్రోజు.."

"ఓహో..."

"మీరు తప్పకుండా ఉండే పాడాలి ఆ రోజు. రాధారాణిగారు తలంటుకొని బనా రస్ సిల్కు చీర కట్టుకొని కుర్చీలో కూర్చుంటే లక్ష్మీదేవిలా ఉంటారు."

"మైడియర్ మీరు లక్ష్మీదేవిని ఎప్పుడయినా చూశారా?"

"లక్ష్మీదేవినా?"

"చూశ్చేదనుకొంటాను. నేస్తూకాలెండి చిన్నప్పుడు. మా తాతయ్య తీసుకొచ్చాడు— చాలా బాగుంటుంది."

"లక్ష్మీదేవా?"


# సెక్సు హాస్పిటల్



**డా॥ ఎ. పూర్ణచంద్రరావు**

**N.D. F. N. F. U.(Ceylon)R. A. M.F**

సెక్సు స్పెషలిష్టు

గవర్నరుపేట, మ్యూజియంరోడ్డు

**విజయవాడ-2**

హస్త ప్రయోగాది దురభ్యాసాలకు, స్వప్నస్ఖలనాలకు గురియై, నాడీ దౌర్బల్య మేర్పడి, ధాతు నష్టముచే ప్రాణశక్తి నంతయు కోల్పోయినను, అంగం సన్నబడి బలహీనమైనను, శుక్లం పలుచబడి లేపనశక్తి పూర్తిగా నశించినను (నపుంసకత్వ మేర్పడినను), శీఘ్రస్ఖలనంచే సంభోగ సౌఖ్యం అనుభవించలేక పోయినను, మందుమాకులు సేవించి నిష్ప్రయోజనులై నప్పటికి నిస్పృహచెంది, ప్రాణత్యాగానికి పాల్పడనగత్యంలేదు. పురుషాంగానికి సంపూర్ణమైన పెంపుదల, దృఢత్వం కలిగించి, ధాతువృద్ధి, లేపనశక్తిని ప్రసాదించి, సంభోగానందాన్ని, దాంపత్య సౌఖ్యాన్ని చేకూర్చబడును.

సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స

వివరాలకు: వెంటనే 25న. పై. స్టాంపుతో సంప్రదించండి.

"అవును మా తాత, వాళ్ళ నాన్న ఉంచు కొన్నాట్ట - వాళ్ళమ్మ కూడా బాగానే ఉండే దిట. భోగం వాళ్ళనుకొంటాను."

"ఆ లక్ష్మీదేవా?"

"అవును. మీకూ తెలుసన్నమాట. అన్నట్టు మీరు రేపు వెళ్ళిపోతున్నారా?"

అరుణారావు గిలగిల లాడాడు.

"మిరియాల్రావ్!"

"చెప్పండి!"

"నాకేమీ పాలుపోవడం లేదోయ్!"

"ఏ విషయమండీ?"

"నువ్వు మంచి స్నేహానికి పనికొచ్చే వెధవలా ఉన్నావ్. నాకో అమూల్యమయిన సలహా పారెయ్!"

"ఏ విషయంలో?"

"నా ప్రేమకథ విషయంలో!"

"రాధారాణి గారితో వ్యవహారమేనా?"

"నీకు తెలుసా?"

"చాలా వరకూ"

"ఆవిడ నన్ను కరుణించటం లేదోయ్!"

"సహజమండీ అది—"

"ఏం?"

"అదే - ఆవిడలా ఒప్పుకోకపోవడం!"

"ఎందుకని"

"ఇన్నాళ్ళుగా ఆవిడ పురుషవాసన లేకుండా బ్రతికిన మనిషండీ! అంచేత మీరు ఆవిడ యౌవనాన్ని నిద్రలేపాలండీ!"

"ఎలాగూ?"

"ఆ విషయాలన్నీ మీకు తెలీదా? ఇన్నాళ్ళు డ్రామా వేశారు?"

"ఇప్పుడు ఈ విషయంలో తెలివంతా మట్టికొట్టుకుపోయిందోయ్ .... నువ్వే చెప్పు ఏం చేయాలో-"

"మరేమీ లేదండీ- రేపు పుట్టినరోజు అయిపోతుంది గదండీ - ఆయింతర్వాత ఆవిడను పైడాబామీదకు రమ్మని పిలవండి."

"పిలచి —"

"అటూ ఇటూ ఎవ్వరూ లేకుండా చూసి గట్టిగా కౌగలించుకొని, ముద్దుపెట్టుకోండి."

అదిరిపోయాడు అరుణారావు.

"నేనా?"

"అవును - ఏం?"

"మరేం లేదు .... కొంచెం భయంగా ఉంది?"

"ఎందుకు భయం?"

"ఏమో"

"అలాగయితే రేపు మీదార్ని మీరు రైలెక్కేయండి"

"అంతేనంటావా?"

"అవును"

"సరే... ఆలోచిస్తాను"

"ఓ పది రూపాయలుంటే ఇవ్వండి..... కిళ్ళీ వేసుకురావాలి"

అరుణారావు జేబులోనుంచి పది రూపాయల నోటు తీసి యిచ్చాడు.

"అలా చేస్తే ఉపయోగం ఏమిటి?"

"ఆవిడ... ఇంక కాదనలేదండీ... తకిమని మర్నాడు పెళ్ళి చేసుకోడానికి పర్మిషన్ ఇస్తుందండీ!"

"ఐసీ..."

మిరియాల్రావ్ అర్జంటుగా బయల్దేరా డక్కడినుంచి.

* * *

ఉదయం పదవుతోంది. చిరంజీవి గదిలో కూర్చుని తల దువ్వుకొంటూండగా దభాలున తలుపులు తీసుకుని నాగరత్నం వచ్చింది లోపలకు.

నాగరత్నం పగలంతా బట్టలుతుకుతుంది. రాత్రి నాటకాల్లో రిహార్సల్స్ వేస్తుంటుంది. ఈ మధ్య ఒకటి రెండిళ్ళు పనితప్పితే మిగతా అందరికీ బట్టలుతికే ఉద్యోగానికి గుడ్‌బై చెప్పేసి నాటకాలు ఏకధాటిన వేసోంది. ఆ అమ్మాయికి మొగుడులేడుగానీ లేనట్టు కనిపించదు. ఇల్లూ - సంసారం - ఒక పిల్లడూ అన్నీ ఉన్నాయి. రాధారాణికి మొదట్నుంచి నాగరత్నమే బట్టలు ఉతుకుతూండేది. ఎందుకంటే చాలా తక్కువ బట్టలతో ఎక్కువ జీతం దొరికేది.

మాటకింపదేసి చిరంజీవివంక చూసి నవ్విందామె. చిరంజీవికి వణుకు పుట్టుకొచ్చింది మొగాడిలా నుంచున్న నాగరత్నాన్ని ముద్దెట్టుకోవాలంటే.

"మిరియాలు బాబుగారు చెప్పారు. ఇదో చిన్న నాటకమని" అంది నవ్వుతూ.

"అవును. చిన్నిది. ఎంత చిన్నిదంటే అసలు-ఇహ. అవసరంలేదన్నమాట- వాడే మిరియాల్రావ్ కాముకూడదంటే. ఇహి."

చిరంజీవి తప్పులు మాట్లాడుతూ తలుపు దగ్గరికెళ్ళి బయటకు తొంగి చూశాడు. దూరంగా సోనీ కనిపించిందతనికి వస్తూ.

"వస్తూంది!" అన్నాడు చిరంజీవి.

ఛటుక్కున నాగరత్నం అతన్ని చిన్న పిల్లాడిలా కౌగలించుకొని ముద్దుపెట్టుకొంది. అయిదు నిమషాలు ముద్దు పెట్టుకొన్నా సోనీ జాడ కనిపించలేదు. ఇలా సోనీ ఎప్పుడొస్తుందో తెలీకుండా, టైమ్ లిమిట్ లేకుండా నాగరత్నాన్ని ముద్దు పెట్టుకొంటూ కూర్చోడం చిరంజీవికేమాత్రం నచ్చలేదు. పైగా ఆమెనోరు కారాకిళ్ళీ వాసన కొడుతోంది.

వదిలించుకొని దూరంగా జరుగుదామనుకొంటూండగానే గది దగ్గర్లో అడుగుల చప్పుడయింది.

మెల్లగా బయటకు చూశాడు చిరంజీవి. అఖిల ఆశ్చర్యంగా చూస్తోంది తమవంక

"హాఁ!" అంటూ గాభరాగా అరిచి నాగరత్నాన్ని ఒక్క తోపు తోశాడతను.

"ఏమయింది?" అంది నాగరత్నం ఖంగారుగా.

"సర్వనాశనం...."

"ఏమిటీ?"

"కొంప.."

"ఎవరిది?"

"నాదే! దేముడోయ్!. కొంపమునిగేనూ ఇంకా చూస్తావెందుకూ నీదారిన నువ్వుపో"

"వారు రమ్మంటే నేను వచ్చాను. అలా కసురుకొంటారెందుకు?" అంది నవ్వుతూ నాగరత్నం.

ఆమె అటు వెళ్ళగానే మంచంమీద పడిపోయి గుక్కపట్టి ఏడ్చేశాడు చిరంజీవి.

ఏడుస్తూండగానే తలుపు తీసుకొని మిరియాల్రావ్ వచ్చాడు లోపలకు.

"అంతా సవ్యంగా జరిగిందా ఫ్రెండ్?"

"అంతా సవ్యంగానే జరిగింది ఫ్రెండ్!"

"సోనీ—నీ లవ్ సీను చూసిందా ఫ్రెండ్?"

"సోనీ చూడలేదు ఫ్రెండ్!"

"మరి?"

"అఖిల చూసింది ఫ్రెండ్!"

అదిరిపడ్డాడు మిరియాల్రావ్.

"అఖిలా?"

"సెంట్ పర్సెంట్ కరెక్ట్—"

"మరి సోనీ—ఇంతవరకూ అంతు లేదు. ఇప్పుడు అఖిల కథేమిటి, నా గతేమిటి? సోనీ రాదేమిటి? ఈ ప్రశ్నలకు సమాధానం తెలిసీ చెప్పకపోయావో నీ తల వెయ్యి-కాదు-అయిదారు వేల ప్రక్కలవుతుంది?"

"కథ అడ్డం తిరిగిందే?"

"అడ్డమేం ఖర్మ! మెలికలు తిరిగింది!"

"చిక్కు పడిపోయింది!"

"ఇప్పుడేమిటోయ్ చెయ్యటం?"

"అయిదు నిముషాలుండు చెప్తాను."

ఏవో లెక్కలు కట్టసాగాడు మిరియాల్రావ్!

"చిరంజీవీ!"

"ఊఁ !"

"నువ్వెప్పుడయినా సైకాలజీ చదివావా?"

"లేదు—"

"వెరీగుడ్! అలాగయితే నేను ఆ సబ్జక్టు మీద అరగంట లెక్చర్ దంచినా ఫరవాలేదన్న మాట-సైకాలజీలో ఒక థియరీ ప్రకారం అఖిల నిన్ను ఇప్పుడు ఇదివరకెన్నడూ లేనంతగా ప్రేమిస్తుంది."

"కారణం?"

"సైకాలజీ-నీకు తెలీకపోతేనే—"

"అంటే!"-

"మరేమీలేదు. నువ్వు అఖిలను ప్రేమించావ్! ఆ అమ్మాయి కూడా నిన్ను ప్రేమించింది. కానీ-కొన్ని కారణాలవల్ల—దగ్గర కాలేకపోయింది. సడెన్‌గా ఇప్పుడు తన ప్రియుడిని చాకలి నాగరత్నం కౌగిలిలో చూసింది-ఏమనుకొంటుంది?-వెరీ సింపుల్! నేను దూరంగా ఉంటే వాళ్ళిద్దరిమధ్యా కథ బలపడుతుందేమోనని గంటకి అయిదొందల మైళ్ళ వేగంతో నీ దగ్గరకొస్తుంది...."

"ఎప్పుడు?"

"ఏ క్షణాన్నయినా రావచ్చు... టేబుల్ మీద..."

"సైకాలజీ నీకూ నాకూ తెలిసింది-మరి అఖిల కక్కడా తెలియద్దూ ఇలాంటప్పుడు సైకాలజీ ప్రకారం ఇలా చేయాలని?.."

"తెలుస్తుంది!"

"ఎలా?"

"ఆడపిల్ల కాబట్టి నీ కంటె తెలివిగలది కాబట్టి - అది సరే ఆ టేబుల్ మీదేమిటి కదులుతోంది?"

"పాము..."

"ఓహో! మరింకేం? రాత్రికి అఖిల నీ జేబులో వుంటుంది..."

"తప్పదంటావా?"

"బ్రహ్మరాత ఇది... ఎవడు తప్పించ గలడు?"

మిరియాల్రావ్ చొరవగా చిరంజీవి జేబులోంచి కొన్ని నోట్లు అందుకొని బయటకు నడిచాడు.

సింహాద్రి బాదం చెట్ల కింద కూచుని యాక్సెంట్‌తో సహా "జనగణమన" అంటూ పాడుతున్నాడు.

"ఎందాకా వచ్చింది?" అడిగాడు మిరియాల్రావ్

"అవసాన దశలో ఉంది!"

"ఎందుకని?"

"రేపు సాయంత్రమేగా పాడాల్సింది! ఇంతవరకూ గొంతుకు లేవలేదు."

"మరేం చేస్తున్నావ్?"

"పారిపోదామనుకొంటున్నాను."

"ఎందుకూ?"

"జయలక్ష్మి నామీద చాలా పెద్ద అభిప్రాయంతో ఉంది. ఓసారి మాటల్లో నేను పెద్ద సంగీతం మాస్టారినని చెప్పాను. ఇప్పుడు ఏమాత్రం చెడినా ఆ అమ్మాయి నన్ను దగ్గరకు రానివ్వదు-అంతా నాశనమయిపోయినట్లే-"

"మరి!"

"నీ మీదే భారం వేసి ఊరుకొన్నాను."

"చాలా పెద్ద సమస్య!"

"మాలాంటి వాళ్ళకి! నీకో లెక్కా-?"

"డబ్బెంతవుతుంది ఈ క్షణంలో నీదగ్గర?"

"ఆరు పైసలు."

"వెరీ బాడ్ - సర్లే రేపు నేను చూసుకొంటాను. ఎక్కడికీ పారిపోకు. ఆ పైన లివిట్!"

"రక్షించావ్?"

మిరియాల్రావ్ హడావుడిగా అరుణా రావ్ గదివేపు నడిచాడు.

సోనీ పదిగంటలకు ఇంట్లోంచి బయటికొచ్చి ఒంటరిగా తోటలో తిరగసాగింది. ఆ అమ్మాయికి నిన్న జరిగిన సంఘటన చాలా అవమానకరంగా ఉంది. చిరంజీవి తనకి నచ్చినమాట నిజమేగాని-ఆ కుర్రాడు తనను చూసి ఏ కొండచిలువో అన్నట్లు పారిపోవడం ఏమీ బాగుండలేదు. గాంధీ హిల్‌మీద చల్లని వాతావరణంలో చుట్టూ లైట్లు చూస్తూ కూచుంటే ప్రాణం చాలా హాయిగా అనిపించింది, ఇద్దరూ చాలా దగ్గరగా కూచుని ఉన్నారు. తనకి కొంచెంగా అతని మధ్యమీదై రేకలిగింది. దగ్గరకు జరిగి ముద్దుపెట్టుకోకపోతే కెవ్వున అరిచి తోసివేశాడు. చెయ్యిగిదుకుపోయిందితనకి. మమ్మీకి చెప్పి రేపే ఇక్కడినుంచి వెళ్ళిపోవాలి!" చిరంజీవి కాకపోతే వాడి బాబులాంటి






కుర్రాడు తనని కళ్ళ కద్దుకుని మారేజ్ చేసుకొంటాడు. ఆ అమ్మాయిలా తిరుగు తూండగానే గేటు తెరుచుకొని ఓ లావు పాటి ఆవిడ చిన్నపిల్లలా గౌను వేసుకుని బాతులా ఈదుకొంటూ లోపలకు నడిచింది. ఆమె వెనుకే ఓ హిప్పీ దుస్తుల్లో ఉన్న కుర్రాడు లోపలికొచ్చాడు...

"హాయ్!" అన్నాడతను సోనీనిచూసి

"హాయ్!" అప్రయత్నంగా తనూ అనే సింది సోనీ –

దగ్గరగా వచ్చాడతను. దుస్తులు చాలా అందంగా అమిరినయ్యతనికి. జుట్టు మొఖం మీదకు పడిపోతోంది పూర్తిగా.

"చాలా ఎండగా ఉంది!" అన్నాడతను

"అవును." అంది సోనీ!

"ఈ చెట్టుకింద చాలా చల్లగా ఉంది."

"అవును...."

"మీరు చాలా అందంగా ఉన్నారు ...."

"అవును". అనబోయి "ఓ! థాంక్స్" అంది సోని

"అరె! ఆ చేతిమీ దేమిటి!"

"గీరుకు పోయింది!"

"ఎలా !"

"ఒక ఫూల్ నిన్న తోశాడు నన్ను."

"ఇడియట్..."

"అవును."

"వాడికి డెలికసీ తెలీదు."

"మేనర్స్ కూడా తెలీదు."

"అలాంటి వాడిని ఫారిన్‌లో అయితే కాల్చేస్తారు."

"కాల్చేస్తారా?"

"ఆనవాల్లేకుండా!"

"మీరు ఫారిన్‌లో ఉన్నారా?"

"చాలా సంవత్సరాలు. అక్కడే చదువు కొన్నాను."

"ఓహో."

"నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. మీకేమయినా అభ్యంతరమా?"

"ఏమీలేదు. నాకూడా మీరు నచ్చారు. కానీ మా పెద్దమ్మ,"

"ఛట్ ఛట్!" అన్నాడతను.

"ఏమిటి?"

"పెద్దమ్మలకి భయపడటమా! ఫారిన్‌లో అయితే అసలు వీళ్ళని ఇంట్లో ఉండ నివ్వరు – "హోమ్ ఫర్ ది ఏజ్‌డ్" అనే చోట జాయిన్ చేసేస్తారు."

"నిజంగానా?"

"ఓ యస్"

"మీ పేరు?"

"రణదీప్!...." ఉలిక్కిపడింది సోనీ–

"నీ పేరు జయలక్ష్మేనా?"

"కాదు"

అదిరిపడ్డాడు రణదీప్.

"కాదు. నా పేరు సోనీ!"

"సోనీ!"

"అవును!"

"వెరీ గుడ్!....అయినా ఫరవాలేదు!" సోనీ అందుకుంది. "నేను ఆశ్చర్యపడే దెక్కడంటే నాల్రోజుల క్రితమే ఇక్కడికి "రణదీప్" అని మరో అబ్బాయి ఫారిన్నుంచి వచ్చాడు.

"మరో రణధీపా?"

"అవును."

"ఆశ్చర్యంగా ఉందే?"

"అవును!" అంది సోనీ.

"ఆశ్చర్యమే కాదు. అ సం భ వం కూడా!"

"ఎందుకని?"

"అతను కూడా ఫారిన్నుంచి వచ్చా డంటే – ఎందుకొచ్చాడు!"

"జయలక్ష్మిని చేసుకోడానికని!"

"ఇంపాజిబుల్ – జయలక్ష్మిని నేను చేసుకోవాలి..."

"ఆ! మీరు చేసుకొంటారా?" నిర్ఘాంత పోయింది సోనీ.


"ప్రోగ్రాం ప్రకారం! కాని ఇప్పుడు నిన్ను చూశాక ప్రోగ్రాం మారింది. నాకిక ఏ జయలక్ష్మి తోనూ పని లేదు... అయినా అసలు ఆ డూప్లికేట్ ర ణ ధీ ప్ ఎవరో చూద్దాంపద..."

అంటూ లోపలికి నడిచాడతను. సోనీ అతని వెనుకే నడిచింది.

* * *

రాధారాణికి దయ్యాలంటే నమ్మకం లేదుగానీ చచ్చిపోయిన వాళ్ళు మళ్ళీ మామూలు మనిషి రూపంలో ఎదురొస్తే వణికిపోయింది. తప్పకుండా దయ్యాలు న్నాయని నమ్మింది తక్కున. ఆ దయ్యం నవ్వుతూ ఆమె దగ్గరకు రాబోయింది.

"ఒఖసారిగా కెవ్వున కేకవేసి మెట్లమీద పడగొట్టింది రాధారాణి.




దయ్యం అదిరిపోయి ఆమె వెనుకే పరిగెత్తింది.

"ఏమయిందే రాధారాణీ!" అంటూ.

రాధారాణి మరింత వేగంగా మెట్లు దూకేసింది. రాధారాణి కేక మొట్ట మొదట విన్నవాడు అరుణారావు. వెంటనే గడ్డం చేసుకోడానికి సబ్బు రాసుకొన్నవాడల్లా అలాగే సబ్బుతోనే బయటకు పరుగెత్తుకొచ్చాడు.

"ఏమయింది రాధా!" అన్నాడు మెట్ల వంకే ఖంగారుగా చూస్తోన్న రాధారాణి పక్కకెళ్ళి నుంచుని.

అతనివంక తిరిగిచూసి సబ్బు మొగకి దడిసిపోయి మళ్ళీ కెవ్వున కేకవేసింది రాధారాణి.

రెండోసారి కేకకి మాత్రం మిరియాల్లాప్ పరుగుతో వచ్చాడక్కడికి. అతని వెనకనే చిరంజీవి, వాళ్ళ వెనుక రణధీప్, సోనీ-వాళ్ళ వెనుక జయలక్ష్మి. సింహాద్రి జనగణమన రాగితంతో వచ్చారు. హౌస్ ఫుల్ అయిపోయింది అయిదు నిమిషాల్లో.

"ఏమయింది?" తిరిగి అన్నాడు అరుణారావు.

"దయ్యం!" అంది రాధారాణి కొంచెం ధైర్యం తెచ్చుకొని.

"దయ్యమా?" ఆశ్చర్యంగా అడిగాడు చిరంజీవి.

"కాళ్ళు వెనక్కి ఉన్నయ్యా?" మిరియాల్లాప్ అడిగాడు.

"ఏమో! చూడలేదు! అంది రాధారాణి ఇంకా భయంగానే."

"ఈలోగా మెట్లమీదనుంచి దయ్యం నెమ్మదిగా దిగసాగింది.

"అదుగో దయ్యం" అంది రాధారాణి.

"ఛీ! అది దయ్యంకాదు. మా పెద్దమ్మ!" అంటూ ముందు కొచ్చాడు రణధీప్

"నువ్వెవరూ?" అడిగింది రాధారాణి.

"నా పేరు రణధీప్! ఫారిన్నుంచి వచ్చాను. పెద్దమ్మ, నేనూ జయలక్ష్మిని చూడటాని కొచ్చాము. సింహాద్రి ఉక్కిరిబిక్కిరయిపోయాడు. ఎదురుగ్గా నుంచుని ఆశ్చర్యంగా చూస్తోన్న జయలక్ష్మివంక చూసి "ఇహి. భలేగుందే!" అన్నాడు ఏడుపుముఖంతో.

రాధారాణికి స్పృహ తప్పినంత పనయింది. అయిదు నిమిషాల తరువాత కోలుకుంది.

"ఇందులో ఏదో మోసం ఉంది!" అంది రణధీప్ పెద్దమ్మవంక చూసి.

"ఏమిటి గొడవంతా?" అడిగింది రణధీప్ పెద్దమ్మ.

"ఏమోయ్! ఎవరన్నావ్?" సింహాద్రిని గద్దిస్తూ అడిగింది రాధారాణి.

"రణధీప్ని..."

"ఏడ్చావ్! అసలు పేరేమిటి"

"సింహాద్రి!"

"ఎందుకీ నాటకమాడావ్!"

"జయలక్ష్మి కోసం..."

'జయలక్ష్మి కోసమా?'

"కేవలం! జయలక్ష్మిని లోటస్ లేడీస్ క్లబ్ దగ్గర చూసి ప్రేమించాను. దగ్గరవటం కోసం... ఇలా ప్రవేశించాను.

"ఎంతధైర్యం..."

"చాలా ధైర్యం. ఒప్పుకుంటాను..."

"పచ్చిమోసం!"

"మరీ అంత పచ్చిది కాదు.";

"ఐసీ...ఇప్పుడే పోలీసుల్ని పిలిపిస్తాను"

"పిలిపించి?"

"అరెస్ట్ చేయిస్తా."

"మరి రేపు జనగణమన ఎవరు పాడతారు?"

"అది లేకుండానే అయిపోతుంది."

కొంచెం స్థిమితపడ్డాడు సింహాద్రి. "జనగణమన" తప్పిపోయిందిగదాని చాలా సంతోషించాడతను.

అయిదు నిముషాల్లో పోలీస్ వ్యాన్ వచ్చింది. జయలక్ష్మి ఏడుస్తూ తన గదిలోకి పరిగెత్తింది. సింహాద్రి కృతజ్ఞతా సూచకంగా మిరియాల్లాప్ వంక చూసి వ్యానెక్కాడు.

"మీరు చచ్చిపోయారని చెప్పాడు దొంగ రాస్కెల్!" అంది రాధారాణి మునలావిడతో.

"అమ్మ వెధవా! నువ్వు దయ్యం దయ్యం అంటూంటే నిజంగానే దయ్యం మేడమీదుందేమోనని నేను హడలి చచ్చాను," అందావిడ నవ్వుతూ. రాధారాణి ఎందుకయినా మంచిదని ఆవిడ పాదాలవంక చూసింది. అవి మామూలుగానే ఉన్నాయి.

ఆ సాయంత్రం అఖిల ఆఫీస్ నుంచి ఇంటి కొచ్చేసరికి ఇల్లంతా చాలా హడావుడిగా ఉంది. మర్నాడు జరగబోయే రాధారాణి పుట్టిన్రోజు కోసం ఆయిదారుగురు పనాళ్ళ ఇల్లంతా అలంకరించేస్తున్నారు రంగు కాగితాలతో.

అఖిల తన గదిలో కూర్చుని ఆ రోజు వచ్చిన వార పత్రిక చూస్తోంది. చూస్తూండగానే ఓ పాము పుస్తకాల మధ్య నుంచి టేబుల్ వెనక్కు పాగింది. అదిరిపోయి కెవ్వున కేక వేసిందామె. కేక పూర్తవకుండానే చిరంజీవి కర్ర తీసుకొని నుంచుని ఉన్నాడక్కడ.

"ఏమయింది? పామా?" అనడిగాడు గాభరాగా.

"అవును..." అంది అఖిల భయంగ పుస్తకాలవేపు చూపిస్తూ.

"మీరు మంచం ఎక్కండి! దాని పని

నేను పడతాను..." అన్నాడు చిరంజీవి తలుపులు వేసేస్తూ.

"అమ్మో పగ పడుతుందేమో!" అంది అఖిల.

"దానిమొహం! ఓ సారి దాని అమ్మని చంపాను..."

"అమ్మనా?"

"అవును....అదికూడా ఇదే రంగులో ఉంది, అమ్మే అయుంటుంది!"

"మరి పగబట్టలా అది?"

"ఏడ్చింది—ఈలోగా నేనే పగబట్టి చంపేశాను దాన్ని...."

"అబ్బా...."

"పుస్తకాలన్నీ తీసి ఓమూల పడేశాడు చిరంజీవి. ఓ మూల అతనికి భయంగానే వుంది. ఈ పాము కరవదని మిరియాలాప్ చెప్పాడుగానీ మరి ఆ సంగతి పాముకి తెలుసోలేదో? పైగా చిన్నప్పటి నుంచీ పాములంటే తగని భయం తనకి.

పాము మెరుపులా పాకి మంచం కిందకు చేరింది. అఖిల మరోసారి కెవ్వుమని అరచి చిరంజీవి మీదకు దూకింది. గట్టిగా కౌగలించేసుకొన్నాడు. చిరంజీవి వణుకుతున్న ఆమెని సముదాయిస్తూ -

"భయపడకు అఖిలా! ఆ పాముని చూస్తూండు! చితగ్గొట్టేస్తాను."

అఖిల భయంగా కళ్లుమూసుకొంది. కఱ్ఱతీసుకొని మంచం కిందకు దూరాడు చిరంజీవి. ఆ పాము గదంతా భరతనాట్యం చేసింది. దాంతోబాటు చిరంజీవి నిముషానికి నాలుగు సార్లు చొప్పున అఖిలని కౌగలించుకొంటూనే ఉన్నాడు,

అయితే ఆఖర్లో అనుకోకుండా పాము ఎదురుతిరిగింది. ఎలాగో చావాల్సిందేగదా - వీరమరణం పొందుదామనిపించిందిదానికి. వెంటనే చిరంజీవి మీదికి దూకింది. చిరంజీవి అదిరిపోయి వెనక్కు పరుగెత్తాడు. పాముకి చాలా సంతోషం కలిగింది. అంతవరకు అది అనేకసార్లు ప్రయత్నించిం[illegible] గానీ మనుష లెవ్వరూ ఇలా తననిచూసి పరిగెత్తలేదు. అంచేత అతని వెంటపడింది. చిరంజీవి పిచ్చి కేకలేస్తూ గదంతా పరిగెత్తసాగాడు. ఈలోగా అరుణ పరుగెత్తుకెళ్ళి గది తలుపుతీసి బయటకు పరిగెత్తింది. చిరంజీవి కూడా పరిగెడదామని తలుపువేపు లాంగ్‌జంప్ చేసేసరికి సరిగ్గా పాముకూడా అప్పుడే తలుపు దగ్గరకు లాంగ్‌జంప్‌చేసి చిరంజీవి పాదాల్ని పట్టుకుని నాకేసింది. కళ్ళారా చూసి, అది కరచినట్లే భావించి ఒక వెఱ్ఱికేక వేసి పడిపోయాడు చిరంజీవి. వెనక్కి పరిగెత్తబోయి అతని చేతి కింద దానితల పడి తక్కున చచ్చిపోయింది పాము. చిరంజీవి పూర్తిగా స్పృహ తప్పాడు మిరియాలాప్ వచ్చేలోగా!

అర్ధరాత్రి కళ్ళు విప్పేసరికి అఖిల ఏడుస్తూ అతని కళ్ళల్లోకి చూస్తోంది.

"స్పృహ వచ్చిందా?" అంది అతనివంకే చూస్తూ ఆనందంగా.

"అవును. ఏమయింది నాకు?" అన్నాడు చిరంజీవి ఏమీ గుర్తులేనట్లు నటిస్తూ.

"నాకోసం. ఆ పాపిష్టి పాముతో కలబడ్డారు. అది మిమ్మల్ని కరిచేసింది?" అంది అఖిల.

"మరి ఎలా బతికాను?" అన్నాడు చిరంజీవి గాభరాగా.

"డాక్టరు ఇంజక్షన్లిచ్చి వెళ్ళాడు. మిరియాలాప్ పాపం చాలా శ్రమపడ్డాడు. ఆ పాము చాలా ప్రమాదకరమయిందంట. ఆఫ్రికా అడవుల్లో ఒక్కచోటే ఉందంట ఆ జాతి. సాధారణంగా అది కుట్టినవాళ్ళు మంచినీళ్లు కూడా అడగరంట." కన్నీళ్ళు తుడుచుకొంటూ అంది అఖిల.

"కొంచెం మంచినీళ్ళివ్వండి." అడిగాడు చిరంజీవి.

అఖిల మంచినీళ్ళు తీసుకొచ్చి తనే తాగించింది.

"నన్నెందుకు బతికించారు?" అడిగాడు చిరంజీవి.

"అదేమిటి?...నాకోసం!" అంది అఖిల సిగ్గుతో.

చిరంజీవి మంచంమీది నుంచి స్ప్రింగ్ ఎగిరి నేలమీద నుంచుని అఖిలను పైకెత్తి రెండు చేతులో చుట్టేశాడు.

* * *

జైల్లో సింహాద్రి కాలుకాలిన పిల్లిలా తిరగసాగాడు.

ఎవరో వస్తున్నట్లు మాటలు వినబడి బయటకు చూశాడు.

మిరియాలాప్ సబిన్‌స్పెక్టరూ ఇద్దరూ వచ్చారక్కడికి. జైలు తలుపులు తీశారు.

"ఇంకెప్పుడూ ఇలాంటి వెధవ్వేషాలెయ్యకు!" అన్నాడు సబిన్‌స్పెక్టర్ సింహాద్రితో.

"ఛస్తే వెయ్య"నన్నాడు సింహాద్రి.

మిరియాలాప్‌తో కలిసి అతను బయటకు నడిచాడు.


మా ఖాతాదార్లకు,

మా శ్రేయోభిలాషులకు

దీపావళి శుభాకాంక్షలు

జాస్తి

మల్లిఖార్జునుడు

సన్స్

ఏలూరు

బర్మాషెల్ ఏజెంట్సు

డిస్ట్రిబ్యూటర్స్ :

యూనియన్ కార్బయిడ్

ఇండియా లిమిటెడ్.

Phones : 272, 172 & 99

Grams 'JASTY'

# క్షణికం

స్వప్నం
ఒక రంగుల వలయం
ఏ అంచునుంచి మువ్వలు జన్మిస్తాయో
తెలియదు_
ఆత్మ రహఃప్రాకారాల్లోకి
దూసుకుపోతాయి:

అప్పుడు
హఠాత్తుగా
నా ఆత్మ
ఆకుపచ్చని,
పొదలైన,
చేమచెట్ల అరణ్యంవలె
కనిపిస్తుంది.

అక్కడ
మసకగా_
మెత్తని, తెల్లని పొగమంచు
ఆవరిస్తుంది.
అప్పుడు,
చెట్ల సందుల్లోంచి
సూర్యహస్తం విప్పుతుంది
అతని కిరణాలు:


మెడను అంటిపెట్టుకొన్న
తెల్లరాళ్ళ నక్లెస్‌తో,
ఆకుపచ్చని పట్టుచీర
మేలిముసుగుతో....
నీ రూపస్మృతి:

నీ కాటుక రెప్పల్లో
సూర్యుడు ఒదిగిపోతూ,
నీ మేలిముసుగుగా
పొగమంచు అమరిపోతూ,

ఆకుపచ్చని అరణ్యం
నీటిలో నీడలాగ
అలలు అలలుగా కదిలి,
నాడుల్లోంచి
రక్తంలోకి చేరిపోతూ....
విస్మృత గీతంలాగ
నీ రూపస్మృతి!

ఉద్రేకంగా
నిద్రలో కదిలి
ప్రక్కకు ఒరిగినప్పుడు,
వాడిన మల్లెచెండొకటి
నా చెంపకు తగులుతుంది!

—ఇంద్రగంటి శ్రీకాంత్‌శర్మ




"ఇదికూడా ప్లాన్‌లో ఒక భాగమేనా?" అడిగాడు సింహాద్రి కోపంగా.

"అవును..." అన్నాడు మిరియాల్రావ్:

"రేపొద్దున్న ఎవరిచేతనైనా మర్డర్ చేయించి దాన్నికూడా ప్లాన్‌లో ఒక భాగమే అనేట్టున్నావే!"

"ఆగు పక్షీ! అలా తెలివి తక్కువగా డైలాగులు మాట్లాడకు. మొదటిది జనగణ మన నుంచి రక్షించమన్నావ్! నరేసుని ఆ క్రైముకి జైల్లోంచి రక్షించాను. జయలక్ష్మి ఇప్పుడేం చేస్తోందో తెల్సా?"

"ఆ ఫారెన్ రణధీర్‌గాడితో తిరుగుతోందేమో!"

"ఏడ్చావ్! తన గదిలో కూర్చుని తలుపు వేసుకొని ఏడుస్తోంది."

"ఎందుకూ?"

"నీకోసం! తనకోసం ఓ కుర్రాడలా వేషాలేసి - కేవలం తనకోసం అలా జైలు కెళ్ళిపోవడం చూస్తే పాపం జాలేసింది. నిన్ను వదిలి ఉండలేనని రాధారాణితో చెప్పేసింది."

"చెప్పేసిందా?"

"పూర్తిగా!"

"వెరీగుడ్! రాధారాణి ఏమంది?"

"ఒప్పేసుకొంది. మీ పెళ్ళికి...."

"అంత తేలిగ్గానా?"

"అవును."

"ఇప్పుడు నేనేం చెయ్యాలి ....నవ్వుతో ముఖం కడుక్కొచ్చి పెళ్ళి సూటు వేసుకొని ముందు రాధారాణి ఇంటికి రా! అక్కడ దండలు మార్చుకోవాలి!"

"అంతేనా?"

"ఇంకా అక్కడే వున్నావేం? వెళ్ళలేవూ?"

సింహాద్రి పరిగెత్తుకొంటూ వెళ్ళిపోయాడు.

* * *

భవనంలో రంగు రంగుల లైట్లు వెలుగుతున్నాయి. జనం కోలాహలంగా తిరుగుతున్నారు. రాధారాణి పుట్టినరోజు చాలా గ్రాండ్‌గా జరుగుతోంది. మధ్యలో అఖిలా చిరంజీవి - సింహాద్రి జయలక్ష్మి - నోసీ రణధీర్ జంటలుగా కూర్చున్నారు.

రాంబాయిగారు కేక్ ముక్కలు అందరికీ పంచి ఉపన్యాసం మొదలుపెట్టింది.

"రాధారాణి మన జిల్లాకే కాక మన దేశానికే లోటస్ లేడీస్ క్లబ్ జాయింట్



సెక్రటరీగా ఇవాళ ఎన్నికయిందంటే అది మన అదృష్టం...,"

"అప్పనప్పుడు...అంటూ అరిచారందరూ.

రాధారాణి స్టేజిమీదే కూర్చునుండగా వెనకనుంచి మిరియాల్రావ్ వచ్చి ఆమె చెవిలో ఏదో గొణిగాడు.

వెంటనే లేచి ఆమె మేడ మీద కెళ్ళి మళ్ళా మెట్లెక్కి పై డాబామీదకెళ్ళింది.

చీకటిగా ఉందక్కడ.

"రాధా!" అన్నాడు అరుణారావు.

"ఏమిటి?" అంది రాధారాణి.

"నేను వెళ్ళిపోతున్నాను..." అన్నాడతను.

"ఇవాళేనా?"

"ఇప్పుడే!"

"రేపు వెళ్ళకూడదూ?"

"ఊహూ! ఇప్పుడే వెళ్ళిపోతాను...

ఏమనాలో తెలీలేదు రాధారాణికి

"సరే!" అంది అప్రయత్నంగా. అని వెనకకు తిరిగింది వెళ్ళిపోడానికి.

"ఒక్క మాట." అన్నాడతను

"ఏమిటది?" ఆగిందామె

"దగ్గరకురా!"

అతని దగ్గరగావచ్చి నిలబడిందామె. ఒక్కసారిగా ఆమెని బలంగా కౌగలించుకొని తనలో దాచుకొంటూ ముద్దుపెట్టుకొన్నాడతను. రాధారాణి తడి ప్రథమ పురుష స్పర్శ. ఆమెలో నిద్రపోయిన యౌవనం మేల్కొంది. శరీరంలో రక్తం ఎదురుప్రవహిస్తున్నట్టనిపించింది. తనుకూడా అతన్ని గాఢంగా కౌగలించుకొంది.

"రాధా!"

"బావా!"

"ఎన్నాళ్ళకు రాధా!"

"పదిహేనేళ్ళయింది బావా!"

"ఇంతకాలం మనం వేరుగా ఎలా ఉండగలిగాం?"

"ఏమో!"

"రాధారాణి గారు వెంటనే స్టేజి దగ్గరకు రావాలి?"

మైకులో మిరియాల్రావ్ గొంతు వినిపించింది.

ఒక్కసారిగా ఇద్దరూ విడివడి కిందకు దిగారు.

స్టేజి దగ్గర చాలా కోలాహలంగా ఉంది.

'ఇప్పుడు మూడు జంటల్ని మీరు చూడబోతున్నారు. వీళ్ళ పెళ్ళి 'పార్టీ' మళ్ళీ త్వరలో మనందరకు దొరుకుతుంది.' మిరియాల్రావ్ మైకులో చెప్పాడు.

మొదట చిరంజీవి-అఖిలా-

రెండవది సింహాద్రి-జయలక్ష్మి.

మూడవది రణధీర్ (ఫారిన్) సోనీ.

మూడు జంటలూ స్టేజిమీదకొచ్చి దండలూ మార్చుకొన్నారు.

"ఇప్పుడు మీ రందరకూ కన్నులపండుగైన మరో కొత్త జంటను చూస్తారు. అంటూండగానే రాధారాణి అరుణారావు స్టేజిమీద కొచ్చారు.

జనంలోంచి "ఓహో" అంటూ హర్షధ్వానాలు రేగినయి.

రాధారాణి అరుణారావు దండలు మార్చుకొన్నారు.

సరిగ్గా అప్పుడే శనేశ్వర్రావ్ చెడిపోయిన టాక్సీ తోసుకొంటూ వచ్చాడక్కడికి.

'అఖిలా-చిరంజీవి' దండల్తో ఉండటం చూసి ఏడుపొచ్చేసింది.

"అఖిలా పెళ్ళయిపోయిందా?" అరచేశాడు ఆమె దగ్గరకెళ్ళి.

మిరియాల్రావ్ అతన్ని భుజం తట్టి స్టేజిమీదకు లాక్కెళ్ళాడు. ఇప్పుడు "మిష్టర్—నీ పేరేమిటి బాబూ?"-శనేశ్వర్రావ్—జనగణమన పాడుతాడు.

అంతా తప్పట్లు కొట్టేశారు,

శనేశ్వర్రావ్ పుంజుకొని "జనగణమన" మొదలెట్టాడు.

ఈలోగా సూట్‌కేస్ తీసుకు బయటికొచ్చాడు మిరియాల్రావ్.

"ఎవరిది?" అడిగింది రాధారాణి.

"నాదే?"

"ఎక్కడికి?"

"రేపు మా ఊళ్ళో హోటల్ ప్రారంభిస్తున్నాను ... మీరందరూ ఆహ్వానితుల లిస్ట్‌లో వున్నారు" అన్నాడు నవ్వుతూ.

"హోటల్ మొదలెడతానికి డబ్బెక్కడిదీ?"

"మీ అందరి దయవల్లా ఈ నాలుగు పెళ్ళిళ్ళకీ నాలుగువేలు దక్కినయి. వెంటనే అక్కడ ఏర్పాట్లు మొదలెట్టేశాను. హోటల్ పేరేమిటో తెల్సా?"

"ఏమిటి?"

"జిర్జాట్టు డ్రివ్వ ట్రాన్సూ."

"అంటే?"

"అర్థం తెలీదు."

"ఏ భాషలోదీ?"

"ఇంకా కనుక్కోలేదు ఎవరూ."

అందరూ ఘొల్లున నవ్వేశారు. మిరియాల్రావ్ బయటకు నడిచాడు సంతోషంగా.